జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
హనుమకొండ (వరంగల్ జిల్లా)
బొల్లి వగైరా దీర్ఘచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు-సలహాలకు నేడే వ్రాయండి
మెయిన్ రోడ్, హనుమకొండ.

ఆంధ్రపత్రిక

301556

Regd. No. M 5745 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 170

శ్రేష్ఠమైన వజ్రములు
నాణ్యమైన నగలు
బావలాల్ & కంపెనీ
ఫోన్ 1910
తార 32396
తంతి. NECKLACE
రిటన్ టవరు, మద్రాసు-2

ఆదివారం 22-9-1963 ★★★ THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు 13 నయాపైసలు

డిపాజిట్లపథకంనుంచి రాబడిపన్ను కట్టనివారి మినహాయింపు

ప్రభుత్వ నిర్ణయం: రైతులు, వ్యాపారులు, పట్టణాలలో స్థిరాస్తిపరులకు వర్తింపజేసే ఉద్దేశానికి స్వస్తి

సాధ్యమైనంత త్వరలో మొత్తాల వాపసు: లోక్‌సభలో ఆర్థికమంత్రి కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 :

రాబడి పన్నుకట్టని ఉద్యోగులను నిర్బంధపు డిపాజిట్ పథకంనుంచి మినహాయిస్తున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. ఇంతవరకు వారు ఈ పథకంక్రింద కట్టిన డబ్బును సాధ్యమైనంత నిరాలస్యంగా తిరిగి ఇచ్చివేయడం జరుగుతుందనికూడా ఆయన చెప్పారు.

భూమిశిస్తు కిట్టేవారు, బస్తీలలో స్థిరాస్తులు వున్నవారు, అమ్మకంపన్ను కడుతున్నవారు ఇప్పుడు ఈ పథకం క్రిందికి రారు. వారికి ఈ పథకం వర్తించదని దేశంలో రాష్ట్రప్రభుత్వాలు ఈ రకాలవారికి ఈ పథకాన్ని వర్తింపజేయరాదని కోరాయనీ, అందువల్ల వారినికూడా ఈ పథకం నుంచి పూర్తిగా మినహాయిస్తున్నామని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు. ఇంతవరకు ఈ మూడురకాల వారివద్ద నిర్బంధపు డిపాజిట్లను వసూలు చేయలేదు.

పోతే, రాబడిపన్ను కడుతున్న వారివద్ద మాత్రం ఈ డిపాజిట్లను వసూలు చేస్తూవుంటారు. వీరి సంగతి వేరు గనుక, వీరికి ఈ డిపాజిట్ పథకాన్ని వర్తింపజేయక తప్పదని ఆర్థికమంత్రి అన్నారు.



రాబడిపన్నుకడుతున్నవారినిఈపథకంనుంచి మినహాయించకపోవడానికి శ్రీ కృష్ణమాచారి ఈ కారణం చెప్పారు: "రాబడి పన్ను కడుతున్నవారి విషయంలో ఈ పథకాన్ని వర్తింపజేయకపోవడంవల్ల, ఆ పన్నును కడుతున్నవారికే ఎక్కువ కష్టము, నష్టము సంభవిస్తాయి. ఈ డిపాజిట్‌పథకమే లేకపోతే, ఈ పన్ను కడుతున్నవారు సర్‌చార్జ్ పేరున ఎక్కువపన్నును,—తిరిగి లభించని దానిని—కట్టవలసివుంటుంది."

ఇప్పుడు ఈ పథకంలో ఈ మార్పులు చేయడంవల్ల ప్రభుత్వానికి కొంతవరకు ఉదాత్తంగానే నష్టం సంభవిస్తుందని, అయితే ఇతరమైన పొదుపు పద్ధతులద్వారా ఈ నష్టాన్ని భర్తీచేసుకోవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

చిన్న పొదుపు మొత్తాల వడ్డీతివల్ల ఈ సంవత్సరం మొదటి 6మాసాలలోను పూర్వం ఎన్నడు లభించనంతటి మొత్తం లభించిందని శ్రీ కృష్ణమాచారి వెల్లడి చేశారు. ఈ మొత్తం రు 31 కోట్లదాకా లభ్యమైనట్లు అయన పేర్కొన్నారు.

"ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఈ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని బలపరచేయదలచుకున్నది. ఈ కృషిలో రాష్ట్రప్రభుత్వాలుగూడా ఎక్కువ ఉత్సాహంతో పనిచేయగలవని ఆశిస్తున్నాను. ఎందుచేతనంటే, ఇట్లా వసూలైన మొత్తాలలో 2/3 వంతులు వారికే చెందుతుంది" అన్నారు.

నిర్బంధపు డిపాజిట్ పథకానికి సంబంధించిన మూడురకాల వసూళ్లను గురించి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలతో చర్చించిందని, రైతులపీద, భూములున్నవారిపీద, లక్షన్నర జీతంవారి మీద ఈ డిపాజిట్ పథకం రేటులో అదనపు భారాన్ని విధించడం రాష్ట్రప్రభుత్వాలు వద్దనలేదని ఆర్థికమంత్రి తెలియజేశారు. అంతేగాక ఈ నిర్బంధపు డిపాజిట్ పథకం వల్ల చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి ఆటంకులుతున్న దెబ్బనుగూర్చిగూడా కొంతమంది ముఖ్యమంత్రులు వివరించి, ఈ పథకం పట్ల సమ్మతిని ప్రకటించారని చెప్పారు.

"ఇది విస్మరించవలసిన విషయం కాదు" అన్నారు.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: రైల్వే మంత్రిగా నియమితులైన దానప్ప ప్రణాళికలవాఖ సహాయమంత్రిగా నియమితులైన బి. ఆర్. భగత్‌లు నేడు అధికార ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతి భవనంలో వీరిచేత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ ఉత్సవానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, దేశీయాంగమంత్రి శ్రీ నందా, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కే. ఇంకా ఇతరమంత్రులు హాజరైనారు.

ఆ వెంటనే రైల్వేశాఖను శ్రీ సర్దార్ సింగ్, ప్రణాళికలశాఖను శ్రీ నందా వదులుకుంటున్నట్టు, అధికారప్రకటన వెలువడింది. లోక్‌సభలో ప్రధాని శ్రీనెహ్రూ, శ్రీ కుంతులు దానప్ప, భగత్‌లను సభ్యులకు పరిచయం చేశారు. సభవారు కొత్త మంత్రులకు తమ అభినందనలను సుదీర్ఘ హర్షప్రకటన రూపంలో తెలియజేశారు.

సభాపతి సర్దార్ హుకుంసింగ్ కొత్త మంత్రులకు స్వాగతం ఇస్తున్నామన్నారు.

శ్రీ దానప్పను రైల్వేమంత్రిగా నియమించినందుకు మైసూర్ సమష్టి చెందినట్లు తెలియవచ్చింది.

మరణించినవారికి పునఃప్రాణప్రతిష్ఠ

సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రజ్ఞ: కుక్కపై ప్రయోగం: ప్రదర్శన

మాస్కో, సెప్టెంబరు 21 :

రష్యాలో సర్జన్‌లు (శస్త్రవైద్యనిపుణులు) ఒక కుక్కను వైద్యశాస్త్రరీత్యా మరణంచెందించి, తిరిగి దానికి ప్రాణప్రతిష్ఠ చేసి, ఇంతవరకు ఈ పద్ధతిద్వారా సోవియట్ భూమిలో 3500 మంది మృతిపొందినవారిని ఏవిధంగా బ్రతికించిందీ విదేశీ పత్రికాప్రతినిధులకు సప్రయోగంగా నిరూపించి ప్రదర్శించారు.

ఈ ప్రాణప్రతిష్ఠావప్రక్రియకరమ్యశ్రేణులు 'జీవధాతుపునరుజ్జీవనం' అని పేరుపెట్టారు. మాస్కో రెడ్‌స్క్వేర్‌లోవున్న సోవియట్ విజ్ఞానశాస్త్రపరిషత్తు తాలూకు లేబొరేటరీలో ఈ ప్రయోగాన్ని శాస్త్రజ్ఞులు ప్రదర్శించారు.

ముగ్గురుసర్జన్లు, ఇద్దరు శస్త్రవైద్యనిపుణులు ఒక కుక్కనుతెచ్చి, దానిని అందరి ఎదుట వైద్యశాస్త్ర రీత్యా ప్రాణహీనం చేయ్యేట్లుచేశారు. ఇందుకుగాను వారు ఆ కుక్క శరీరంలోవున్న రక్తాన్ని దాదాపు 1.3 లీటర్లదాకా బయటికితీశారు. అప్పుడు దాని ఒంటిలో 0.7 లీటర్లకన్నా ఎక్కువరక్తం మిగలదు. ఇట్లా దాని శరీరంలోని ఇంతటి రక్తాన్ని బయటికితీయడం, వెంటనే సీసాంలోకి ఎక్కించడం (ఒక్కసారిగా ఈ పని జరిగింది) అంతా 16½ నిమిషాలలో జరిగిపోయింది.

ఈపని పూర్తి అయ్యేప్పటికి ఆ కుక్క వైద్యశాస్త్రధర్మాలప్రస్త్యా మరణించింది. అయింది గుండె ఆగిపోయింది. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు లేవు. రక్తపుపోటు తొలగిపోయింది. ఇట్లా ఈ స్థితిలో ఆ కుక్కను ఆ వైద్యులు 4 నిముషాలపాటు వుండనిచ్చారు.

ఆ తర్వాత తిరిగిదానికి ప్రాణప్రతిష్ఠ చేయడం ప్రారంభమైంది. 27 ఏండ్లుగా పనిచేస్తున్న ఈ లేబొరేటరీలో ఇందుకుగాను కనుగొనబడిన ప్రక్రియను అనుసరించి ఆ వైద్యులు ఆ కుక్కకు ప్రాణప్రతిష్ఠ చేశారు.

తిరిగి ఆకుక్క శరీరంలోకి రక్తాన్ని ఎక్కించారు.దానితోదాగుండె ఆడటంమొదలుపెట్టింది అయితే ఆగుండెనరిగ్గా కొట్టుకోనందు వల్ల డాక్టర్లు ఆకుక్క గుండెను విద్యుదాఘాతంతో సరిచేశారు. ఇందుకువారు 4500 వోల్టులను విద్యుత్తుకు ఉపయోగించారు. చుట్టూవున్న పత్రికా ప్రతినిధులకు ముందు మందకాడదాన్ని పోనిచ్చిన వినిపించింది. ఆ తర్వాత ఆ కుక్క హృదయస్పందనం మామూలుస్థితికి వచ్చింది.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలు మామూలుస్థితికి రావడానికి వైద్యులు "ఆక్సిజన్"ను గూడా ఉపయోగించారు.

ఆ తర్వాత కుక్క బ్రతికింది, ఇక దానికి ఎట్టిభయము లేదని డాక్టర్లు ప్రకటించారు.

ఎక్కువ మంది కృతార్థులయ్యే స్కూలుకు షీల్డ్

హైదరాబాద్, సెప్టెంబర్ 21: పబ్లిక్ పరీక్షలో ఎక్కువమంది ప్యాసయిన పాఠశాలకు రోలింగ్‌షీల్డు జిల్లాలో ఏ సబ్జక్టులో ఎక్కువమంది ప్యాసయితే ఆ సబ్జక్టు టీచరుకు 'అడ్వాన్సు ఇంక్రిమెంటు' జిల్లా పరిషత్ ఇవ్వగలదని హైదరాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బోజ్ రెడ్డి ప్రకటించారు. శ్రీ బోజ్‌రెడ్డి ఈ ప్రకటనను ఉపాధ్యాయ సమితి ప్రతినిధులను కలుసుకున్నప్పుడు చేశారు.

దూరము స్థలాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు తగిన అలవెన్సు లభించేట్టు చేస్తామని శ్రీ బోజ్‌రెడ్డి చెప్పారు. ఉపాధ్యాయులకు ఇంగ్లీషు బోధనలో శిక్షణ ఇచ్చుటకు శిబిరాలను వివిధ సమితులలో నిర్వహించుటకు అంగీకరించారు. ఉపాధ్యాయ సమితి సహకారంతో మొదటి శిబిరము మొదట్లో మొదటిటరం శలవుల్లో జరుగుతుంది.

అర్హతలు గలవారిని ప్రమోటు చేయిస్తామని, మెట్రిక్యులేట్లను ఎక్కువ జీతములు రు 65–95 మీద చేయవలసిందిగా సమితి అధ్యక్షులకు పుత్తరులు ఇప్పిస్తామని శ్రీ బోజ్ రెడ్డి చెప్పారు.

పాతనగలస్థానే కొత్తవి చేయించుకోవడంలో 14 వన్నెల నిర్బంధం రద్దు

స్వర్ణనియంత్రణ నిబంధనల మార్పు: కంట్రోల్ బోర్డుస్థానేప్రత్యేకాధికారినియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 :

బంగారపు పాత నగలను చెడగొట్టి కొత్తవి చేయించుకొనే సందర్భంలో పథ్నాలుగు వన్నెల నిబంధన వర్తించకుండా చేయబడుతున్నట్లు ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

అంటే పథ్నాలుగుకంటే ఎక్కువవన్నెలు గల బంగారపునగలను చెడగొట్టి, మళ్ళీ అన్నివన్నెలూ వుండే కొత్తనగలను చేయించుకోవచ్చు నన్నమాట.

స్వంతవస్తువు తీసుకొనే స్వర్ణకారులకు నామకః రుసుముతో రైపెన్సులు ఇస్తానికీ, స్వర్ణనియంత్రణమండలిని రద్దుచేసి, స్వర్ణనియంత్రణ నిర్వాహకాన్ని నియమించటానికే నిర్ణయించిట్లుకూడా ఆర్థికమంత్రి ప్రకటించారు.

పోతే స్వర్ణనియంత్రణకు సంబంధించిన ప్రాథమిక లక్ష్యాలనుమాత్రం ప్రభుత్వం విడనాడటంలేదని అయన స్పష్టంచేశారు.

దేశీయ వ్యవహారాలమంత్రి గుల్జారీలాల్ నందా ఆర్థికమంత్రి చేసిన ప్రకటనప్రస్తావ్యాన్నిచర్యలు తీసుకోబడతాయని, ఈ సందర్భంలో అందోళన చేసినందుకు అరెస్టు చేయబడినవారిని విడుదలచేస్తారా అన్నప్రశ్నకు ప్రత్యుత్తరంగా చెప్పారు.

ఆర్థికమంత్రి తెల్పిన మరకొన్నిఅంశాలు: స్వర్ణనియంత్రణ నిర్వాహకుడు పనిలో చేటుంలోపే స్వర్ణనియంత్రణా మండలి రద్దు అయిపోతుంది. ఆ నిర్వాహకుడు ఆర్థికమంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగంలో వుండి పని చేస్తాడు.

స్వర్ణనియంత్రణం ప్రాథమిక లక్ష్యాలు, బంగారం అమ్మకానికి సౌకర్యాలు తగ్గించటం. ఆ రీత్యాదొంగతనంగా దేశంలోకి బంగారం రాకుండా నివారించటం (2), 14 వన్నెం కుమించిన బంగారపు నగలట్టుకుగరాకీ లేకుండా చేయటం, దేశమంతా దృష్ట్యా ఈ రెండు ప్రధానలక్ష్యాలూ సమంజసమైనవనీ, సమర్థనీయమైనవనీ ప్రభుత్వం అభిప్రాయం.

మైసూరులో మద్యనిషేధ విధానం

మార్పువుండదని మంత్రి ప్రకటన

(సంపాదకీయ విలేఖరి)

బెంగుళూరు, సెప్టెంబరు 21 మైసూరు రాష్ట్రంలో మద్యనిషేధ విధానము మార్చబడదు. కేంద్రప్రభుత్వంవారు నియమించిన పరిశీలక బృందం నివేదికపై చేపివున్నామని మైసూరు ఎక్సయిజ్ శాఖమంత్రి శ్రీ ఎం. వి. రామారావు నిన్న శాసనసభలో ప్రకటించారు.

1963 అమ్మకపన్ను సవరణ బిల్లును, మూడు సవరణలతో మైసూరు శాసనసభ నిన్న సాయంత్రం ఆమోదించింది. సవరణలు: (1) ఆహారధాన్యాలపై మస్టీ పాయింట్ పన్ను 1 శాతానికి బదులు 2 శాతం లగ్గించడము. (2) విదేశాలనుండి దిగుమతి అయ్యే మద్యముపై పన్ను 25 శాతము నుండి 40 శాతానికి పెంచడము. (3) తనిఖీ కేంద్రాలవద్ద అధికారి నిధించే అపరాధ నుంచిము సవియాన్ని ఉన్నతాధికారి సమీక్షాపూర్వకంగా పరిశీలనకు అవకాశముండడము మని గవర్నర్ చెప్పారు.

రెడ్‌క్రాస్ అధికారి బహు చిన్న వయస్సుగా వీర్యుడి ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాలలో అభివృద్ధి చెందిందని చెబుతూ, ఒక శతాబ్దం క్రిందట ఈ సంస్థను రూపొందించిన హెన్రీ డువాన్ట్ స్మృతికి శ్రీ మెథీ శ్రద్ధాంజలి సమర్పించారు.

సభాధ్యక్షుడు డా. చరియన్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ఇప్పుడు నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలతో పాటు ప్రపంచంలో శాంతి నెలకొల్పేందుకు కూడా ప్రయత్నించాలని సూచించారు.

రాష్ట్ర రెడ్‌క్రాస్‌శాఖలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు శ్రీయుతులు ఎం. సి. జాబకిరామన్, డి. ఆర్. సుబ్రహ్మణ్యంలకు గవర్నర్ శ్రీ మెథీ "దీర్ఘకాల సేవ పతకాలు" బహూకరించి సత్కరించారు.

డా. ఆర్. జి. కృష్ణన్ వందన సమర్పణంతో సభాకార్యక్రమం సమాప్తమయింది.

సభానంతరం, భారత రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న బహుముఖ సేవను వివరించే డాక్యుమెంటరీ చిత్రం ప్రదర్శించారు.

బాధిత మానవాళికి రెడ్‌క్రాస్ బహుముఖ సేవ

మద్రాసు గవర్నర్ ప్రశంస

మద్రాసు, సెప్టెంబరు 21: గత సంవత్సరం హిమాలయాలలో చైనా దురాక్రమణదారులతో జరిగిన యుద్ధంలో గాయపడిన సైనికులకు, పోరాటం జరుగుతున్న ప్రాంతాలనుంచి తరలింపబడిన ప్రజలకు, భారత రెడ్‌క్రాస్ సంస్థ మహత్తరమైన సేవ చేసిందని మద్రాసు గవర్నర్ శ్రీ బిష్ణురామ్ మెథీ నిన్న సాయంత్రం ఇక్కడ బాలల థియేటర్‌లో రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవాలను ప్రారంభిస్తూ బోధించారు.

సభకు మద్రాసు శాసనపరిషత్తు అధ్యక్షుడు డా. పి. వి. చరియన్ అధ్యక్షత వహించారు, రాష్ట్రరెడ్‌క్రాస్ శాఖ అధ్యక్షుడు డా. అడ్మిరాస్వామి మొదలియార్ సభికులకు స్వాగతం చెబుతూ. రెడ్‌క్రాస్ సంస్థ శాంతి సమయంలోనూ, యుద్ధకాలంలోనూ కూడా జాతి, మత విభేదాలు లేకుండా బాధితులైన ప్రజలకు సేవచేయటం గొప్ప సంగతన్నారు. సంస్థలో సభ్యత్వం కల ప్రతివ్యక్తి రెడ్‌క్రాస్ లక్ష్యాలను, కార్యకలాపాలను సంపూర్ణంగా అవలంబిస్తూ సేవచేయటం అవసరమని తెల్పారు.

గవర్నర్ శ్రీ మెథీ తమ ప్రారంభోపన్యాసం కొనసాగిస్తూ, రెడ్‌క్రాస్ "రాదుగ్యాన్ని ప్రబోధించే సంస్థ" అనీ, అది రాజకీయాలకు, సరిహద్దులకు అతీతంగా పని చేస్తేందనీ తెల్పారు. ఆ సంస్థ యుద్ధకాలంలో ప్రశంసనీయమైన సేవచేయడమే కాక, శాంతి సమయంలో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి ప్రముఖమైన పాత్ర వహిస్తోందన్నారు.

ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యకలాపాలకు రెడ్‌క్రాస్ వంటి సంస్థలు చేయూతనివ్వడంగా ఉంటున్నాయని గవర్నర్ తెల్పారు. అంతేకాక వరదలు, భూకంపాలు, కరువుకాటకాలు సంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఈ సంస్థలు అవసరమైన సేవచేస్తున్నాయని కూడా చెప్పారు.

గత సంవత్సరం హిమాలయాలలో జరిగిన యుద్ధంలో చైనీయులకు పట్టుబడిన భారత యుద్ధ ఖైదీలను స్వదేశానికి తీసుకురావటంలో భారత రెడ్‌క్రాస్ సంస్థ చేసిన మహత్తర సేవను ప్రస్తావించి, పోరాటం జరిగిన ప్రాంతం ఎంత నిర్మానమైనదో, అక్కడ ఎలాంటి రవాణా చిక్కులు ఎదుర్కోవలసి వచ్చిందో ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకొనటం అవసరమని గవర్నర్ చెప్పారు.

బ్రిటిష్ ఖజానాశాఖ భవనంపైనాజీజెండా

లండన్, సెప్టెంబరు 20: బ్రిటిష్ ఖజానాశాఖ భవనంపై నేడు పాలాత్మగా నాజీజెండా—స్వస్తికగుర్తు కర్రింది—ఎగరడం గమనించి ప్రభుత్వోద్యోగులు చాలా గాభరా పడ్డారు.

ఈ భవనం ఇప్పుడు మరమ్మత్తు చేయబడుతున్నది. అయితే అంటికి ఈ జెండా ఎట్లా వచ్చిందో, ఎట్లా ఎగురవేయబడిందో అధికారులపు అగమ్యగోచరంగా వుంది.

నూలు ధరలు పెరిగితే కోర్టుల్లో తేల్చుకోవచ్చు

ఆంధ్రప్రదేశ్ చేనేత ప్రతినిధులకు కేంద్రమంత్రి మనూభాయ్ సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: ఆంధ్రప్రదేశ్ చేనేతసంఘం ప్రతినిధులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్లమందా రెడ్డిని వెంటబెట్టుకుపోయి అంతర్జాతీయ వ్యాపార మంత్రి శ్రీ మనూభాయ్‌షాను కలుసుకుని నూలు ధరలను గూర్చి విన్నపం చేసుకున్న సందర్భంలో, ఆ యన ఆ నూలుధరలు స్వచ్ఛందమైన ధరల నిబంధనల ప్రకారం నిర్ణయం అవుతున్నవనీ ఆ ధరలను మిల్లులవారు హెచ్చిస్తే, చేనేతవారు కోర్టుకు పోయి వ్యవహారాన్ని తేల్చుకోవచ్చునని సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీషాను కలుసుకున్నప్పుడు ఈ చేనేత ప్రతినిధులు తమ కష్టాలను గూర్చి 5 నూత్రాలతో ఒక విజ్ఞాపనాన్ని గూడా ఆయనకు సమర్పించారు. ఆ విజ్ఞాపనంలో వారు (1) నూలుధరలు అధికంగా పెరుగుతూ వుండటం (2) చేనేత సహకారాలలో మధ్యవర్తులు ప్రవేశించడం (3) చేనేత వారికి గృహనిర్మాణాలు నిర్మించడం—మొదలైన విషయాలను గూర్చి ప్రస్తావించారు. గృహనిర్మాణాల పథకంలో మార్పులు సూచించారు.

ఈ ప్రతినిధులు చెప్పుకున్న విషయాలను శ్రీ షా సావధానంగా విన్నారు. నూలు ధరల విషయంలో 1960 నుంచి ఒక పద్ధతి అనుసరిస్తున్నదని, దానిని అనుసరించి స్వచ్ఛంగా ధరలను నిర్ణయించుకునే సిరంధరులు చెప్పుకుండి అవుతున్నాయని, ఆ ధరలను మిల్లువారు ఉల్లంఘించినట్లయితే చేనేత వారు కోర్టులలో ఆ వ్యవహారాన్ని తేల్చుకోవచ్చునని సలహా ఇచ్చారు.

ఈ ప్రతినిధులు చెప్పుకున్న విషయాలను శ్రీ షా సావధానంగా విన్నారు. నూలు ధరల విషయంలో 1960 నుంచి ఒక పద్ధతి అనుసరిస్తున్నదని, దానిని అనుసరించి స్వచ్ఛంగా ధరలను నిర్ణయించుకునే సిరంధరులు చెప్పుకుండి అవుతున్నాయని, ఆ ధరలను మిల్లువారు ఉల్లంఘించినట్లయితే చేనేత వారు కోర్టులలో ఆ వ్యవహారాన్ని తేల్చుకోవచ్చునని సలహా ఇచ్చారు.

స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినను, మీ సర్వశక్తులూ దానిని రాకుండండి.
— జవహర్‌లాల్ నెహ్రూ
ఇతోధికముగా ఉత్పత్తి చేయండి
శరీరమునకు ప్రాణప్రదమైన రక్తమును ఎడువంటిదో దాటిచేశాయనకు ఆహారము ఉత్పత్తి అయినదిది. కర్మాగారాలలోనూ, వ్యవసాయక్షేత్రాలలోనూ ఎక్కువగా ఉత్పత్తి చేసినకొలదీ దేశానికి మరింత శక్తిని చేకూర్చుతున్నారన్నమాట.
రక్షణ శక్తిని పెంపొందించండి
DA 63/96

ట్రాన్సిస్టర్
రు. 58/- లకు మాత్రమే

పెద్ద రేడియో వలె శబ్దము యిచ్చును. టాన్‌సిస్టర్లు అనియును లౌడ్ స్పీకర్లు జపాన్‌లోతయారు. నిదుమూనే సంగీతంవినండి. ఖజానికి తగిలించుకునే పట్టీకూడా గలదు. 2 టార్చి సెల్లులతో పని చేస్తుంది. పనిదానికి నీలుగా పూర్తి హామీతో పంపబడును. మీ ఆర్డరులో రేడియో లైసెన్సు పంపండి లేదా లైసెన్సుకై రు. 7-50 ఎం.ఒ. పంపండి. శక్తివంతమైనది. 2వేండ్లు పూచీ.
VERMA & CO, (AP) Matia Mahal, Delhi 6.

నేషనల్ స్కాలర్ షిప్పులు 1963-64

నేషనల్ స్కాలర్‌షిప్స్ పథకం క్రింద 1963—64 సంవత్సరములో హెచ్చు చదువులు చదువుకొనుటకై యీ క్రింద పొందుపర్చిన పట్టీలోని అభ్యర్థులు భారత ప్రభుత్వముచే, స్కాలర్‌షిప్పులు తాత్కాలికముగా మంజూరు చేయుటకై ఎంచుకొనబడిరి. ఈ అభ్యర్థుల ప్రస్తుత అడ్రసులు తెలియకున్నందున వారికి పంపవలసిన దరఖాస్తు ఫారములు వగైరాలు, ఈ అభ్యర్థులు 1962—63 సంవత్సరములో చదువుకొనియున్న విద్యాసంస్థల ప్రధానాధికార్లకు పంపబడి యున్నవి. కాబట్టి యీ అభ్యర్థులు ఆయా సంస్థల ప్రధానాధికార్ల ద్వారా యీ దరఖాస్తులను పొంది, భర్తీచేసి, డిప్యూటీ సెక్రటరీ, ప్రభుత్వ విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్ వారికి ప్రస్తుతము తాము చదువుకొనుచుండే విద్యాసంస్థల ప్రధానాధికార్ల ద్వారా ఒక పక్షము దినములలోగా తప్పక పంపవలెను.

ఈ స్కాలర్‌షిప్పుల మంజూరు తాత్కాలికమనియు, డాక్యుమెంటు భర్తీచేసి దాఖలైన తరువాత అభ్యర్థులు అందులోని షరతు లన్నియును నిబంధన లన్నియును పాటించే పక్షమున, వీనిని తరువాత ఖాయపర్చి, సొమ్ము చెల్లింపబడును.

II వ అనుబంధములోని అభ్యర్థులు రిజర్వు లిస్టులో ఉంచబడి యున్నారు. ఖాళీలు ఏర్పడినప్పుడు వీరికి స్కాలర్‌షిప్పులో మంజూరు చేయబడును. వీరు కూడా ఆయా సంస్థల నుండి డాక్యుమెంట్లు అందుకొని, భర్తీచేసి, ప్రభుత్వమువారికి దాఖలుపర్చవలెను.

ఐ. కిషన్ మహమ్మద్,
డిప్యూటీ సెక్రటరీ, టు గవర్నమెంటు.

అనెక్చర్ - I

ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్ష మార్చి 1963
ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	27873	ప్రవోల్లదరావ్, కొండ్రగుంట.	23.	19140	కుడరవల్లి మణి.
2.	26755	ఉమామహేశ్వరరావ్ ఎ.	24.	27930	నాగేశ్వరరావు, బచ్చిన.
3.	23776	కనకయ్య, ఉప్పగుండ్ల.	25.	5543	మల్ల నానాజి.
4.	9315	వేగుల్ల గోపాలకృష్ణరావు.	26.	19144	గొట్టిపాటి త్యాగమోహన్.
5.	24458	దానయ్య అల్లా.	27.	19797	గుమ్మడి లేటి జానకి.
6.	8007	ముద్దరాజ్ రామరాజు.	28.	8698	శంకరనారాయన్ దినవ.
7.	8674	అయ్యలరామసోమయాజులు	29.	11681	వెంకటకృష్ణమహిధర్.
8.	17847	రఘురామశర్మ, మేడి కొండూరు.	30.	14431	సూరిరెడ్డి, కర్రి.
			31.	26748	సాంబశివరావు, చేబ్రోలు.
9.	14893	సూర్యనారాయణ, నాగవరపు	32.	20846	అట్లూరు నారాయణరావు
10.	24192	ప్రసాదరావ్, బొప్పన.	33.	6097	సువ్వారి నందికేశ్వరరావు.
11.	6021	వ్యాయరాజ వానుదేవరావు.	34.	11108	సుబ్బారావు, తులసి.
12.	7461	ఇప్పిల్లి, మాలవి.	35.	18818	చిలుకూరి రామలింగశాస్త్రి
13.	11149	వీరరాజు పసుమర్తి.	36.	16634	అంబటి అప్పారావు.
14.	15904	వోలేటి పాండురంగవిఠల్.	37.	17622	దేవినేని నాగరాజకుమార్.
15.	15701	వెంపరాల రామమూర్తి శాస్త్రి.	38.	24193	సేతు మాదవరావు, వాడపల్లి.
16.	16363	యూసంగ తులసి శేషగిరి రావు.	39.	28247	పి. విజయ లక్ష్మి.
			40.	16732	గరికపాటి వెంకటేశ్వర్.
17.	7201	చదువుల పోమశేషంరావు.	41.	25613	రామకృష్ణరెడ్డి, కలగొట్ట
18.	24284	వెంకటరామిరెడ్డి, కొండ.	42.	26146	వెంకటేశ్వరులు, రామిసెట్టి
19.	17955	దశరథరామిరెడ్డి, మల్లిరెడి	43.	27807	బి. రాఘవేంద్రరావు.
20.	24546	పాణి సంతోష్కుమారి.	44.	17015	మహేశ్వర్ విష్ణుమూర్తి కంబంమెట్టు.
21.	27827	సీతారామదాస్. డి.			
22.	16731	పెదవూడి వెంకటరావ్	45.	24002	అల్ల సాంబశివరావు.

ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్ష మార్చి 1963
వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	30849	టి. మార్కండేయులు.	11.	35473	జి. కృష్ణవేణి.
2.	39916	జి. శివకుమార్.	12.	38751	వి. రంగయ్య.
3.	39742	రామూల విద్యావతి, జె. ఇ. ఆర్. దాస్.	13.	30242	వి. సుబ్బారెడ్డి.
			14.	32806	బి. నరసింహరాజు.
4.	36129	వై. సుబ్బరామయ్యచెట్టి.	15.	33428	ఎస్. రామభీమయ్య.
5.	35961	సీహెచ్. సత్యనరసింహారావు.	16.	38041	జి. అర్జున.
			17.	32814	నిడమర్తి దేవిదత్.
6.	39441	కె. ఆర్. మురుగేసన్.	18.	34906	ఎల్. శ్రీనివాసులు.
7.	39007	పిహెచ్. కృష్ణమూర్తి.	19.	29889	పెనుబాక సుబ్బరామిరెడ్డి.
8.	37867	డి. పి. పుల్లయ్య.	20.	30743	బి. పి. వెంకటరెడ్డి.
9.	30130	పీతగిరి సరస్వతి.	21.	35083	కొప్పుల బాబురెడ్డి.
10.	32885	రాజ సిద్దయ్య.	22.	38363	అబ్దుల్ జలీల్, జి. ఎస్

వరుస రోల్ నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రోల్ నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	11436	మీర్‌ముర్తుజా అలి.	10.	8903	టి. వి. ఎస్. దత్తాత్రేయ మూర్తి.
2.	11627	పసంతకుమార్‌పాట్‌దార్			
3.	12301	ముక్తేశ్వర్ త్రిపాఠి పరంజ్‌పే.	11.	11720	అన్నా విజయలక్ష్మి.
			12.	11966	సుని ఫచారయ్య.
4.	11615	ఎం. ఎ. జలీల్.	13.	7109	వి. నాగేశ్వర్.
5.	1168	బొమ్మనవేని అంజయ్య.	14.	4271	ఆర్. పురుషోత్తమరెడ్డి.
6.	4578	కె. లక్ష్మి నారాయణ.	15.	11616	జార్జి రెడ్డి.
7.	11435	మహమ్మద్ మొహిద్దీన్ హుస్సేన్.	16.	12291	సుభాష్ శ్రీకృష్ణవాగ్మారె
			17.	9524	పి. కొమరయ్య.
8.	11610	గంగానాథ్ జయంతి.	18.	3042	పి. దేవయ్య.
9.	4581	వి. లక్ష్మీపతి.			

1963 మార్చిలో జరుపబడిన హైయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) స్కూలు సర్టిఫికేటు పరీక్ష (తెలంగాణా ప్రాంతము)

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	3596	చంద్రశేఖరన్, కె.	8.	3854	హేమమాలిని ఎం.
2.	1303	కాశి విశ్వనాథం, ఆర్.	9.	3375	వనీ జేకోపాండే.
3.	3599	నాగరాజన్, వి. ఆర్.	10.	3483	వాసుదేవరావు జీకాయి.
4.	3441	మహమద్ అజర్‌లహాసన్.	11.	1300	చిదానందరావు.
5.	3612	వెంకట్రామన్, వి.	12.	3277	పి. కె. గోపాలకృష్ణ.
6.	3595	ఎం. పి. అనంతనారాయన్.	13.	3482	ఆర్. శుభాన్.
7.	3611	వెంకట్రామన్ ఆర్.	14.	2590	జ్యోతిబాల.

హైయ్యర్ సెకండరీ & మల్టీపర్పస్ సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు పరీక్ష, మార్చి 1963.
ఆంధ్రప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	1978	గోపాలకృష్ణమూర్తి. బొబ్బ.	5.	1899	దూపగుంట్ల భారతలక్ష్మి (వయసు తక్కువచేత, 1964—65 అర్హత గలదు.)
2.	1450	రామకృష్ణరావు, దుగ్గిరాల			
3.	719	ప్రవటేశ్వర వక్రప్రసాదరావు, గుంటూ.	6.	1866	కారంచేటి ప్రభాకర్.
4.	3952	కృష్ణవల్లి పోటేశ్వర శాస్త్రి.			

ఆంధ్రా యూనివర్శిటీ
1963 మార్చి మెట్రిక్యులేషన్ పరీక్షలో మొదటి తరగతియందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల పేర్లు, అడ్రసులు (60 మార్కులు లేక

టెండరు నోటీసు

కాకినాడ మునిసిపాలిటీ

సరికొత్తమాడల్ విల్లీస్ స్టేషన్‌వాగన్ సప్లయి చేయుటకై 26-9-63 తేదీ మ॥ 3 గంటలవరకు కాకినాడ మునిసిపల్ కమిషనర్‌గారిచే సీలువేసిన టెండర్లు అందుకొనబడును. ఈ టెండర్లు అదేరోజు సా॥ 4 గంటలకు తెరువబడును. టెండరులో ఉచిత స్పెసిఫికేషన్‌లు తెలుపవలెను.

(సం) కే. రామకృష్ణయ్య చౌదరి,
సెలెక్షన్ గ్రేడ్ కమిషనరు,
కాకినాడ.

వైద్యము

నత్తియుందా? డా సూరత్‌కర్ "ఆంటి స్టామర్ పేట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Heartone Powder

కాఫీవలె వుండు ఈపొడరు గుండెకుబలమునిచ్చి రక్తపుపోటురానీయదు. వివరములకుఇంగ్లీషులో వ్రాయండి: Dr.T.S.Chella Peruma Sankaranainar Koil (Tinnevelly)

60 మార్కులు పైన తీసిన వారి పేర్లు, మెరిట్ వరుసక్రమము ప్రకారము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
1.	7906	శ్రీ అనిల్ మిస్త్రి, C/o శ్రీ భగవాన్‌దాస్ మిస్త్రి, అసిస్టెంట్ డ్రాఫ్స్‌మెన్ హిందుస్థాన్ షిప్‌యార్డ్, స్థ్రివేట్ లిమిటెడ్, విశాఖపట్నం—5.
2.	6283	శ్రీ వి. ఎస్. రామచంద్రమూర్తి C/o శ్రీ శివరామ్ ఆర్. సుబ్బన్న ఉపాధ్యాయుడు, C/o ప్రిన్సిపాల్, వీల్స్ ట్యుటోరియల్ కాలేజి, ఘన్‌పొండ్రి రోడ్, హైదరాబాద్.
3.	7918	సావిత్రి ఘన్షాణి C/o శ్రీ లాదారాం ఘన్షాణి. వ్యాపారం, C/o ప్రిన్సిపాల్, విశాఖ ట్యుటోరియల్ కాలేజి, విశాఖపట్నం
4.	7913	టి. ఆర్. పద్మిని C/o శ్రీ టి. వి. రాజగోపాల్ సివిలియన్ గెజెటెడ్ ఆఫీసర్, నేవీ ఆఫీసు, C/o ప్రిన్సిపాల్, విశాఖ ట్యుటోరియల్ కాలేజి, విశాఖపట్నం.
5.	7804	శ్రీ పి. కె. విజయరాఘవన్ C/o పి. కె. రామచంద్రన్ కెమిస్ట్, ఐ. ఎం. డి. ఫార్మసీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
6.	7211	శ్రీ కె. వి. పుల్లారావు శ్రీ వెంకటేశ్వరరావు. C/o వ్యాపారం, C/o ప్రిన్సిపాల్ వినోదవర్ధిని ట్యుటోరియల్ కాలేజి, విజయవాడ—2.
7.	7861	కె. దుర్గాదేవి, C/o శ్రీ కె. కృష్ణారావు. హోమియోపతి ఫిజిషన్. C/o ప్రిన్సిపాల్, విశాఖ ట్యుటోరియల్ కాలేజి, విశాఖపట్నం.

అనెక్చర్ - II
రిజర్వు లిస్ట్
ఎస్ ఎస్. ఎల్. సి. ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
46.	10326	గోపాలకృష్ణ, తెబ్బాప్రగడ	57.	24861	గుడి విజయలక్ష్మి.
47.	17018	గంగరాజు, నగరం.	58.	25790	కొయకుల భాస్కరరావు.
48.	24844	చేమకూరి సాంబాబ్బయ్యం.	59.	18491	సుధాకర్ నూరవేని.
49.	25562	హర్షవర్ధనరావు, యర్రమనేని.	60.	19216	అల్లి వీరబ్రహ్మం.
			61.	24306	దేవేంద్రప్రసాద్, కోగంటి
50.	6610	భాగవతుల వీరభద్రరావు.	62.	26316	కాయ సత్యనారాయణ మూర్తిమోరి.
51.	10930	విజయలక్ష్మి, బందరు.			
52.	19173	వెంకటేశ్వరరావు మందవ	63.	6858	తూముల రామినాయుడు.
53.	28377	శోభా, కాచి.	64.	22819	గొడ్డంటి గోపాలకృష్ణ.
54.	10635	వెంకటేశ్వర్లు, మంగిపూడి.	65.	23404	సాంబశివరావు, మరస.
			66.	26007	అనంత శ్రీనివాసరావు, శ్రీరంగం.
55.	24311	శివసుబ్రహ్మణ్యం, భాగవతుల.	67.	27875	శేషయ్య, రామచంద్రుల.
56.	24347	శివరామకృష్ణయ్య, మొవ్వ.			

ఎస్. ఎస్. ఎల్. సి. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
23.	29383	భట్టారం వెంకటేశ్వర్లు.	29.	32280	ఎ. సులోచనాదేవి.
24.	34763	వి. రామచంద్రారెడ్డి.	30.	37857	హుమయూన్ ఎం. జడ్.
25.	31666	బి. వెంకటసుబ్బారావు.	31.	32381	వి. దస్తగిరి రెడ్డి.
26.	36592	బి. రామలక్ష్మమ్మ.	32.	37599	జి. రాజగోపాల్.
27.	28746	పి. రామకృష్ణ కుమార జానకి.	33.	37637	ఎన్. నరసింహులు నాయకర్.
28.	35034	బి. రామిరెడ్డి.	34.	39539	ఎన్. కుమారస్వామిరెడ్డి.

రిజర్వు లిస్ట్
హెచ్. ఎస్. సి. తెలంగాణా ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
19.	11608	ఎం. ఛాందీజాకోట్.	22.	3783	ఇ. రాములు.
20.	7148	ఎం. సాలగ్రాం.	23.	6925	జి. కృష్ణయ్య.
21.	11625	వి. ఆర్. వి. విజయ.			

రిజర్వు లిస్ట్
హైయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) స్కూలు సర్టిఫికేటు పరీక్ష
తెలంగాణా ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
15.	3271	పి. బాలకృష్ణ.	18.	1003	ఎస్. పి. దామోదరరావు.
16.	3443	సయ్యద్ అబ్దుల్ హమీద్	19.	3790	అరుణ పురాణం.
17.	3693	టి. హనుమంతరావు.			

రిజర్వు లిస్ట్
హైయ్యర్ సెకండరీ అండ్ మల్టీపర్పస్ సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు పరీక్ష మార్చి 1963
ఆంధ్ర ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
7.	3488	టి. ఎం. నరసింహం.	9.	3449	దొరస్వామి వెట్టి. టి.
8.	2621	కందికట్టు బాబా రాజేంద్ర ప్రసాద్.			

రిజర్వు లిస్ట్
మెట్రిక్యులేషన్ పరీక్ష - మార్చి, 1963
ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతము

వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)	వరుస రిజిస్టరు నెం. (1)	నెం. (2)	అభ్యర్థి పేరు (3)
8.	2045	ఎ. వి. కమల C/o శ్రీ ఎ. జి. వెంకటసుబ్బయ్య, లిబ్రెర్డ్ హవర్డార్ 2265/1801, ఫస్ట్ క్రాస్‌రోడ్, మల్లీశ్వరం, బెంగుళూరు—3.	10.	3394	13/377, బి. పద్మనాథ్, రాజమండ్రి తూ. గో. జిల్లా.
9.	3381	సి. శ్యామలాదేవి, C/o శ్రీ సి. కామేశ్వరశర్మ,			శ్రీ సి. జకరయ్య, రాశామ్యూల్ C/o శ్రీ పి. అప్పారావు, డి. ఎం. హో. బంగళా వెనుక, రామారావు పేట, కాకినాడ, తూ. గో. జిల్లా

మద్రాసు ఫిలింఫ్యాన్సు సంఘంవారిచే 1962 లో ఉత్తమ తెలుగు నటీమణిగా ఎన్నికైన శ్రీమతి సావిత్రిగణేశన్ మద్రాసుగవర్నర్ శ్రీ మేథీనుంచి ట్రోఫీని స్వీకరించినప్పుడు తీసిన ఫోటో.

క్రీడారంగం:

గుంటూరు పట్నానికి స్టేడియం ఆవశ్యకత

ఇంటర్ క్లబ్ టెన్నిస్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పురప్రముఖులకు విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 20: అనేక విద్యాసంస్థలకు నిలయమైన గుంటూరు పట్నంలో స్టేడియం క్రీడాంగణము లేకపోవటం శోచనీయమనీ, యువకులలో క్రీడ భిరుచిని రేకెత్తించేందుకు పట్నంలోని ఏదోఒక స్థలంలో స్టేడియం నిర్మాణానికి క్రీడలపట్ల ఆసక్తిగల వారు తదితర పురప్రముఖులు పూనుకోవాలనీ జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. యం. రాధాకృష్ణ నాయర్ విజ్ఞప్తిచేశారు.

రంగాచారి మెమోరియల్ షీల్డ్‌కు గుంటూరు ఇంటర్ క్లబ్ టెన్నిస్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు యీ 16 వ ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నాయర్ యీ సూచన చేశారు.

గుంటూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. యస్. సుబ్బయ్యశెట్టి, పోటీల సూపరింటెండెంటుకు తదితర అతిథులకు స్వాగతం చెప్పారు.

ఎల్. వి. ఆర్. అండ్ సన్స్ క్లబ్, ఆఫీసర్స్ క్లబ్, పోర్ట్ క్లబ్, నార్త్ క్లబ్, గుంటూరు వైద్య కళాశాల, హిందూ కళాశాల, గుంటూరు క్లబ్‌లు, పాల్గొన్నయీ పోటీలలో, సింగిల్స్‌లో కె. ఎల్. కృష్ణశాస్త్రి 9—2 గేములతో పి. అది విష్ణుమూర్తిని, డబుల్స్‌లో పి. యం. రాధాకృష్ణనాయర్, వై. ఎల్. నారాయణరావులు, 9—4 గేములతో పి. ప్రభాకర్, సి. పి. చంద్రరావులను ఓడించారు,

వెండి బ్రహ్మ అఖండము



6 అడుగుల పొడవు, సుమారు 40 కిలోల తూనికగల వెండి బ్రహ్మ అఖండమును తిరుమల శ్రీవారి గర్భగృహములో అహర్నిశము వెలుగుటకు, దేవస్థానమువారి వెండిలో మాచే మజూరి పుచితముగా తయారు చేయబడినది

నాదెళ్ల సంపత్తుశెట్టి సన్ & కో (ప్రైవేట్) లిమిటెడ్, 177, చైనా బజార్ రోడ్ మద్రాసు.1

వైద్య గ్రంథము

శిశువు - శిశురక్షణ ఇందు శిశువ్యాధులు ఆరోగ్య ఆహారవిహారములు, చికిత్సలు, ఆంగ్ల, ఆయుర్వేద హోమ్యోపతులందు తెలుపబడెను. వి.పి.పి.లో రు. 2-30. డా॥ వి. సత్యారావు, LIM., కె. కోటపాడు, విశాఖజిల్లా.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైన్లలో మా లాఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డరు బుక్ జేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును. వెలలు 50% తగ్గించబడినవి. వ్రాయండి. Ajanta Art Calendar Mfg. Co. Post Box No. 255, Madras-1

మా 1964 క్యాలెండర్లకు లనుభవము గల ఏజెంట్లు కావలెను. చాల చౌకయైనవట్టు, అందమైన డిజైన్లు. వివరాలకు వ్రాయండి. Sivakasi Calendar Co., P.B. 1775, Madras-1.

కావలెను

మద్రాసులోని ఒక ఫ్యాక్టరీకి ఒక ఫోర్మాన్ కావలెను. అభ్యర్థికి యంత్రము మరమతు పనులు, బిగింపుపనులు, డ్రాయింగుల ప్రకారము యంత్రాలు వెనకొల్పునులు తెలిసి యుండుటా ప్రఖ్యాతిగల, సర్కుషీపుల్లో దేనియందైనా కనీసము 7 యేండ్లు పనిచేసిపున్న అనుభవము, బ్లూప్రింటులు, డ్రాయింగులు, గుర్తులు చదువుటకు పూర్తి పరిజ్ఞానము కలిగియుండవలెను. ఇంగ్లీషులో చక్కనిపరిజ్ఞానము కూడా అవసరము. మరియు 10 టర్నర్లు, 6 ఫిట్టర్లు, 4 మెషినిస్టులు, 1 స్టెప్పిస్టు కమ్ గుమాస్తా, 1 పేటర్న్—మేకర్, 1 వెయింటర్ కావలెను. పూర్తి వివరములతో పోస్టు బాక్సు నెం. 1939, మద్రాసు—1 వారికి వ్రాయకోరడమైనది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 21: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. సుప్పబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళబియ్యం	56/60
4. నంబరు 19 బియ్యం	52/58
5. గొట్టిబియ్యం	49/50
9. కె. 12 బియ్యం	64/66
11. తెల్ల జొన్నలు	40/44
12. చాప్తి జొన్నలు	29/36
13. పచ్చ జొన్నలు	32/34
14. పసుపు	130/148
15. కందులు	68/73
16. ఎర్రకందులు	62/70
17. పెసలు	37.50/42.75
18. మినుములు	59/63
20. శనగలు	50/51
21. ఉలవలు	29/30
22. బెల్లము	112/120
23. మిర్చి	165/250
24. చింతపండు	36/65
25. ఉల్లిగడ్డ	24/31
26. గోధుమలు	58/65
28. కుక్క గోధుమలు	55/57
29. కుసుమలు	48/49
30. నువ్వులు	85/100
31. ఇలాతి పలుకు చిన్నవి	80/90
32. ఇలాతి పప్పు పెద్దది	112/116
33. ఆముదాలు	58/60
34. పత్తి గింజలు	35/36
35. నూనె	19.62/19.75
36. పెద్ద కందిపప్పు	95/97
37. చిన్న కందిపప్పు	88/90
38. పెసరపప్పు	85/88
39. శనగ పప్పు	58/60
40. సీస శనగ పప్పు	55/61
41. మినపప్పు	73/74
42. లంక పప్పు	52/52.50
43. ధనియాలు	58/70
44.	40/42

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 21: సమద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము రు. 235-00
2. వెండి 10 గ్రాములు రు. 2-40

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 21:

వెండి కిలోగ్రాం	రు. 239.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లుకు)	2.45

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు 187.50

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా)	రు. 30.50

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 145

వేరుశనగ కాయలు

మేలురకం సంట 80 కిలోగ్రాం	
బోల్టు	82-00
సుపీరియర్	84-00
శీతకాలపు పంట	82-00

కులపతి వర్ధంతి

మద్రాసు, సెప్టెంబరు 21: ఆంధ్రా యాల్స్ ఫ్రీడమ్ క్లబ్ ఆధ్వర్యాన 22వ తేదీ సా. 4-30కు చెన్నపురి ఆంధ్ర మహా సభలో కులపతి వర్ధంతి జరుగుతుంది. శ్రీ పి. నర్సింగరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ యస్. వెంకటరావు, శ్రీ బి. యస్. రెడ్డి, శ్రీ బి. వి. సోమయాజులు ప్రభృతులు ఉపన్యసిస్తారు.

శ్రీ ఆదికేశవ పెరుమాళ్ సన్నిధిలో ఉత్సవాలు

మద్రాసు, సెప్టెంబరు 21: శ్రీ ఆదికేశవపెరుమాళ్ భాష్యకార్లస్వామి సన్నిధిలో సెప్టెంబరు 22వ తేదీ ఆదివారం ఉదయం 6 నుండి 11 వరకు దేవతా మూర్తులకు అర్చనలు జరుగుతాయి. 8-30కు భాగవత పురాణ పరిసమాప్తి, 8 గంటల నుండి శ్రీ శ్రీనివాస సుప్రభాతగోష్ఠి శ్రీ వెంకటేశ సుప్రభాత గోష్ఠివారు శ్రీమద్భగవద్గీత పారాయణ చేస్తారు. శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్యులు సన్నిధిని సందర్శిస్తారు.

శ్రీ కృష్ణా మిల్ (బిక్స్)న్) మద్రాస్—21 22-9-63 ఆదివారం ॥ 10 గంటలకు రిపబ్లిక్ ప్రొడక్షన్సు వారి 'పెళ్లి సందడి' (తెలుగు) ఎ. నాగేశ్వరరావు, స్వర్గీయ ఆర్. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, అంజలిదేవి, చలం, గుమ్మడి.

పుస్తకములు

"శ్రీచక్రము 15 × 20 అం. సైజు. దేవనవరాత్రులందు నికరార్థసిద్ధికై లభించర్గము లవారచే పూజింపదగినది శాస్త్రీయమైనది శ్రీ మహిషాసురమర్దినీ పూజాక్రమములో (all సంస్కృతంలో) రు. 2.80 పి. వి. జోషి, హైదరాబాదు గ్రంథమాల, పొన్నూరు, గుంటూరుజిల్లా.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం, సెప్టెంబరు 23

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ: 6—30 సుప్రభాతం 6—45 భక్తిరంజని, 6—55 హాస్య ముక్తావళి 7—15 పాకాల సాన్నిధ్యము 8—15 దేశభక్తి పాటలు 8—30 ఆర్. పార్థసారథి: దత్తాత్రేయ వీణ.

మ: 12—30 (విజయవాడనుండి రిలే) 1—00 డి. ఆర్. పార్థసారథి: దత్తాత్రేయ వీణ 1—30 లలిత సంగీతం 1—40 హిం. వా. 2—00 బి వరె 2—10 ఉ. వా. 2—20 బి వరె.

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా. 6—15 ప్రస్తుతాంశం 6—20 విజయవినంచి 7—15 భావగీత్ 7—30 బి వరె 9—15 బి వరె 9—15 ఉ. వా. 9—30 (మద్రాస్‌నుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(252.1 మీటర్లు)
(హైదరాబాద్ మాత్రమే)

(69.42 మీటర్లు)

ఉ: 6—30 ఎ వరె 9—00 ప్రసార సమాప్తి.

మ: 12—30 ఎ వరె 2—00 వాతావరణ సూచన 2—30 ప్రసార సమాప్తి.

సా. 6—00 ఎ వరె 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 (విజయవాడనుండిరిలే) 8—30 (ఢిల్లీనుండి రిలే) 8—40 విజయవాడవరె 8—55 ఎ వరె 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(257.1 మీటర్లు)

ఉ. 6—30 శుభోదయం 6—35 ప్రసార విశేషాలు 6—45 (హైదరాబాద్ నుండి రిలే) 6—55 సూక్తి ముక్తావళి 7—15 చతురంగం 7—30 కె. రాజామణి 8—15 (హైదరాబాద్‌నుండి రిలే) 8—30 హైదరాబాద్ వరె.

మ: 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 కె. రాజామణి 1—30 భారత దేశం: చైనా భూతము 1—40 హిం: వా.

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా. 6—15 నేటి విశేషం 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—30 వాసా కృష్ణమూర్తి: వీణ 8—30 (

నాయకుల ఎన్నికల్లో ముఖ్యతత్వాలు: వర్గాలు

వస్తాదులు అమీతుమీ తేల్చుకొనేందుకు గోదాలోకి దిగినట్లున్నదని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుల ఎన్నికల సందర్భంలో ముఖ్యతత్వాలూ, వర్గాలూ తిరిగి తెరపైకి వచ్చటం శోచనీయమనీ, కామరాజ్ పథకంవల్ల పార్టీలోనూ, దేశంలోనూ ఏర్పడిన కొత్త వాతావరణాన్ని అది కలుషితం చేస్తున్నదనీ ప్రధానమంత్రి నెహ్రూ అన్నట్లు తెలిసింది.

పార్లమెంటు సమావేశం సమాప్తి సందర్భంలో జరిగిన (పార్లమెంటు) కాంగ్రెస్ పక్ష సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని ఇట్లా అన్నట్లు తెలిసింది: కామరాజ్ పథకం ప్రభావం పార్టీమీదా, మొత్తంమీద దేశంమీదాకూడా ప్రబలంగా పడింది. కాని దురదృష్టవశాత్తూ కొన్నిరాష్ట్రాలలో పార్టీ నాయకుల ఎన్నికలు జరుగుతున్నతీరు చూస్తే భవిష్యత్తు ఆశావహంగా కనిపించటంలేదు. అధోరణులు చాలా నిరుత్సాహం కలిగిస్తున్నాయి. పాత వైరుధ్యాలూ, కీచులాటలూ తిరిగి తలఎత్తి కామరాజ్ పథకం ఉద్దేశానికి, లక్ష్యానికే ముప్పుతెస్తున్నాయి. ముందుముందు ఏమి జరుగనున్నదో అనే సంశయంకూడా కొందరికి కలుగుతున్నది.

కాంగ్రెస్‌లో దక్షిణ వామపక్షాల గురించి జరుగుతున్న ప్రచారాన్ని ప్రధాని నిరసించారనీ, లటువంటి వివాదాలు రావివ్వరాదన్నారనీ, యూరప్ రాజకీయాలలోని వివాదాలకుకూడా తావులేదనికూడా అన్నారనీ, తెలిసింది.

ఈ దేశంలో భూస్వాములకూ – కౌలుదార్లకూ, పారిశ్రామికులకూ–శ్రామికులకూ మధ్య మార్గమే ప్రయోజనాల వైరుధ్యం సంఘర్షణా వున్నదనీ, తమలక్ష్యం ఏమిటో, మార్గంఏమిటో ప్రతికాంగ్రెసువాదీ స్పష్టంగా తెలుసుకోవాలనికూడా ఆయన అన్నారట.

పాశ్చాత్య సాంఘిక సంఘర్షణలను మన దేశానికి అన్వర్తించుకోరాదనీ, మన పరిసరాలను దృష్టిలో వుంచుకొని సమస్యలను పరిశీలించి, మహాత్మాగాంధి ప్రవచనాలను అనుసరిస్తూ స్వంత సిద్ధాంతాన్ని రూపొందించుకోవాలనికూడా శ్రీ నెహ్రూ అన్నారట.

రాష్ట్రాలలో పార్టీ నాయకుల ఎన్నికల సందర్భంలో జరుగుతున్న హంగామాగురించి శ్రీనెహ్రూ ఇట్లా అన్నట్లు తెలిసింది: పరిస్థితి మామూలుగుంటే కామరాజ్ పథకం లక్షణంగా అమలు జరుగుతున్నట్లు లేదు. అమీ తుమీ తేల్చుకోటానికి వస్తాదులు గోదాలోకి దిగినట్లు కనిపిస్తున్నది. కొత్త నాయకులు ఎన్నికై న తర్వాతకూడా ఈ ఉద్రేకాలు కొనసాగితే మొత్తం వాతావరణమే కలుషిత మవుతుంది.

ఈ ఎన్నికలలో పార్లమెంటరీబోర్డు కలుగజేసుకోగోరటంలేదు. కాని ఇది ఏకగ్రీవంగా జరగాలని అది వాంఛిస్తున్నది. ముఠాతగాదాలు ఆధారంగా నాయకులు ఎన్నిక కారాదు. ఎన్నిక అయేవారు కాంగ్రెస్ సిద్ధాంతాలనూ, విధానాలనూ, కార్యక్రమాలనూ అమలు జరిపేవారుగా వుండాలి. ముఠాలకూ, వర్గాలకూ అతీతంగా వుండాలి.

మంత్రి వర్గాలపై ఫిర్యాదుల ప్రసక్తి

కిమ్మట ప్రధాని కొన్ని మంత్రి వర్గాలపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ప్రస్తావిస్తూ ఇట్లా అన్నారట. గుజరాత్ గొడవ ఎట్లాగో తీరిపోయింది. ఆ కాగితాలను కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించాను. పంజాబు కేరళమంత్రివర్గాలపై వచ్చిన కొన్ని అరోపణలను అధికారులచేత పరిశీలింపచేస్తున్నాను.

పంజాబ్ ముఖ్యమంత్రిపై అరోపణల సందర్భంలో కాంగ్రెస్ ఉపసంఘం నివేదికను రాజ్యసభముందు వుంచాలని కోరారు. అది సక్రమమైన పద్ధతికాదు. అందుచేత నేను అందుకు ఒప్పుకోలేదు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల పంజాబు విషయంలో పరిస్థితి సంక్లిష్టమయింది. ఇప్పటికే 107 మంది పంజాబ్ శాసనసభ్యులు నన్ను కలుసుకొని ముఖ్యమంత్రి కైరాన్ గుణగణాలను తెలియజేశారు. ఆయన పదవినుంచి తప్పకొంటే కలిగే చిక్కులనూ ఇబ్బందులనూ నాకు గట్టిగా తెలియజేయటానికి యత్నించారు. ఆయనలో గుణాలేమిటో అవగుణాలేమిటో నాకు తెలుసు. అంతకంటే దిట్టమైనవాడూ, ధైర్యస్థుడూ వేరు దేశంలో మరొకరులేరేమో. ధైర్యకూడా ఒక్కొక్కప్పుడు కొన్నిలోపాలకు దారితీస్తుంది. శ్రీ కైరాన్ ఇటీవల కాలంలో ఆ రాష్ట్రాన్ని ఎంతోముందుకు తీసుకువెళ్లారు. సైనికులలో నవజవాన్నీ, జీవాన్నీ కలిగించారు.

చర్చలో శ్రీ మహావీర్‌త్యాగి, కామరాజ్ పథకాన్ని అనుసరించి పదవులు వదలినవారికి వారివారి ప్రాంతాలలో పార్టీమీదవేకాక, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపైకూడా ఆజ్ఞాయితీ చేస్తూవుండేందుకు తగుఅధికారాలు ఇవ్వాలని సూచించారట.

అట్లా వారికి విపరీత అధికారాలు ఇవ్వటం చాలా ప్రమాదకరమనీ ఇప్పుడు వారు అయా ప్రాంతాలకు నియంతలై కూర్చుంటారనీ, అధికారం అనేది పూర్తిగా అట్టడుగు స్థాయి వరకూ కేంద్రీకరించబడాలనీ శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ అన్నారట.

సర్ డేవిడ్‌లో అస్తమయం

ప్రఖ్యాతవ్యంగ్యచిత్రకారుడు

లండన్, సెప్టెంబరు 20: ప్రఖ్యాత వ్యంగ్య చిత్రకారుడు సర్ డేవిడ్‌లో తమ 72 వ యేట హృద్రోగంవల్ల గతరాత్రి మరణించారు.

సర్ లో న్యూజిలాండ్‌నుంచి బ్రిటన్ వచ్చారు. చిన్నతనంనుంచి పోస్టుచిత్రాలు వేయడంలో ఆయనకు మెండైన అభిలాష వుండేది. రానురాను ఆయన వ్యంగ్య చిత్రాలు (కార్టూన్‌లు) ప్రపంచ ప్రఖ్యాతినిపొందాయి. ముందు లండన్‌లో ఈవినింగ్ పోస్ట్ మొదలైన పత్రికలలో పనిచేసి చివరకు గార్డియన్ పత్రికలో కొలువు వెరపుతూ వచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సర్‌లో గీసినబొమ్మలు చరిత్ర ప్రసిద్ధాలైపోయినాయి.

సర్ విన్‌స్టన్ చర్చిల్ ఒకసారి సర్ లోను "అద్భుత వ్యంగ్య చిత్రకారు లందరిలోను గొప్పవాడు" అని వర్ణించారు.

అరబ్ రిపబ్లిక్ కార్మికమంత్రి శ్రీ అన్వర్ సలామ్ ఈనెల 19-వ తేదీన ఢిల్లీకివచ్చి ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

అణ్వస్త్ర నిషేధంపై ప్రభుత్వాధినేతల సభ

చైనా ప్రతిపాదనకు పాకిస్తాన్ సమ్మతి

కరాచీ, సెప్టెంబర్ 20: అణ్వస్త్రనిషేధం, అలస్త్రాలను పూర్తిగా నాశనం చేయడం మొదలైనవిషయాలపై ప్రభుత్వాధినేతల సమావేశం జరగాలని చైనా చేసిన సూచనను పాక్ ప్రభుత్వం నేడు బలపరిచింది.

ఇటువంటి సమావేశాన్ని జరపడం సాధ్యం కానిపక్షంలో, ఈ విషయాన్నిగూర్చి చర్చించడానికి అఫ్రోఏషియారాజ్యాల ద్వితీయ సమావేశాన్ని జరిపించాలని, జరిపించి పై పద్ధతి అధినాయక సమావేశానికి ప్రాథమిక కృషిని చెయ్యాలని పాకిస్తాన్ సూచిస్తున్నది.

ఆగస్టు 2 న అణ్వదేశాలకు చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లే ఉత్తరాలు వ్రాశారు. అందుకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో పాక్ ప్రభుత్వం తరఫున పంపిన సమాధానంలో ఈ సమ్మతి ఈ సూచన ప్రస్తావింపబడినాయి.

దక్షిణాఫ్రికాపై ఆఫ్రేషియా తీర్మానం

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అధిక సంఖ్యాకులైన జాతిపై పోలీసు బలంతో పాలిస్తున్న అల్ప సంఖ్యాకుల ప్రభుత్వమని అందువల్ల సమితి సర్వసభ్య సమావేశ కార్యకలాపాలలో పాల్గొనటానికి దక్షిణాఫ్రికా ప్రతినిధులకు హక్కులేదని ఒక తీర్మానం ప్రతిపాదించటానికి 56 సభ్యత్వ రాజ్యాల ఆఫ్రికా–ఆసియా బృందం వేటిరాత్రి నిశ్చయించుకున్నది.

ఈ తీర్మానం ఆమోదించబడితే సమితి నుండి దక్షిణాఫ్రికాను బహిష్కరించకుండానే సర్వసభ్య సమావేశం కార్యకలాపాల్లో దక్షిణాఫ్రికా ప్రతినిధులు పాల్గొనకుండా నిరోధించవచ్చును.

హంగరీ ప్రతినిధివర్గం విషయంలో గత ఆరేళ్ళుగా అమెరికన్లు అనుసరిస్తున్న వైఖరి లాంటిదే ఈ తీర్మానంకూడా.

శుక్రవారం మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం ఎజెండా ఆమోదానికి సంబంధించిన సారధ్యసంఘం నివేదికను పరిశీలించేటప్పుడు ఆఫ్రేషియా బృందం ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తుందని భావిస్తున్నారు. ఆ సమయంలో దక్షిణాఫ్రికా ప్రతినిధులు ఏ ఓటూ చేస్తున్నట్టుగానే ఎజెండాలో వర్ణవివక్షణకు సంబంధించిన అంశాన్ని చేర్చటానికి అభ్యంతరం తెల్పవచ్చును.

మామూలుగా సమావేశ కార్యకలాపాలలో పాల్గొనే హక్కు ఏ సభ్యత్వ రాజ్యానికైనా లేదని అన్నప్పుడు అర్హతల నిర్ణయసంఘం నివేదికపై సర్వసభ్య సమావేశం నిర్ణయం తీసుకునేంతవరకు ఆ సభ్యులను తాత్కాలికంగా హాజరుకానిస్తారు.

కాని ఇప్పుడు ఆఫ్రేషియా బృందం సంఘం లక్షణం సమావేశంకావాలని కోరనున్నది.

ఈ రాజ్యాల తీర్మానం సంఘంలో గెలుపొందలేకపోయినా సర్వసభ్య సమావేశంలో గెలువగలదు.

యు. పి. లో వరదలు

122 మంది మృతి: 550 గ్రామాలకు దెబ్బ

లఖ్‌నౌ, సెప్టెంబర్ 20: యు. పి. లో వరదలమూలంగా ఇంతవరకు 122 మంది మరణించినట్లు, దాదాపు 550 గ్రామాలు దెబ్బతిన్నట్లు, ఇంకా ఈ వరదలవల్ల ఇతర జిల్లాలకు గూడా సోకుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

బులాంద్ షహర్‌జిల్లాలో ఇళ్లు కూలి 15 మంది చనిపోయారు. మీరట్‌జిల్లాలో 68 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు.

ఈ వరదల మూలంగా ఉత్తరప్రదేశ్‌లో ఇంతవరకు 550 గ్రామాలు దెబ్బతినిపోయినాయి. 1 అక్టా 30 నుం ఎనిమిదిలో వంటవాకిలమైంది. 32600 ఇళ్లు దాదాపుగా కూలిపోయినాయి. 283 పశువులు కొట్టుకుపోయాయి.

వరద దెబ్బతిన్నవారికి సహాయ కార్యక్రమం అనులు జరుపబడుతున్నది. స్థైర్యము, ప్రాణ ఉద్యోగులుగూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

దుమూబారి ప్రాంతంలో కాల్పుల విరమణ

స్థానిక సేనానుల సమావేశంలో పాకిస్తాన్ సమ్మతి

షిల్లాంగ్, సెప్టెంబరు 20: కచార్ జిల్లా సరిహద్దున వున్న లాతిటిల్లా-దుమూబారి ప్రాంతంలో నేటిసాయంత్రం 4 గంటలనుంచీ కాల్పుల విరమణకు పాకిస్తాన్ అంగీకరించింది.

అస్సాం, తూర్పు పాకిస్తాన్ ప్రాంతీయ సేనానులు నేటి ఉదయం కరీంగంజ్–సిల్హెట్ సరిహద్దునగల సుదర్‌కండీలో సమావేశమై జరిపిన చర్చల ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది.

దుమూబారి ప్రాంతంలో సరిహద్దురేఖ గురించి ఈ సమావేశంలో ఉభయపక్షాలవారూ ఏకాభిప్రాయానికి రాలేకపోయారని తెలిసింది. అందుచేత ఉభయపక్షాలవారూ కూడా ఇటీవల వెలకొల్పిన బంకర్లను ఎత్తివేయటానికి నిరాకరించవలసివచ్చిందట.

తదుపరి భారతసేనాని ఉభయపక్షాల సేనాపతులు సమావేశమై ఈ విషయం చర్చించటం మంచిదని సూచించారట. పాక్‌సేనాని ఆ విషయమై ఖచ్చితంగా ఆమేమీ చెప్పకపోవడానికి భారతీయుల అభిప్రాయాన్ని తమ పై అధికారులకు తెలియజేస్తామనీ చెప్పారట పై అధికారులు తగ్గదాపై నిర్ణయం చేసేవరకూ ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోకుండా వుండేందుకు సేనానులు పరస్పరం హామీలు ఇచ్చుకున్నారట.

దుమూబారీ ప్రాంతంలో భారతసేనల గస్తీ కొనసాగవలసి వుంటుందని భారతీయ సేనాని అన్నారు.

పాక్‌సేనలు గత ఆదివారం ప్రారంభించిన కాల్పులను నిన్నరోజల్లా, రాత్రి, నేటి ఉదయమూ, మధ్యాహ్నముకూడా అడపాదడపా సాగిస్తూనే వున్నట్లు తెలిసింది. నిన్నటివరకూ పాకిస్తానీ తుపాకిగుళ్ళు తగిలినందున 4 గురు భారతీయులు గాయపడ్డారు. వారిలో ఒకరు నిన్న మరణించారు.

పాకిస్తానీ సేనలు విక్షణారహితంగా కాల్పులు జరిపాయనీ, భారతీయ గస్తీదళాలు లేకుండా ఆత్మరక్షణార్థం, అదికూడా కొంచెం కాల్చివేసే ఎదురు కాల్పులు జరిపినవనీ తెలిసింది.

ఉన్నత పైనికాధికారుల సమావేశం అక్టోబరు 4 నుంచి 10 వరకూ జరగాలనీ, ఒకరికొకరు దానిగురించి ఒకవారం రోజులు ముందుగా తెలుపుకోవాలనీ భారత సేనాని సూచించినట్లు తెలిసింది. తేదీలనుంచి నిర్ధారణగా చెప్పటానికి వీలులేకపోయినా, త్వరలోనే ఆ సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

ప్రపంచశాంతికి సమైక్యకృషి

మాస్కో సహజీవన విధానానికి కెనెడీ ఆమోదం: సమితిలో ప్రసంగం

చంద్రగ్రహ యాత్రలో సమష్టి చర్యలకు విజ్ఞప్తి

సమితి కార్యాలయము (న్యూయార్క్), సెప్టెంబర్ 20:

సోవియట్ యూనియన్, అమెరికా దేశాలు, ప్రపంచ విధ్వంసనకు పూనుకునే బదులు ప్రపంచ నాయకత్వానికి పోటీ చేయాలని అధ్యక్షుడు కెనెడీ విజ్ఞప్తి చేశారు. చంద్రగ్రహం మీద తొలి మానవుని దింపటానికి జరుగుతున్న సమష్టి కృషిలో ఈ ఉభయ రాజ్యాలమధ్య సహకారం ఉండాలని, సమితి సర్వప్రతినిధిసభ 18 వ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన సూచించారు.

చంద్రగ్రహయాత్రలాంటి భారీ పరిశోధనలో ఏ దేశంకు అదేశాలు విడివిడిగా పోటీపడటం వ్యర్థవ్యయం కాబట్టి సమష్టి కృషి జంగాలన్న సోవియట్ సూచనలను పురస్కరించుకొని శ్రీ కెనెడీ నేడు యీ విజ్ఞప్తి చేశారు. (ఈ సూచనలను అమెరికా వైమానిక అంతరిక్ష వ్యవస్థ, రెండురోజుల క్రిందటనే తిరస్కరించి ఉంది.) నేటి సమితి సర్వప్రతినిధిసభ సమావేశానికి పరిశీలమైన బందోబస్తు చర్యలు జరిగాయి. ఈ కట్టుదిట్టాలు, 1961 లో అధినాయకసభ జరిగినప్పుడు చేయబడిన జాగ్రత్త చర్యలను మించిపోయాయని పరిశీలకులు పేర్కొన్నారు. సమితి రక్షకదళాలే కాకుండా, అమెరికన్ గూఢచార ఉద్యోగులు, ఆ ప్రదేశమంతటా పుట్టలుపుట్టలుగా కనిపించారు. మామూలుగా పత్రికలవారిని అనుమతించే సమితి భవన ప్రాంగణాలుగూడా బందుచేయ బడ్డాయి.

సమితి సర్వప్రతినిధిసభ చర్చలో అమెరికా అధ్యక్షుడు ప్రసంగించటానికిముందు ముగ్గురు మాట్లాడారు.

అమెరికా, సోవియట్ యూనియన్లమధ్య శాంతియుత సహకారం అవసరమని సూచిస్తూ ప్రముఖ అణ్వస్త్ర రాజ్యాలుగా, విభేదాలను అంతగా పట్టించుకోకుండా, వాటిని శాంతియుతంగా పరిష్కరించుకొనగల మార్గాలను గురించి ఎక్కువగా కృషి చేయవలసి ఉన్నదని శ్రీ కెనెడీ పేర్కొన్నారు.

నిన్న సోవియట్ యూనియన్ చేసిన సామరస్య పూర్వకమైన ప్రసంగంవల్ల అధ్యక్షుడు హర్షం ప్రకటించారు. బక్కరాజ్యసమితిని శాంతిరక్షకసంస్థగా అభ్యుదయపథంలోఉన్న రాజ్యాలకు సహాయం చేసే సాధనంగాను పెంపొందించాలని ఆయన కోరారు.

"శాంతిని పెంపుచేయటం ఒక్క అగ్ర రాజ్యాలమీదనే ఆధారపడి ఉండలేదు. చిన్న దేశాలుగూడా అందుకు పూనుకోవాలి. తమ మధ్య ఏవో వివాదాలుఉన్నప్పటికీ సోవియట్ యూనియన్, అమెరికాలు ఏకాభిప్రాయానికి రాగలిగేపక్షంలో ప్రాంతీయ పోరాటాలలోను, వర్ణవివక్షతతోను, వలసవిధానాలతోను కొట్టుకులాడుతున్న దేశాలు గూడా అదే పంథాకు తిరిగే అవకాశం ఉంది" అని శ్రీ కెనెడీ చెప్పారు.

అంతరిక్షప్రయోగాల్లోను, చంద్రగ్రహ యాత్రలోను, సమష్టి సోవియట్–అమెరికన్ సహకారాన్నిగురించి అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య గల ప్రధాన అంగీకారాన్నిగురించి నొక్కి చెబుతూ, అణ్వస్త్రపరీక్షల నిషేధపు ఒడంబడికతోసహా యిటీవల జరిగిన ఒప్పందాలను ఆయన ప్రస్తావించారు. శ్రీ కెనెడీ యింకా ఈవిధంగా చెప్పారు. "కాబట్టి సోవియట్ యూనియన్, అమెరికాలు, తమ మిత్రదేశాలతో కలసి మరికొన్ని ఒప్పందాలు సాధించవచ్చుననే నేను భావిస్తున్నాను."

హఠాత్తుగా గాని, లేక అంచనాలవల్ల గాని, యుద్ధం తటస్థించకుండా నిరోధించటానికి చర్యలు తీసుకోవటం (2) మెరుపుదాడులు జరుగకుండా జాగ్రత్త చర్యలు అమలుజరపటానికి, (3) అణ్వస్త్రాల పోటీని నివారించటానికి చర్యలు తీసుకోటానికి అవకాశం ఉంది."

ఉత్తమ జీవితానికి పోటీ

సోవియట్‌యూనియన్, అమెరికాల మధ్య గల ప్రధాన విభేదాలను ప్రస్తావించి "యీ ఉభయులమధ్య పోటీ కొనసాగుతుంది" అని అధ్యక్షుడు తెలిపారు.

'ఉత్తమ జీవన విధానాన్ని సాధించటానికి జరిగే యీ పోటీలో ప్రపంచదేశాలన్నీ గెలుపొందవచ్చు' అన్నారు.

సమస్త రకాల వర్ణవివక్షత విధానాలను ఆయన ఖండించారు. మానవ హక్కులకుగల గౌరవాన్ని పెంపొందించవలసి ఉన్నదన్నారు.

బడుగుదేశాలకు సహాయం చేయవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ, అమెరికా అధికతర అభ్యున్నతదేశాల సహాయ కార్యక్రమం కొనసాగాలని శ్రీ కెనెడీ స్పష్టంచేశారు.

అధ్యక్షులు కెనెడీ ప్రసంగం మొత్తంమీద సామరస్యపూర్వకంగానే ఉన్నప్పటికీ సోవియట్ యూనియన్‌తో గల విభేదాలను పేర్కొన్నప్పుడు విషయాలను దాచిపెట్టలేదని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

జినీవా నిరాయుధీకరణసమావేశం తిలాలుకు 18 రాజ్యాలధినాయక సమావేశాన్ని వచ్చే సంవత్సరం ఏర్పాటు చేయాలని సోవియట్ యూనియన్ నిన్నచేసిన ప్రతిపాదనపై అధ్యక్షుడు పూర్తి మౌనం వహించారు.

అంతర్జాతీయ వ్యవహారాలను సమీక్షిస్తూ, పశ్చిమ బెర్లిన్‌పై గల పట్టిడి ప్రస్తుతానికి సడలినట్లే కనుపిస్తుందని అయన చెప్పారు.

ప్రజారోగ్యానికి ప్రపంచసంస్థ

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడు ఆర్థికవ్యవస్థలను పటిష్టం చేసుకొనగోరే దేశాలకు అమెరికా 10 వేలకోట్ల డాలర్ల పై చిలుకు సహాయం చేసిందన్నారు.

అంటువ్యాధులు ప్రబలినప్పుడు ముందుగా హెచ్చరిక చేయటానికి, నూతన ప్రయోగాలు, పరిశోధనల ఫలితాలను ప్రచారం చేయటానికి ప్రజారోగ్యానికి సంబంధించిన ప్రపంచసమాచార [illegible] ఏర్పాటు చెయ్యాలని అమెరికా అధ్యక్షుడు సూచించారు.

క్షేత్రస్థాయి ఉత్పాదనకు అడ్డుగా నున్న ప్రతిబంధకాలపాలం పంపిణీ చేయటానికి ఒక ప్రపంచ కార్యక్రమాన్ని సృష్టించాలని గూడా ఆయన కోరారు.

సమితిని అమెరికా బలపరచాలని తాను గట్టిగా భావిస్తున్నానన్నారు.

సమితి ప్రతినిధుల హర్షం

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో నిన్న చేసిన సామరస్య పూర్వకమైన ప్రసంగము, దానికి సుముఖభావాన్ని వ్యక్తంచేస్తూ శ్రీ కెనెడీ నేడుచేసిన ఉపన్యాసము, యీ రెండూ కలిసి శాంతియుత సహజీవనాన్ని సహకారాన్ని మరికొంతముందుకు తీసుకొనిపోగలవని సమితి ప్రతినిధులు సూచించారు.

మాస్కో శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని అధ్యక్షుడు కెనెడీ ఆమోదించినందుకు చిన్నరాజ్యాలలో చాలాభాగం హర్షం ప్రకటించాయి.

శ్రీమతి విజయలక్ష్మి హర్షం

సమితి సర్వ ప్రతినిధిసభలో భారత ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, నేడిక్కడ మాట్లాడుతూ, శ్రీ కెనెడీ ప్రసంగం బలకెంగా అంటిందన్నారు. తాను చెప్పినదానిని ఆయన లక్షలజరుపుతారనే ఆశిస్తున్నానన్నారు.

క్యూబా బహిష్కారం

అధ్యక్షుడు కెనెడీ, నేడు సమితి సర్వప్రతినిధిసభలో ప్రసంగించటానికి వచ్చినప్పుడు సభలో ఉన్న ఒకే ఒక క్యూబా ప్రతినిధి సభనుంచి నిష్క్రమించారు.

25 న రాష్ట్రపతి రాక

మద్రాస్, సెప్టెం 20: రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ 25 వ తేదీ ఉదయం 11–40 ప్రత్యేక విమానములో కలకత్తా నుండి వస్తారు. 26 వ తేదీన సా 4–30 లకు సైదాపేట్‌లో శ్రీ రాజమన్నారు విగ్రహమును ఆవిష్కరిస్తారు. సా॥ 5–30 లకు తిరువాన్మియూర్‌లోనికి శాస్త్రేక్రమములోనూరన కేంద్రమును సమావేశమందిరమును ప్రారంభిస్తారు.

పోర్టుట్రస్టుకొత్తచైర్మన్

మద్రాస్, సెప్టెంబరు 20: పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ టి. కె. పళనియప్పన్‌ను మద్రాస్ పోర్టుట్రస్టు చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతము శలవులోవున్న శ్రీ పళనియప్పన్ అక్టోబరు 10 నూంచి పదవిని స్వీకరిస్తారు.

శ్రీ [illegible] మద్రాసులో [illegible] శ్రీ డి. వి. రత్నం బి. ఎస్‌సి., బి. ఇ., బెంగుళూరులోని మెడికల్ కాలేజీలో ఇంజనీరింగు చదివి, ఉన్నతవిద్య నభ్యసించుటకై 16-వ తేదీన కెనడా వెళ్లారు.

కావలెను

ఈ క్రింది జిల్లాలలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులకు వారి స్వంత బాధ్యతపై క్రియుంచుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు,	జిల్లా
నిడుబ్రోలు	గుంటూరు
రాజానగరం	తూర్పుగోదావరి

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

35 రోజులు సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర

తేదీ 19-10-63 – స్పెషల్ క్యారేజీలు – నెల్లూరు నుండి బయలుదేరును.

దసరా పుత్సవములకు మైసూరు, బెంగుళూరు, పుట్టపర్తిలో 3వ రకగతి టిక్కెట్టు భోజనముతో సహా రు. 195/–; 25 రోజులు మైసూరు చక్ర రామేశ్వర ధ్రువక్షేత్రాలకు రు 150/–; 10 రోజులు – తిరుపతి, పుట్టపర్తి, బెంగుళూరు, మైసూరు యాత్రకు భోజనముతో సహా రు. 75/–; 25 రూపాయలు పంపిన సీటు రిజర్వు చేయబడును. వివరములకు: శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్,

కె. రన్నయ్య, 21/352, డాడివారి వీధి, నెల్లూరు.

SWASTIK

కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే
రొంప జమకూడే మూడుచోట్లా తక్షణం పనిచేస్తుంది...

రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది!



విక్స్ వేపొరబ్ రెండు విధాల పనిచేస్తుంది—రాత్రి అంతా కూడా—మీ ముక్కులోనూ, గొంతుకలోనూ, ఛాతీలోనూ పని చేసి, మీ రొంప బాధను దూరం చేస్తుంది.

రొంపతొలిచిహ్నాలు కనబడగానే, ముక్కువెంబడి చీమిడి కారడం, గొంతు పుండూ, ఛాతీలో భారం. ఈ చిహ్నాలు కనబడగానే, విక్స్ వేపొరబ్ ఉపయోగించండి. కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే ఈ మూడు చోట్లా అంటే ముక్కూ, గొంతుకా, ఛాతీలలో వేంటనే పని చేస్తుంది, రొంప బాధలను రాత్రికి రాత్రే దూరంచేస్తుంది. నిద్ర పోయే ముందు, విక్స్ వేపొరబ్‌ను, ముక్కు మీదా, గొంతుకమీదా, ఛాతీమీదా, వీపుమీదా బాగా రాయండి. వేంటనే మీకు, విక్స్ వేపొరబ్ చర్మాన్ని వెచ్చగా చేయడం మీకు కనబడుతుంది. అదే సమయంలో మీ సొంత శరీరపు వేడి విక్స్ వేపొరబ్‌ను సత్వరం బొషధాల ఆవిరిగా మార్చివేస్తుంది. ఈ ఆవిరిని మీరు రాత్రంతా ప్రతిసారి ఊపిరి పీల్చినపుడల్లా లోనికి తీసుకొంటారు. ఈ అద్భుతమైన ద్వివిధచర్య, మీరు నిద్ర పోతున్నంత సేపూ జరుగుతూనే వుంటుంది. రొంప హెచ్చుగా బాధపెట్టే, ముక్కూ, గొంతుకా ఛాతీలలో ఉపశమనం కలుగజేస్తుంది. ఉదయానికల్లా మీ రొంప చాలా వరకు తగ్గిపోతుంది, మీరు తిరిగి ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు.







విక్స్ వేపొరబ్

కుటుంబములో ప్రతి ఒక్కరికీ —
రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టుల విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు
టెండరు నోటీసు నెం. 7/63-64

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలు చేసిన టెండర్లు శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలములో వారి ఆఫీసునందు 29-10-63 తేదీ సా॥ 4-0 గంటలవరకు పుచ్చుకొనబడును.

పనుల నెం.	టెండరు ఫారము	టెండరు షెడ్యూలు ఖరీదు	కంట్రాక్టు కాలపరిమితి	కంట్రాక్టు ఫారము
1. గుండ్లకమ్మ మరియు దాని ఉపనదులనుండి ఇసుక తీసుకొనివచ్చి శ్రీశైలము డాముపద్ద కృష్ణానది కుడి కాలువ గట్టున + 1200 నేలమట్టంవద్ద అనగా శ్రీశైలము డాముకు వెళ్ళు పక్కి వెంటు రహదారి మైలు 4.0 వద్ద పథకక్రమములో ప్రోగు చేయుట.	రు. 9250	రు. 10.20	4 నెలలు	K-2
2. ఇసుకవాగు మరియు చ

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ శుద్ధ చవితి

1963 సం॥ సెప్టెంబరు 22 ఆదివారం ఆశ్వ చవితి ప. 9-49 విశాఖ పూర్తి; వర్జ్యం ప. 9-52 ల 11-39 కు. శు॥ పంచమి సెప్టెంబరు 23 సోమవారం సో॥ పంచమి ప 12 23; విశాఖ ఉ. 6-25; వర్జ్యం ప. 11-6 ల 12-54 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకుమీ
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ శుద్ధ చవితి
ఆదివారం

కెనెడీ ప్రసంగం

ఐక్యరాజ్య సమితి 18 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, సోవియట్ ప్రతినిధి వర్గంనాయకుడు శ్రీఆండ్రీ గ్రోమికోల ప్రసంగాలు, మాస్కోలో అణ్వస్త్ర పరీక్షల పరిమిత నిషేధఫుటొప్పందం ఫలితంగా ఏర్పడ్డ సామరస్య వాతావరణానికి తగ్గట్లుగానే ఉన్నవి. ఒకరి నొకరు నొప్పించకుండ, ఉభయులమధ్యా అత్యంత వివాదస్పదమైన సమస్యలను ప్రస్తావించకుండా రాజీకి వీలైన విషయాలను గురించి మాట్లాడటంచూస్తే, మాస్కో ఒప్పందానికన్నా ఘనతరమైన ఒప్పందాలు కుదిరేందుకు అమెరికా రష్యాలు గట్టిగా ప్రయత్నించవచ్చు ననుకోడంలో తప్పులేదు.

అపారమైన అణ్వస్త్రబలం గల అగ్రరాజ్యాలుగా ప్రపంచంలో శాంతిని కాపాడటంలో తమపై గల గురుతర బాధ్యతలను, ఎట్టకేలకు ఈ రెండు రాజ్యాలు గుర్తించడం విశేషం. అంతేగాక అన్యోన్యదూషణలతో అంతంలేని చర్చలు సాగిస్తూ ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని రెచ్చగొట్టే బదులు ముఖాముఖి సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయించుకోవడం శుభసూచన. శ్రీ కెనెడీ అన్నట్లు అమెరికా రష్యాలు తమ ఉభయుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై ఒప్పందానికి రాగలిగితే చిన్న రాజ్యాలకుకూడా అది మార్గదర్శకమై, ప్రాంతీయమైన సంఘర్షణలు సమసిపోయే వీలుంటుంది. ఈ రెండు దేశాల దృక్పథంలో ఎంత మార్పు వచ్చినా ఏళ్ళ తరబడి పెరుగుతూ జటిలమైపోయిన సమస్యలు అమాంతం పరిష్కారం కావు; అలా అవుతాయనుకోవడం భ్రమ. ఒకలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని కృషిచేసినట్లయితే లక్ష్యం సాధ్యమవడమేగాక, క్రమేపీ సామరస్యాభివృద్ధికి కూడా అవకాశ మేర్పడుతుంది. అణ్వస్త్ర పరీక్షల పరిమిత నిషేధపు టొప్పందం ఇందుకు ఒక ఉదాహరణ.

నిరాయుధీకరణ సమస్యపై 18 రాజ్యాలసమావేశం అధినేతల స్థాయిలో మాస్కోలో జరగాలంటూ, సోవియట్ ప్రతినిధి గ్రోమికో చేసిన సూచనపై వెంటనే కెనెడీ ఏమీ మాట్లాడలేదంటే ఈ సమావేశం వల్ల వెంటనే సమస్య పరిష్కారమై పోదని, ప్రాథమికంగా జరుపవలసిన పనులన్నీ జరిపి, అంచెలంచెలుగా నిరాయుధీకరణ సాధించాల్సి వుంటుందని ఆయన అభిప్రాయమై ఉండవచ్చు. స్పష్టమైన పరిష్కారమార్గ మేదీ గోచరించకుండ ఒక జటిల సమస్యను చేపట్టి విఫలమయ్యేకన్నా, పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను ముందు ఎత్తుకోవడం మంచిది. అందుకే శ్రీ కెనెడీ తమ ప్రసంగంలో అటువంటి సమస్యలను కొన్నింటిని ప్రస్తావించి వాటి పరిష్కారానికి సోవియట్ సహకారాన్ని అర్థించారు. ప్రమాదపశాత్తుగాని, లేదా పొరపాటు అంచనా వల్లగాని అణ్వస్త్ర యుద్ధం దాపురించకుండా నివారించడం; ఆకస్మిక దండయాత్ర జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవడం, అణ్వస్త్రాలను ఇతరులకు పంచిపెట్టకుండా వాటిపై అదుపుసాధిస్తూ, అణ్వస్త్రాల కుపయోగించే వస్తుసామగ్రిని శాంతి ప్రయోజనాలకు వినియోగించడం, సరియైన తనిఖీ ఏర్పాట్లతో భూగర్భంలోని అణ్వస్త్ర పరీక్షలనుకూడా నిషేధించడం శ్రీ కెనెడీ సూచించినవాటిల్లో ముఖ్య సమస్యలు. ప్రమాదవశాత్తుగాని లేదా పొరపాటువల్ల గాని అణ్వస్త్రయుద్ధం సంభవించే అవకాశంలేకుండా అమెరికా రష్యాలమధ్య ఇదివరకే 'హాట్ లైన్' ఒప్పందం కుదిరింది; అణ్వస్త్రాలను ఇతరులకు పంచిపెట్టకూడదనే విషయంలో రష్యాకూడా ఏకీభవిస్తుంది. అణ్వస్త్ర సామాగ్రిని శాంతి ప్రయోజనాలకు వినియోగించే విషయంలో రష్యాకు ఎట్టి అభ్యంతరము ఉండకపోవచ్చు. పోతే భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలనిషేధం విషయంలో ఏకీభావంకుదరడమే కొంతచిక్కుగా ఉంది. ఇటువంటి పరీక్షలను కూడా నిషేధించడం అవసరమని రష్యా అమెరికాలు అంగీకరించినప్పటికీ, ఎన్ని తనిఖీలుండాలి అన్నదే పేచీలో పడింది. రష్యా మూడుతనిఖీలుండాలని, అమెరికా ఏడుతనిఖీలుండాలని చెబుతున్నాయి. సంఖ్యలోగల తేడాయేగాబట్టి, ఒప్పందంకోసం గట్టిగా ప్రయత్నిస్తే ఈ సమస్యకూడా తేలిపోవచ్చు.

ఇలా ఇవి అన్నీ తేలిపోయినప్పుడు బెర్లిన్ జర్మనీవంటి క్లిష్ట సమస్యలు కూడా పరిష్కార సాధ్యం కావచ్చు ననుకోడంలో సందేహం లేదు. కావలసినదల్లా ఇప్పటివలె సామరస్యంతో, సంకల్ప శుద్ధితో వ్యవహరించడమే.

కమ్యూనిస్టు కాపిటలిస్టు వ్యవస్థలమధ్య సహజీవన విధానాన్ని రష్యా స్వీకరించిన క్లే, అమెరికాకూడా కమ్యూనిజం పట్ల డలైస్ హయాంనాటి గుడ్డి విద్వేషాన్ని మానుకుని ఈ రెండు వ్యవస్థలమధ్య శాంతియుతంగా నాయకత్వం పోటీ సాగించడానికి నిశ్చయించుకున్నది. దీనితో ప్రచ్ఛన్నయుద్ధం ధోరణి వెనుకబట్టింది. ప్రపంచాన్ని కమ్ముకున్న కారుమేఘాలు కొద్దిగా విడిపోయి, శాంతి కిరణాలు కన్పిస్తున్నాయని శ్రీ కెనెడీ అన్నారంటే ఇదే అర్థం. ఈ ఉభయదేశాల మధ్య సహకారం ఇతోధికమై, ప్రపంచం సుస్థిరమైన శాంతితో తేజోమయం కాగలదని ఆశించవచ్చు.

నీఫా పరాజయాలు

సైన్యంలో రాజకీయ నాయకుల జోక్యంలేదు

రక్షణమంత్రి స్పష్టీకరణ: ప్రతిభనుబట్టే పై ఉద్యోగాలు ఇస్తున్నట్లు హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: నీఫాలో గత సంవత్సరం చీనా కాలంలో రాజకీయనాయకులు సైనికవ్యవహారాలలో జోక్యం కల్పించుకోలేదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ఉద్ఘాటించారు.

నీఫా పరాజయాలకు ప్రభుత్వంమీద వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ, "సైనిక రీత్యా ఏదోపొరపాటు" జరిగిఉండాలనటంలో సందేహంలేదనీ, అందుకు సంబంధించిన గుణపాఠాలు బాగా వంటబట్టించుకొనటం జరిగిందనీ శ్రీ చవాన్ వివరించారు.

చైనాపైనికుల సంఖ్య ఎక్కువకావటంలో పాటు, సైనికంగా ఆదేశం సంసిద్ధంగా ఉండటం, భౌగోళికపరిస్థితులు దానికి అనుకూలంగా ఉండటం, దురాక్రమణదారుడు ఎప్పుడు ఏమిచేసినా చెయ్యగలిగిఉండటం, వారిది సైనికనియంతృత్వం, మనది ప్రజాస్వామ్యం కావటం, భారతీయసైన్యం "ఆకస్మికంగా చవి చూడవలసి వచ్చిన ఈ సంతాపకర అనుభవానికి" కొన్నికారణాలని అయన తెల్పారు.

సైనికాధికారులకు, తదితర సిబ్బందికి మధ్య, ప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణంగా ఉండే మానస సంబంధాన్ని సృష్టించవలసిందని అధికారులు నందరినీ సైనిక ప్రధానకార్యాలయం ఆదేశించిందని లక్ష్మణ సుంత్రి వెల్లడించారు.

అధికారులకు, జవాన్లకు మధ్య స్నేహసద్భావాలు పెంపొందింపజేసి, వారిలో వీరోచిత లక్షణాలను ప్రోత్సహించేందుకు సైన్యాధిపతి తగువర్యలు తీసుకుంటున్నారని శ్రీ చవాన్ సభవారికి హామీ ఇచ్చారు.

సైన్యంలో ప్రమోషన్లు ఇవ్వటం కేవలం ప్రతిభనుబట్టే జరుగుతోందని శ్రీ చవాన్ సభికుల హర్షధ్వానాలమధ్య తెలియజేశారు. ప్రమోషన్లు పొందవలసిన అధికారుల వీరోచిత లక్షణాలను వివిధ విన్యాసాల సందర్భంలో సైన్యాధిపతి పరీక్షించగలరన్నారు.

"దేశరక్షణ ఏరంతరాయమైన సమస్యనీ, అందుకు నిరంతరాయమైన కృషి అవసరమనీ" విన్నవించుకూడదని శ్రీ చవాన్ సభ్యులకు సూచించారు. రక్షణకృషిని, ఆర్థికాభివృద్ధినుంచి విజ్ఞాన శాస్త్ర. సాంకేతిక విద్యాప్రగతినుంచి వేరుచేసే వీలులేదన్నారు. మనకు కావలసిన సాధనసంపత్తిని స్వయంగా తయారుచేసుకోవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

నీఫా పరాజయాలకు సంబంధించిన నివేదికను సమగ్రమైన బుద్ధితో పరిశీలించవలసిందని సభ్యులకు ఉదుటన విజ్ఞప్తిచేశారు. "దీనిని (నివేదికను) అత్మ సమగ్రంగా భావించారి. అట్లా భావిస్తేనే అది సవర్కార వరిస్థితులను ఎదుర్కొనడానికి సైన్యాన్ని ఆయత్తం చేయటంలోడి టు. యావత్ దేశాన్ని అందుకు సమాయత్త పరచటానికి యగుతుంది."

ప్రధాన సభ్యులు రక్షణమంత్రి ప్రసంగాన్ని అడ్డగించకుండా నిరుటేంకర, ఒరటి, రెండుసార్లు హర్షధ్వానాలుకూడా చేశారు.

శ్రీ చవాన్ ప్రసంగం పూర్తియ్యాక శ్రీ సంజీవ్‌కుమార్ బాసు (కాంగ్రెసు) మాట్లాడుతూ "సభానాయకుడు (శ్రీ చవాన్) చేసిన మహోపన్యాసానికి సభవారు కృతజ్ఞత తెల్పుతున్నారనటంలో నా కెట్టి సందేహంలేదు"ని చెప్పారు.

అనంతరయాలు బాధ్యులెవరో నిర్ణయించాలంటూ కొందరు ప్రతిపక్షసభ్యులు చేసిన సూచనను ప్రస్తావించి శ్రీ చవాన్ ఇలా అన్నారు: "బాధ్యత ఎవరికో అంటగట్టటమే పనిగా పెట్టుకుంటే, విచారణవల్ల గుణపాఠాలు తెలుసుకోవాల్సిన ఆమ్యాయమైన లక్ష్యం దెబ్బతినేదు. మనమింకా ప్రమాదాన్ని ఎదుర్కొంటూనే ఉన్నరరుణంలో పేర్లు పెట్టటంవల్ల ప్రయోజనం ఉండదు. చాలా కాలంపాటు మనం సన్నాహాలు చేసుకుంటూనే ఉండారి, రక్షణసన్నాహాలు, వాటికి సంబంధించిన చైతన్యం ఈ దేశానికి శాశ్వతంగా అవసరం."

చైనా, భారతదేశంమీద దాడి చెయ్యదన్న భావం ప్రభుత్వానికి గతంలో ఉన్నమాట యదార్థమేనని శ్రీ చవాన్ అంగీకరించారు. "అందులో తప్పేమిటి? స్వాతంత్ర్యం లభించిన వెంటనే భారతదేశం ఇరుగుపొరుగు దేశాలతో యుద్ధానికి సంసిద్ధం కావలిందని గౌరవసభ్యులు సూచిస్తున్నారా? ఇరుగుపొరుగు రాజ్యాంమైత్రి ప్రాపదికగా భారత విదేశాంగ విధానం రూపొందాలనీ మహాత్మా గాంధీ ప్రబోధించారు. అది నిదేసంతమైన పంథా అనీ, దానిలో ఎట్టి పొరపాటు లేదనీ నేను భావిస్తున్నాను."

దేశంలో రక్షణసామగ్రుల ఉత్పత్తి సంగతి ప్రస్తావించి, అది మన అవసరాలకు ఆనేంతగా తయారుకాని మాట వాస్తవమేనని శ్రీ చవాన్ దాపరికంలేకుండా చెప్పారు. కొద్ది మాసాల వ్యవధిలో మన అవసరాలకు తగ్గస్థాయిలో వాటిని ఉత్పత్తి చేయటం సాధ్యం కాదని కూడా స్పష్టంచేశారు.

హిమాలయ పర్వతశ్రేణులను తమ ఆధిపత్యం క్రింద ఉంచుకోగరిగిన వారే మైదానప్రాంతాలనుకూడా తమ ఆధీనంలో ఉంచుకోగలరన్న విషయం పేర్కొంటూ ఆయన ఇంకా ఇలా చెప్పారు. హిమాలయ పర్వతశ్రేణులలో మన భూభాగాన్ని రక్షించుకోవాలి. అందుకోసం చాలా కాలంపాటు మనం సన్నాహాలు చేసుకోవలసి ఉంటుంది. నేను అనుసరించదలచిన మార్గం స్థూలంగా ఇది. ఈ దృష్ట్యా నీఫా పరాజయాల నివేదికను పరిశీలించదగినదిగా ప్రతిసభ్యునకు విజ్ఞప్తి చేస్తున్నాను.

సైన్యంలో మాటికి 50 మంది కమ్యూనిస్టు అభిమానులంటూ ఒక సభ్యుడు చేసిన వాదాన్ని శ్రీ చవాన్ తిరస్కరించారు. సైన్యంలో సెక్కుమంది యువకులు చేసిన బలిదానాలు "ఉదాత్తమైనవేకాక, హృదయాన్ని కదలించి వేశాయి"నకూడా ఆయన పేర్కొన్నారు

నీఫా పరాజయాల నివేదికనుగూర్చి తాము చేసిన ప్రకటనను ప్రస్తావించి, పార్లమెంటులో జవాబులు నిర్వహించినప్రతి "బాగోప్ప" దని కూడా చెప్పవలసివస్తారు. ఉప్పల సైన్యాధిపతులను గూర్చి ఇదివరలో తాము చేసిన వ్యాఖ్యలు పశ్చిమ రంగంలోని-లడక్‌లో-సైన్యాధిపతులకు వర్తించవనీ, వారు తమ బాధ్యతలను అత్యుత్తమంగా నిర్వహించారనీ రక్షణమంత్రి తెల్పారు.

సైన్యం నిర్వహిస్తున్న గూఢచారి పనులనుగూర్చి మాట్లాడుతూ; ఆ పనులు నిజాలు తెల్పవలసిందిగా సభవారు కోరటంలేదని తాము ఆశిస్తున్నామన్నారు.

సభ్యులు: లేదు; లేదు.

చైనీయుల దురాక్రమణ సందర్భంలో మన సైనిక గూఢచారివిభాగం సమర్థంగా పనిచేయలేకపోయిందంటూ వచ్చిన విమర్శను ప్రస్తావించి, మహారిపార్టీలు ఆవల ఏమిజరుగుతున్నదీ తెలుసుకోవలసిన బాధ్యత పైనికగూఢచారివిభాగానిది కాదనీ, దానిని నిర్వహించవలసినవారు వేరే ఉన్నారనీ చెప్పారు.

గుంటూరు మునిసిపల్ వార్డుల పునర్విభజన

రిట్ దరఖాస్తు నిరాకరణ

హైదరాబాద్, సెప్టెంబరు20: గుంటూరు మునిసిపలు వార్డులను పునర్విభజనచేస్తూ 1962 అక్టోబరు 26 తేదీ ప్రభుత్వ వుత్తర్వుపై శ్రీ ఎక్కరాజు నారాయణరావు వేసిన రిట్‌ను త్రోసివేస్తూ న్యా. శ్రీ ఎక్బోటే తీర్పు ఇచ్చారు. వార్డుల విభజన దుర్బుద్ధితో చేయబడినట్లు రుజువుకాలేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. స్పెషల్ ఆఫీసరుతో సంప్రదించి జరిగిన వార్డుల విభజన చట్టసమ్మతము కాగలదని చెప్పారు.

శనివారపుపేట పంచాయతీ రిట్ త్రోసివేత

హైదరాబాద్, సెప్టెం 20: పంచాయతిని ఏలూరు మునిసిపాలిటీలో చేరుస్తూ ప్రభుత్వ వుత్తర్వు చెల్లదని శనివారపుపేట పంచాయతీ నివాసుల తరఫున దాఖలైన రిట్‌ను న్యాయమూర్తి శ్రీ ఎక్బోటే త్రోసివేశారు.

గ్రామ పంచాయతీల చట్టమునుండి మినహాయిస్తూ ప్రకటనచేయ నవసరము లేదని: పంచాయతి, మునిసిపాలిటీలో అంతర్భాగముగా చేయుటకు జిల్లా మునిసిపాలిటీల చట్టము క్రింద ప్రకటన జరిగితే చాలునని న్యాయమూర్తి అన్నారు. గడువుదాటిన తరువాత వచ్చిన లక్ష్మణరావును పరిశీలించ నవసరము లేదనికూడా చెప్పారు.

అర్జీదారుల తరఫున శ్రీ పి. బాబులరెడ్డి, ప్రతిపాదుల తరఫున మూడవ గవర్నమెంటు ప్లీడరు శ్రీ ఇ. కల్యాణరాం హాజరయ్యారు.

న్యూయార్క్ ఫ్యూచర్స్

న్యూయార్కు, సెప్టెంబర్20: అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.50
ముగింపు ధర	33 52

ధాన్యం ధర: బియ్యం ఖరీదు

—వర్తకుల సాధక బాధకాలు

ధాన్యము ధరలనుబట్టి బియ్యము ధరలు మారుతుంటాయి. ఈ విషయము తెలియని కొందరు వ్యాపారస్తులు ధాన్యము చౌకగా కొని అధిక లాభాలు తీస్తున్నారని అపోహ పడుతున్నారు.

ధాన్యము 100 రూ. లు క్వింటాలు ఖరీదున్నచో క్వింటాలు బియ్యము సుమారు 150 రూ. లు అవుతుంది. దీనికి ఈ క్రింది నిదర్శనే లాధరం.

ధాన్యము క్వింటాల్ (వంద కిలోలు) ఖరీదు రు.	100—00
బియ్యము క్వింటాల్ ఖరీదు రు.	150—00
వీటిపై 4 శాతం అమ్మకపు పన్ను (రాష్ట్రములో అమ్మినచో) చెల్లించాలి. అనగా అమ్ముధర రు. 150+6. పన్ను రు.	156—00
దీనిపై మిల్లింగ్ ఛార్జీ రు.	2—00
లాభము రు.	3—00
అమ్మకం ధర రు.	161—00

ఈ ధరకు అమ్మినట్లయితే [illegible] లాభం సంపాదించవచ్చు. కాని [illegible] పెట్టుబడితో కూడిన ఈ వ్యాపారంలో బియ్యము నిలవ వున్నచో పురుగు పట్టుటవలన, వానకాలములో నీరు తగిలి చెడిపోవుటచేతను 5 నుండి 10 శాతం నష్టమవుతుంది. బియ్యము ఒకనెల ఉన్నట్లయితే రు. 40 లు ఖరీదుగల బస్తాకు సుమారు ఒక కిలో తరుగు 56 న. పై. లు, పట్టీ 40 న. పై. అవుతుంది. దీనివలన ధాన్యముధర స్థిరముగా ఉన్నప్పటికి బియ్యముధర నెల నెలకు రూ 1 వంతున బస్తాకు పెరుగుతుంది. ఈ పద్దతిన ధాన్యం కొని సుమారు 50 న. పై. వంతున బస్తాకు పెరుగుతున్నది. ఇది మనము కోరినా, కోరకున్నను తప్పనిసరియైన మార్పు అనేందుకు సందేహములేదు. అందుచే ధరలు అదుపు చేయదలచే ప్రభుత్వంవారు ఇవి గమనించక ధరలు పెరిగాయనడం సబబుగాలేదు.

ధరలు మారుటకు మరో ముఖ్య కారణము మన రాష్ట్రము మిగిలిన మూడు దక్షిణాది రాష్ట్రాలకు బియ్యాన్ని సుమారు రు. 25 లక్షల టన్నుల వరకు ఎగుమతి చేస్తుంది. ఈ మార్కెట్లు బెంగుళూరు, కేరళలోని కాలికట్టు, కొచిన్, మెంగుళూరు, త్రివాండ్రము, మధురై, మద్రాసు నగరములోనున్నవి. ఈ ప్రాంతాలలో కొత్త పంటలు తయారగు సమయమున మన బియ్యమునకు అక్కడ ధరలు తగ్గిపోవుటవలన మన బియ్యానికి మాంద్య మేర్పడి అనేక వర్తకులు నష్టపడుట సంభవించుచున్నది. అదే రకముగా అక్కడ పంటలు రానికాలము అందు మన రాష్ట్ర బియ్యానికి ఎక్కువ గిరాకీ ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. అందుచే బియ్యము రవాణాతోపాటు ధాన్యము ధరలు పెరుగుతాయి.

ఇంకొక ముఖ్య విషయమేమంటే రైతు ధాన్యమునకు మంచి ధర వచ్చునంతవరకు నిల్వవుంచి అమ్ముతాడు. కాని మిల్లరు ఆ రకముగా నిల్వవుంచినట్లయితే అనేక నష్టాలకు గురి కాబడుతాడు. రైతువద్దనున్న ధాన్యము మిల్లర్లవద్దకు చేరగానే వెంటనే సొమ్ము చెల్లించి, ధాన్యము కొనుగోలు ధరపై 4 శాతం కొనుగోలు పన్ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసిన సందర్భములో కేంద్ర ప్రభుత్వానికి 2 శాతం సి. యస్. టి. ని అదనంగా చెల్లించాలి.

పైన చెప్పిన ప్రకారం వర్తకుడు, మిల్లర్లు అనేక కష్ట నష్టములకు గురికాబడి ప్రభుత్వానికి పన్నులు చెల్లించినప్పటికి, ధరలలో వచ్చే హెచ్చు, తగ్గులవలన కొన్ని సందర్భాలలో నష్టాన్ని, మరికొన్ని సందర్భాలలో లాభాలను పొందుతున్నాడు. కాని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలులోనికి లాభాలను తెచ్చిన అమ్మకపు పన్ను సవరణ చట్టంవల్ల టర్నోవరు టాక్సు పెద్ద వ్యాపారస్తులకు ఎంతో కష్టాన్ని తెచ్చేదిగా ఉన్నది. ఈ టర్నోవరు టాక్సు లాభనష్టములతో ఎట్టి నిమిత్తం లేకుండా ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్ను, లాభ నష్టములు మామూలుగా కలిగే వ్యాపారాలలో ఈ పన్ను వర్తకుని మరింత బాధ పెడుతుంది.

వర్తకుడు కొన్న ధాన్యాన్ని బియ్యముగా మార్చి అమ్మవలసినదే. అట్టి పరిస్థితుల్లో వర్తకులు తాము ఖర్చు పెట్టిన ఖర్చులు (ఎ) పెట్టుబడిపై వడ్డీ, (బి) తరుగు, ఆరుదరం, (సి) మిల్లింగు ఛార్జీలు, (డి) ఇతర ఖర్చులు కలుపుకొనకుండా ఎట్లా అమ్మగలడు—వర్తకుడుకాక సహకార సంఘాల ద్వారా ఈ వ్యాపారాన్ని జరిపినా ఈ ఖర్చులు తప్పవు కదా? నష్టముతో ఏ వర్తకునికైన ఎంత కాలము వ్యాపారము చేయగలడు? అన్ని రకములకంట్రోలువస్తువులు, కోటాలు, ప్రభుత్వ పరిధిలోవున్న సహకార సంఘాలు ఎంత నికృష్ట పరిస్థితిలో వాటాదార్ల సొమ్మును దుబారా చేస్తున్నవో, ఇట్టి సంఘటనలు సైన తనిఖీ అధికారుల దృష్టికి రాకుండా దివాళా పరిస్థితులు ఏర్పడేంతవరకు ఎందుకు ఉదాసీనత వహించవలసి వచ్చిందో తెలియదు. ధాన్యము ధరలు పెరుగుటవలన లాభము పొందేవారు పెద్ద మిల్లర్లు. సామాన్య వర్తకుడు ఎప్పుడూ మార్కెటు హెచ్చు తగ్గులకు భయపడవలసినవాడే.

సామాన్య వర్తకుడు: ఒక లారీగాని, రెండు లారీల ధాన్యాన్ని కొని బియ్యముగా మార్చి అమ్ముతాడు. అనగా 100 నుండి 200 బస్తాలు ధాన్యముకొని బియ్యముగా మార్చి అమ్ముతాడన్నమాట. ఇతని పెట్టుబడి రు. 5000 లు, దీనికినెలకు రు. 50లు వడ్డీగా అప్పు ఇచ్చిన వానికి చెల్లించాలి. మిల్లింగు ఛార్జీ రు. 0—75 న. పై. లనుండి ఒక రూపాయి బస్తాకు ఖర్చు అవుతుంది. రు. 5000 లకు పన్ను రు. 200 లు ప్రభుత్వానికి కట్టాలి. ఈ తరగతికి చెందిన వారికి 1 నుండి ఒకటిన్నర శాతం లాభం మించి రావటం కష్టం. ఇంకా ఈ వర్తకులు తమ కంటే చిన్న వర్తకులకు బియ్యాన్ని అప్పు ఇచ్చి అమ్మి, వారివద్ద అనేక దఫాలుగాగాని, కొంతకాలము గడచిన పిమ్మటగాని వసూలు చేసుకుంటాడు. ఇందులో అనేక సాధక బాధకాలున్నాయి. అప్పు తీసుకునేవారు ఆ సొమ్ము లిరిగి చెల్లించేందుకు అనేక కారణాలు చూపే ఇష్టపటం, ఆలస్యం చేస్తారు. ఈ బాధలకుతోడు అమ్మకపు పన్ను శాఖ అధికారుల నిర్బంధాలు, తనిఖీలు కూడా ఉంటాయి. ఈ రకపు వర్తకుల నెలసరి ఆదాయం రు. 100 నుండి రు. 200 లకు మించదు.

మిల్లర్లు: సుమారు 5 నుండి 10 లక్షల రూపాల పెట్టుబడితో పరిశ్రమ నడుపుతారు. వీరికి ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు చాలా జాస్తిగా ఉంటాయి. ఒక చిల్లర వర్తకుడు స్వయముగా చేసే పని యావత్తు వివిధ హోదాలుగల మిల్లు ఉద్యోగులు, సిబ్బంది మిల్లులో చేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితి వలన ప్రతి దినము 500 బస్తాలు ధాన్యము బియ్యముగా మార్చగల పెద్ద మిల్లులకు ప్రభుత్వము ఆలోచించేలాభాలు రావలెనంటే 360రోజులకున్నూ, 360 × 500 = 1,80,000 × 25 = 45,00,000 అనగా రు. 45 లక్షల పెట్టుబడికావాలి. ఇంత పెద్ద ఎత్తున ధాన్యం నిలవ చేసేందుకు ఎంత పెద్ద గిడ్డంగులు ఉండాలో ఆలోచించాలి. మన రాష్ట్రములో వాగెను సక్లైలు ఎంత అధ్వాన్నముగా ఉన్నదో (6—9—63 ఆంధ్రపత్రిక) వ్యాసము నిరూపిస్తున్నది. ఈ విధమైన మిల్లులు పన్నులక్రిందనే ప్రభుత్వమునకు పై లెక్కల ప్రకారం రు. 45 లక్షలకు, సుమారు రు. 2 లక్షలు చెల్లిస్తారు. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిస్తున్న ప్రత్యేక సదుపాయాలేమిటో ఆలోచిస్తాము.

ధాన్యము ధర మార్కెటులో రు. 30 లు ఉన్న ఈ రోజున బియ్యము రు. 36 లు వంతున అనగా ధాన్యము రు. 23.50, రు. 24 రేటుపైన నష్టాలు చేయమని అడుగుతున్నారు. ఇంతకంటే ఏమైనా అన్యాయము కలదా? ప్రభుత్వము వ్యాపారికి ప్రత్యేక రేటుపై వారి ధాన్యాగారాలనుండి రు. 24 ల వంతున నష్టాలు చేయగలదా? ధర పెరగడానికి వర్తకుని బాధ్యత ఎంత వరకు ఉన్నది. ధాన్యాన్ని కంట్రోలు ధరను ప్రభుత్వమే నిర్ణయించి మార్కెటుకు అమ్మకానికి వచ్చే ధాన్యాన్ని కొని నిలువచేసి మిల్లులవారికి అయిన నిల్వ చేసినందుకు ఖర్చులు కలిపి ఎందుకు నష్టాలు చేయకూడదు? అలా చేసినట్లయితే బియ్యము ధర స్థిరముగా నుండుననుకోవచ్చునా? అలా నిలవ చేసిన ధాన్యాన్ని ప్రభుత్వము మాత్రము తరుగు, ఆరుదల, నిలవ చేసినందుకు అయిన ఖర్చులు చేర్చకుండా అమ్మగలరా? అట్టి సమయములో వస్తువుల ధరలు స్థిరముగా ఎట్లుండగలవు?

బియ్యముధర ధాన్యముధరపై ఎట్లాఆధారపడి యుండునో ఈ దిగువ లెక్కవలన తెలియగలదు:

ధాన్యం బస్తా 75 కిలోతూకం గలదాని ఖరీదు రు. లు	30—00
వంద బస్తాల ధాన్యముఖరీదు	3000—00
4 శాతం కొనుగోలు పన్ను	120—00
మిల్లింగ్ ఛార్జీలు	78—00
కాటా ఖర్చులు	15—00
మాకలుగా మారిన నష్టము	50—00
	3263—00
తవుడు 6 బస్తాలు రూ.72—00 } చిట్టు పూక 10—50 }	
అమ్మకం	82—50
రు.	3180—00

శ్రీ పిడుగు రామలింగయ్య

గట్టి రు. 0—75 న. పై. లనుండి ఒక రూపాయి బస్తాకు ఖర్చు అవుతుంది. రు. 5000 లకు పన్ను రు. 200 లు ప్రభుత్వానికి కట్టాలి. ఈ తరగతికి చెందిన వారికి 1 నుండి ఒకటిన్నర శాతం లాభం మించి రావటం కష్టం. ఇంకా ఈ వర్తకులు తమ కంటే చిన్న వర్తకులకు బియ్యాన్ని అప్పు ఇచ్చి అమ్మి, వారివద్ద అనేక దఫాలుగాగాని, కొంతకాలము గడచిన పిమ్మటగాని వసూలు చేసుకుంటాడు. ఇందులో అనేక సాధక బాధకాలున్నాయి. అప్పు తీసుకునేవారు ఆ సొమ్ము లిరిగి చెల్లించేందుకు అనేక కారణాలు చూపే ఇష్టపటం, ఆలస్యం చేస్తారు. ఈ బాధలకుతోడు అమ్మకపు పన్ను శాఖ అధికారుల నిర్బంధాలు, తనిఖీలు కూడా ఉంటాయి. ఈ రకపు వర్తకుల నెలసరి ఆదాయం రు. 100 నుండి రు. 200 లకు మించదు.

మిల్లర్లు: సుమారు 5 నుండి 10 లక్షల రూపాల పెట్టుబడితో పరిశ్రమ నడుపుతారు. వీరికి ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు చాలా జాస్తిగా ఉంటాయి. ఒక చిల్లర వర్తకుడు స్వయముగా చేసే పని యావత్తు వివిధ హోదాలుగల మిల్లు ఉద్యోగులు, సిబ్బంది మిల్లులో చేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితి వలన ప్రతి దినము 500 బస్తాలు ధాన్యము బియ్యముగా మార్చగల పెద్ద మిల్లులకు ప్రభుత్వము ఆలోచించేలాభాలు రావలెనంటే 360రోజులకున్నూ, 360 × 500 = 1,80,000 × 25 = 45,00,000 అనగా రు. 45 లక్షల పెట్టుబడికావాలి. ఇంత పెద్ద ఎత్తున ధాన్యం నిలవ చేసేందుకు ఎంత పెద్ద గిడ్డంగులు ఉండాలో ఆలోచించాలి. మన రాష్ట్రములో వాగెను సక్లైలు ఎంత అధ్వాన్నముగా ఉన్నదో (6—9—63 ఆంధ్రపత్రిక) వ్యాసము నిరూపిస్తున్నది. ఈ విధమైన మిల్లులు పన్నులక్రిందనే ప్రభుత్వమునకు పై లెక్కల ప్రకారం రు. 45 లక్షలకు, సుమారు రు. 2 లక్షలు చెల్లిస్తారు. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిస్తున్న ప్రత్యేక సదుపాయాలేమిటో ఆలోచిస్తాము.

ధాన్యము ధర మార్కెటులో రు. 30 లు ఉన్న ఈ రోజున బియ్యము రు. 36 లు వంతున అనగా ధాన్యము రు. 23.50, రు. 24 రేటుపైన నష్టాలు చేయమని అడుగుతున్నారు. ఇంతకంటే ఏమైనా అన్యాయము కలదా? ప్రభుత్వము వ్యాపారికి ప్రత్యేక రేటుపై వారి ధాన్యాగారాలనుండి రు. 24 ల వంతున నష్టాలు చేయగలదా? ధర పెరగడానికి వర్తకుని బాధ్యత ఎంత వరకు ఉన్నది. ధాన్యాన్ని కంట్రోలు ధరను ప్రభుత్వమే నిర్ణయించి మార్కెటుకు అమ్మకానికి వచ్చే ధాన్యాన్ని కొని నిలువచేసి మిల్లులవారికి అయిన నిల్వ చేసినందుకు ఖర్చులు కలిపి ఎందుకు నష్టాలు చేయకూడదు? అలా చేస

ఆంధ్రపత్రిక - ఆదివారం సెప్టెంబరు 22 1963



మలేసియా రాజధాని కోలాలంపూర్‌లోని రైల్వేఆఫీసు, స్టేషన్.

మలేసియా అవతరణ

—బ్రిటన్ కీలకపాత్ర

సెప్టెంబరు 16 వ తేదీన ఆసియాలో ఒక కొత్తరాజ్యం అవతరించింది. దాని పేరు మలేసియా ఫెడరేషన్. దాని జనాభా 100 లక్షలు. మలయా, సింగపూర్, ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రాంతాలు దీనిలో చేరి వున్నాయి.

అయితే ఈ నూతన రాజ్యావతరణలో పాటు దీనికి సంబంధించిన పెద్ద వివాదం కూడా ఆరంభంమైంది. నూతన రాజ్యావతరణ ప్రకటనతోపాటు ఇండోనేసియాలో పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. జకార్తాలో గుమిగూడిన పెద్ద మందులు బ్రిటిష్, మలయా రాయబారి కార్యాలయాలమీద దాడిచేసి, రాళ్లు రువ్వి, బోడీ చేశాయి.

ఫిలిప్పీన్స్ కూడా ఈ కొత్త రాజ్యంపట్ల విముఖత్వం చూపింది. ఈ రాజ్యావతరణ పట్ల అనుమానాలను ఆందోళనలను వ్యక్తం చేస్తున్నది. ఉత్తర బోర్నియో ప్రాంతాల మీద దీనికి కొన్ని హక్కులు ఉన్నాయి. వానిని వదులుకోవడానికి అదిప్పుడు ఇష్టపడడంలేదు. మలేసియాలో చేరిపోవలసిన బ్రూనీ కూడా ప్రస్తుతానికి విడిగానే ఉండదలచింది.

అసలు మలేసియా భావన 1961 లో పుట్టింది. దీనిని గురించిన తగాదాలు అప్పుడు స్వల్పంగా మాత్రమే పైపైన కానవచ్చాయి. బ్రిటిష్ ఆధ్వర్యానవున్న ఉత్తర బోర్నియో మీద తనకు హక్కు కలదని ఫిలిప్పీన్స్ వెంటనే ప్రకటించింది. కాని అప్పటికి దాని రణోద్రుతునుతవం కనిపించలేదు. అప్పుడే ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబంద్రియో కూడా ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, ఆ యా ప్రాంతాల ప్రజలకు అభ్యంతరం లేకపోతే మలేసియా నిర్మాణానికి ఇండోనేసియా అభ్యంతరం ఉండదన్నాడు. బోర్నియో దీవులోవున్న జనాభాలో ముప్పాతిక వంతు మంది ఇండోనేసియనులుగా ఉన్నందున వీరికి ఈ ప్రతిపాదనపట్ల శ్రద్ధ ఉండడం సహజం.

ఇదంతా జరిగిన తర్వాత బోర్నియోలో విప్లవం జరిగింది. ఈ విప్లవాన్ని ఇండోనేసియనులు రెచ్చగొట్టారని, మలేసియా భావనకు సీతాలుపాడు, మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ ఆరోపించాడు. ఈ ఆరోపణను ఇండోనేసియనులు విరసించారు. కాని, బోర్నియో తిరుగుబాటు పట్ల సానుభూతిని కూడా ప్రకటించారు. ఇది బ్రిటిష్‌వారి లబ్ధాలు కింద వున్న భూస్వామిక పరిపాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా బోర్నియో ప్రజలు సహజంగా చేసిన తిరుగుబాటు అని వ్యాఖ్యానించారు. బ్రిటిష్ బోర్నియో ప్రాంతాలను కలిమంతన్ అని కూడా పిలుస్తారు. కలిమంతాన్‌కు స్వయం నిర్ణయాధికారం ఉండాలని ఇండోనేసియా వాదించడం ప్రారంభించింది. 1962 జూన్‌లో ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, మలయా ప్రధాని శ్రీ రహమాన్ మధ్య మలేసియా నిర్మాణ సమస్యలను గురించి చర్చలు జరిగిన అనంతరం, ఈ తుపాను అక్కడికి ఆణిగిపోయింది. ఇందును గురించి బహిరంగంగా వాదోపవాదాలు జరుపరాదని ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, మలయా రాజ్యాధినేతల సమావేశంలో మలేసియా సమస్యలు చర్చించుకోవాలనే అంగీకారానికి వచ్చారు.

ఆ ప్రకారం ముందుగా ఈ మూడు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. మలేసియాను గురించి కలిమంతాన్ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే అవకాశం మివ్వాలన్న ఒప్పందానికి ఈ సమావేశంలో వచ్చారు. అంతేకాదు. అందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా కొత్త ప్రతిపాదన కూడా చేసి, ఆమోదించారు. అదేమంటే మలయా, ఫిలిప్పీన్స్, ఇండోనేసియాల కలయికతో "మా ఫిలిండో" అనే ఫెడరేషన్‌ను నిర్మించుకోవాలన్న అభిలాషను వ్యక్తం చేయడం. మూడు దేశాల అధినేతల సభలో ఇందుకు సంబంధించిన వివరాలు చర్చించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడడం, ఆ వెంటనే రీత్యమైన వివాదం వీరి మధ్య రావడం ఒకేసారిగా జరిగింది. ఆగస్టు 31 వ తేదీకి మలేసియా అవతరణ సంభవమని మందుగానుంచి ఏకపక్ష ప్రకటన వెలువడడంతో, తమ ఒడంబడికకు వ్యతిరేకంగా మలయా వ్యవహరించిందని ఇండోనేసియా ఆరోపించింది. తమ ఒప్పందం ప్రకారం ఉత్తర బోర్నియో ప్రజల అభీష్టం తెలుసుకొనడానికి ప్రయత్నం జరగలేదని కూడా ఆరోపించింది.

ఈ పరిస్థితిలో పరిణామాలు విషమించకుండా నివారించడానికిగాను ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ మెక్ పగల్ చొరవ కలిగించుకొని, ఇండోనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోకు,మలయా ప్రధాని శ్రీ రహిమాన్‌కు నచ్చజెప్పి, మనీలాలో అధినాయక సభకు అంగీకరింపజేశారు. 1963 ఆగస్టు ఆరంభంలో రహిమాన్—మెక్‌పగల్ —సుకర్నోల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆరంభంలో అందరూ బెట్టుగా ఉన్నారు. కాని, ఆ తర్వాత అందరూ మెత్తపడ్డారు. సుహృద్భావ వాతావరణంలో ముగ్గురు నాయకులు సమాలోచనలు జరుపుకున్నారు. అన్ని వర్గాలకు సంతోషం కలిగించే విధంగా, మనీలా ఒప్పందం, మనీలా ప్రకటన సంయుక్త ప్రకటన అనే మూడు అధికార పత్రాల మీద ఈ ముగ్గురు నాయకులు సంతకాలు చేశారు. సమావేశ భవనంనుంచి నవ్వుకుంటూ బయటికి వచ్చారు. మలేసియా సమస్య సంతృప్తికరంగా పరిష్కారమైపోయిందని అందరూ మరొకసారి అనుకున్నారు.

స్వపరిత అధికారంలేని ప్రాంతాల ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలన్న సూత్రాన్ని మనీలాలో సమావేశమైన ఈ ముగ్గురు నాయకులు పునరుద్ఘాటన చేశారు. ఈ సందర్భంలోనే ఇండోనేసియా, ఫిలిప్పీనులు, బోర్నియో ప్రజల అభీష్టాన్ని ఐక్యరాజ్యసమితి వంటి నిష్పాక్షిక, స్వతంత్ర సంస్థ కార్యదర్శి లేదా ఆయన ప్రతినిధి ద్వారా తెలుసుకున్నప్పుడు మలేసియా నిర్మాణాన్ని తాము బలపరిచగలమని, ఆమోదించగలమని తెలియజేశారు. ఇందుకు మలయా కూడా అంగీకరించి, ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని బోర్నియో ప్రాంతాల ప్రభుత్వాన్ని సంప్రతించింది. ఐక్యరాజ్యసమితి తిరస్కారదర్శి లేదా ఆయన ప్రతినిధి ద్వారా బోర్నియో ప్రజాభిప్రాయం తెలుసుకొనడానికి ఏర్పాటు చేయగలని హామీ ఇచ్చింది.

ఫిలిప్పీన్‌కు సంబంధించినంతవరకు ఈ ఒప్పందంలో ఇలా ఉన్నది:—"ఉత్తర బోర్నియోమీద తనకు గల హక్కుల తుది పరిష్కారానికి లోబడి, దీనిని మలేసియా ఫెడరేషన్‌లో చేర్చడానికి ఫిలిప్పీన్స్ అంగీకరిస్తున్నది. ఫిలిప్పీన్‌కుగలహక్కులు, అంతర్జాతీయ న్యాయ సూత్రాలు, శాంతియుతంగా వివాద పరిష్కార నిబంధనలకు అనుగుణంగా దీనిని సాధించడానికి ఫిలిప్పీన్‌కు గల హక్కును మంత్రులు గుర్తించారు. ఉత్తర బోర్నియోను ఇప్పుడు మలేసియాలో చేర్చినంత మాత్రాన వీరి హక్కులకు ఎలాంటి భంగం కలగదని కూడ వీరు అంగీకరిస్తున్నారు" అని మనీలా ఒప్పందంలో ఉదాహరించారు.

ఇక మనీలా ప్రకటనలో మాఫిలిండో దేశాలు (మలయా, ఫిలిప్పీన్స్, ఇండోనేసియాలు) ఏ రకమైన విధ్వంసక శక్తులకు బోటివ్వక, ఈ ప్రాంతం సుస్థిరతను భద్రతను కాపాడవలసిన ప్రాథమిక బాధ్యతను కలిగివున్నవని, బాండుంగ్ సూత్రాలు అధారంగా, ఈ మూడు దేశాలు సహకారంగా కలసివుండడం, ఇండోనీయరిజం, ఇంపీరియరిజంకు వ్యతిరేకంగా పోరాడగలవని తెలియజేశారు.

పోతే ముగ్గురు నాయకుల సంయుక్త ప్రకటనలోను ఈ ప్రాంతాలలోని విదేశ స్థావరాలు తాత్కాలికమైనవని, ఏ అగ్ర రాజ్యం ప్రయోజనాలు తీర్చడానికైనా సరే అవి ఉపయోగపడరాదని ఉండని ఉత్తర బోర్నియో ప్రజాభీష్టం తెలుసుకొనడానికి కొత్త దృక్పథంలో కృషి జరగాలని, ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశం ఆమోదించిన తీర్మానానికి అనుగుణ ఉండాలని కూడా స్పష్టంగా ఉంది.

ఇంతగా ఈ మూడు దేశాలమధ్య ఏకాభిప్రాయం కుదిరినప్పటికి, తిరిగి మలేసియా నిర్మాణంలో మరొక అంశంమీద వివాదం, ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

బ్రిటిష్‌వారి జోక్యం లేకుండాఉంటే వ్యవహారాలన్నీ సవ్యంగా జరిగిపోయేవని కొన్ని ఆసియా రాజ్యాలు భావిస్తున్నాయి. ఈ ప్రాంతంలో బ్రిటిష్‌వారికి ప్రధానమైన వ్యాపార కీలకమైన సైనిక అవసరాలు ఉన్నాయి. ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ నౌకాబలానికి ప్రధాన స్థావరం సింగపూరు. మలయాలోని తగరం, రబ్బరు నష్టాలు బ్రిటిష్ కంపెనీల చేతులలో ఉన్నాయి. ఇంతగా స్వప్రయోజనాలను ఇక్కడ బ్రిటన్ కలిగి ఉన్నందునే ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడమనే ప్రతిపాదనను దాటవేసే టట్టు చేసింది. ప్రజాభిప్రాయం తెలుసు

(7 వ పేజీ చూడుడు)

మలయా చేనేతరకుటుంబానికి చెందిన కోటభారూతెగ బాలిక.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు-29

వాస్కోడగామా

రచన, పాట్రిక్ : గెట్జ్

ధైర్యసాహసాల విషయంలో, సందేశాన్ని నిర్వర్తించే విషయంలో కొలంబస్, మాజిలన్, వాస్కోడ గామావంటి 15 వ, 16 వ శతాబ్దాలకు చెందిన నావికులు ఆధునిక అంతరిక్షయాత్రికులకు దీటు వస్తారు.

నేటి వ్యోమ యాత్రికులవలె ఆ శతాబ్దాలనాటి నావికులు తెలియని ప్రాంతాలకు బయల్దేరి ఎదురుచూడని విశేషాలను కనుగొనేవారు. అట్లాంటిక్ మహాసముద్రంలో పశ్చిమ దిక్కుకు పయనిస్తూ నౌకలు ఆసియాను చేరుకోగలవని నిరూపించబోయిన కోలంబస్ కొత్తఖండాలను కనుగొన్నాడు. వాస్కోడగామా సమకాలీనుడైన పెడ్రో కాబ్రిల్ కాకతాళీయంగా బ్రెజిల్‌ను కనుగొన్నాడు.

వాస్కోడగామా యూరోపియన్లు ఆఫ్రికాచుట్టూ దక్షిణంగా ప్రయాణంచేసి భారతదేశాన్ని, తూర్పుదీవులను చేరుకోగలరని నిరూపించారు.

వారు 1460 లో పోర్చుగల్‌లో జన్మించారు. నావికుడు హెన్రీ రాకుమారుడు మరణించిన ఏడాదిలోనే వారు జన్మించారు. అప్పటి పరిశోధనాయుగంనాటి ఇటలీ, స్పెయిన్, పోర్చుగీస్ నావికులను పరిశోధించటానికి పెద్ద నౌకాయాత్రలు జరిగేవి. ఈ నౌకాయాత్రలకు అందరికన్నా ఎక్కువ బాధ్యులు హెన్రీ రాకుమారుడే

వాస్కోడగామా కాస్టిల్‌తో జరిగిన యుద్ధంలో అడ్మిరల్‌గా ప్రఖ్యాతిని గడించారు. కట్టుకథలుగా వినపడుతున్న విస్తారమైన సంపద, విస్తీర్ణంఉన్న ఒక ఆఫ్రికన్ రాజ్యాన్ని పరిశోధించే నౌకాబృందానికి పోర్చుగల్ రాజు వారిని తెప్పెన్‌గా ఎన్నికచేశారు.

ఈ యాత్రకు నాలుగు నౌకలను నిర్మించారు. 1497 లో ఇవి లిస్బన్‌నుండి బయల్దేరాయి. ఆఫ్రికా పశ్చిమతీరాన యూరోపియన్లకు తెలిసిన దూరప్రాంతాలనుదాటి వారు నాలుగునెలల్లో గుడ్‌హోప్ అగాన్ని చుట్టి హిందూ మహాసముద్రంలో ప్రవేశించారు.

ఈ ఖండం అగ్నేయతీరాన సురక్షితమైన ప్రాంతాలలో లంగరుదించుకూ వారు తూర్పు ముఖంగా ప్రయాణంచేసి ఐరోపా ఖండాన్ని విడచిపెట్టిన ఏడాదిలోగా భారతదేశాన్ని చేరుకున్నారు.

వారు ఒలమైన పెద్దనౌకాదళానికి నాయకత్వం వహించారు. భారతతీరాన్ని చేరుకుని అచట పోర్చుగీస్ వలసరాజ్యాన్ని స్థాపించారు. ఈ వలసను పోర్చుగీస్‌వారు సుమారు 4½ శతాబ్దాల పాటు పాలించారు.

ఈ నౌకాయానంనుండి తిరిగి రాగానే వారు తమపదవినుండి విరమించారు. కాని తర్వాత రాజు వారిని తిరిగి పనిలో చేర్చుకుని భారత వైస్రాయ్‌గా నియమించారు. 1524 లో వారు గోవాను తమ కార్యస్థానంగా ఏర్పాటు చేసుకున్నారు ఆ సంవత్సరమే వారు మరణించారు.

ముస్లిం న్యాయశాస్త్రం

శ్రీ బుఖారి

మానవుడు తన సహచరులలో కలసిమెలసి నివసిస్తూ, పరస్పరము సహాయము చేసుకుంటూ, సామూహిక జీవనముగడిపే జంతువు అని సాంఘిక శాస్త్రజ్ఞుల అభిప్రాయము. ఈ అభిప్రాయమును కల్గివున వారిలో ప్రతిసిద్ధ చరిత్రకారుడు, సాంఘిక శాస్త్రజ్ఞుడు అయిన శ్రీ ఇబన్ ఖాల్‌దన్ ప్రత్యేకించి గమనార్హులు.

సహచరులతో మానవుని సంబంధాలను క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకత అనాది కాలంలోనే ఉత్పన్నమైనది. మానవుని హక్కులను, విధులను నిర్ణయించటకు ఏకాభిప్రాయము కుదురని విషయాలను పరిష్కరించుటకు న్యాయశాస్త్రము తప్పని సరి అయింది. ప్రవక్త అవతరణకుముందు అరేబియాలో సంఘ జీవనము నైతిక ప్రవర్తనావళి బద్ధమై ఉండేది. ఈ నైతిక ప్రవర్తనావళిస్థానే ఖురాన్, ప్రవక్తయొక్క 'హదీత్'ల ఆధారంగా రూపొందించబడిన సమగ్ర న్యాయశాస్త్రము 'షరీయా' అనుల లోకి వచ్చింది. ఇస్లాం ధర్మశాస్త్రవేత్తలు, వేదాంతులు 'షరీయా'ను చక్కగా వివరీకరించారు. మానవుని హేతు వాదానికి ప్రశస్తమైన వ్యాసరాజముగా భావించబడినది. ముస్లిం ధర్మశాస్త్రము, న్యాయశాస్త్రము ప్రవంచంతోకల్లా మహాత్మ్యమైనవి ఎడ్మండ్ బర్క్ ప్రకటించి ఉన్నారు.

ఇస్లామిక్ న్యాయ శాస్త్రానికి మూల ధారము, మూల కారకులు దేవుడు. ప్రవక్త యొక్క 'హదీత్' ఖురాన్‌నుండి ముస్లిం ధర్మ శాస్త్రము పుట్టినది. ప్రవక్త దైవాజ్ఞ మతాన్ని తన సహచరులకు వివరించేవారు మాత్రమే. ఈ విధంగా చూస్తే మానవుని ప్రయోజనము కోసమే న్యాయ శాస్త్రము ప్రవంచింపబడినది. న్యాయశాస్త్రాన్ని ప్రవంచించిన వారు దేవుడే. ఆ న్యాయ శాస్త్రమే ఖురాన్. 'షరా' (ఇస్లామిక్ లా) ఖురాన్‌లో చాలాచోట్ల వస్తుంది. ఇహలోకంలో విడిచిపెట్టే స్త్రీ పురుషుల తీర్పిదిద్ది, అముష్మికానికి సన్నద్ధం చేయగలదో అదే 'షరా'. మానవుని హక్కులు, విధులకు సంబంధించిన చట్టమే అది. ప్రవక్త బ్రతికివున్న కాలంలో ఇస్లాం మతస్థులలో వచ్చే వివాదాంశాలను ఆయన మదీనాలో పరిష్కరించేవారు. ప్రవక్త మరణానంతరం, ఆయన స్థానే వచ్చిన 'కలీఫాలు' న్యాయశాస్త్ర పరిజ్ఞానం కల తమ అనుచరులలో సంప్రతించి, ఖురాన్ హదీత్, 'సున్నా'లను దృష్టిలో పెట్టుకొని వివాదాలను పరిష్కరించేవారు. వివాదాంశం పరిష్కారానికి సంబంధించిన పద్యపానము ఖురాన్‌లో లేకపోయినప్పుడు, 'కలీఫాలు' పరస్పరం సంప్రతించి నిర్ణయా లిచ్చేవారు.

ఇస్లాం ధర్మశాస్త్రానికి ఖురాన్, హదీతులు తరువాత పండితులు (ఉలేమాలు) ఏకాభిప్రాయము కూడా ఆధారమైనది. సమాజ ప్రతినిధులైన ఉలేమాలు ఏదేని ఒక సమస్యపై ఏకగ్రీవంగా చేసే నిర్ణయం సమాజానికి న్యాయసభ తీర్పు వంటి దయ్యేది. ఉలేమాం ఏకగ్రీవ నిర్ణయము 'ఇజ్మా' అని పిలువబడుతుంది. ఇస్లామ్ ధర్మ శాస్త్రానికి 'ఇజ్మా' కూడ ఒక ఆధారంగా అంగీకరించబడినది. ఖురాన్, హదీత్‌ల ద్వారా పవిత్ర మొనర్చ బడినది. ఈ 'ఇజ్మా' మొదట్లో ప్రవక్త అనుచరులకు మాత్రమే పరిమితమై ఉండేది. క్రమంగా ప్రవక్త అనుచరుల అనుచరుల అనుచరులకేసుల, విషయంలో ఏకాభిప్రాయ మివ్వడం జరుగుతూ వచ్చింది. కాలక్రమాన ఇస్లాం మత పరిజ్ఞానముకల ప్రతి ముస్లింకు వివాదాంశంపై తన అభిప్రాయాన్ని వెల్లడించడం హక్కు అయింది. అయితే ఇలాంటివారికి వేరే ఉద్దేశ్యాలు ఉండకూడదు. అకుంఠిత ధర్మనిష్ఠాపరులుగా ఉండాలి.

'ఇజ్మా' ఆచరణ యోగ్యము కాదని కొందరు ముస్లింల అభిప్రాయము. ఒక విషయంపై పండితుల ఏకాభిప్రాయము పొందడం కష్టమని వారి అభిప్రాయము. అయితే ఈ అభిప్రాయము ప్రజా స్వామ్యానికి కూడా వర్తిస్తుంది. దాని పరిణామంగా ప్రజాస్వామ్య ప్రియులు సమస్యలు పరిష్కరించడము లేదు కదా. 'ఇజ్మా' ను కొందరు ప్రవక్త కుటుంబ సభ్యులు మాత్రమే పరిమితము చేయవచ్చు. కాని, ఖురాన్ దృష్ట్యా అది నిలువదు.

ముస్లిం ధర్మ శాస్త్రానికి 4 వ ఆధారము ఖియాస్. అంటే సాదృశ్య భావము. ఇది కూడా 'ఇజ్మా' వంటిదే. ఎలాచెలరంటే పరిస్థితులు సారూప్యతను ఆధారంగా చేసుకొని ఒక విషయంలో పండితు లిచ్చే అభిప్రాయము 'ఖియాస్' అనబడుతున్నది. పరిస్థితులు సారూప్యతలున్న కేసులను నిర్ణయించే పద్ధతి ముస్లిం న్యాయ శాస్త్రాభివృద్ధానికి చాలా దోహదం చేసింది. సమాజాభివృద్ధిలోపాలు మిగిలి వివాదాలు వస్తాయి. ఈ వివాదాలు సంబంధించిన కేసులను 'ఖియాస్' ఆధారంగా గాకపోతే పరిష్కరించడముకన్నంగా ఉంటుంది. ఈ 'ఖియాస్' పద్ధతిని ప్రవక్త మహమ్మద్ నూరించి ఉన్నారు. 'ఖియాస్' ను వ్యతిరేకించిన ఉతేమాలు (పండితులు) కూడా ఖియాస్‌ను అదులు జరిపేందుకు సిరసావహించారు.

రెండవ శతాబ్దం ప్రారంభములో మదీనా, డమాస్కస్, బస్రా, కుఫాలలో విభిన్న దృక్పథాలు కల ధర్మ శాస్త్ర ప్రస్థానములు వెలువడినవి. సలామ్ ఇబ్ ముహమ్మద్, జయ్ వంటి పండితులు తమ చుట్టూ పేరు ప్రఖ్యాతులున్న వారిని చేర్చుకొని వారు కనుగొన్న ధర్మ శాస్త్ర విషయాలను సేకరించారు. ఇలా విభిన్న న్యాయ శాస్త్ర సిద్ధాంత వర్గాలలో నడకుంగా. ప్రధానంగా ఏర్పాటయినది ఇమామ్ ఆ బూహ నీఫా ప్రస్థానము ఒకటి. ముస్లిం న్యాయశాస్త్రాంశాల క్రోడీకరణలో శ్రీ హనీఫా కృషి ప్రశంసనీయము.

అబూ హనీఫా, ఇస్లామిక్ సాహిత్య, సారస్వతాలకు నిలయమైన 'కుఫా' లో జన్మించారు. ప్రవక్త అనుచరుడైనఅబ్దుల్లా బిన్ మసూద్ శిష్యుడు ఇబ్రహిం అల్ నాఖి ఈ నాఖి ఉపాధ్యాయుడే శ్రీ హనీఫా విన్నారు. కాని అనుల శిక్షణ పొందినది నాఖి శిష్యుడైన శ్రీ హమ్మద్‌బిన్ సులేమాన్ క్రింద. హమ్మద్ మరణానంతరము ఆయన కృషిని శ్రీ హనీఫా కొనసాగించారు.

సంఘానికి సంబంధించిన పలు రకాల సమస్యలను క్రమ బద్ధంగా క్రోడీకరించిన ప్రథముడు అబూ హనీఫా. ఆయన విద్యార్థుల సంఖ్య పెరిగింది. శ్రీ హనీఫా తన విద్యార్థులను మూడు వర్గాలుగా విభజించారు. మొదటి వర్గము 6 మంది పరిపూర్ణత నందిన పండితులు గలది. రెండవ వర్గములో ఎందుకోబడిన 40 మంది విద్యార్థు లుండేవారు. ఈ విద్యార్థులు కొంచెము ఇంచుమించు పండితులుగా ఉండేవారు. న్యాయశాస్త్ర సమస్యపై చర్చించే అర్హత కలిగి ఉండేవారు. మూడవ వర్గము విద్యార్థుల, పండితుల సర్వ

(9 వ పేజీ చూడుడు)

ప్రిన్సిపాల్ శ్రీ బుఖారీ న్యూకాలేజీలో "ఇస్లాం" మతంపై చేసిన ప్రవచనాలలో ఇది మూడవది. —సం.]



[1] నరుడా? వానరుడా?

తొమ్మిదవ శతాబ్దంలో ఐస్‌లాండ్‌లోని హ్లిడా రెండిలో గున్నార్ అనే పేరుమోసిన సముద్రపు దొంగ ఉండేవాడు. అరడు కవచం, శిరస్త్రాణం మొదలైనవన్నీ ధరించి, తా నెంత పొడవు ఉన్నాడో—6 అడుగుల 2 అంగుళాలు—అంత ఎత్తు ఎగురగలిగే వాడు. ఇలా ముందుకే గాక వెనక్కు కూడా ఎగుర గలిగేవాడు.

[2] విజయద్వారం:

తన్నుపై తాము సాధించిన విజయానికి చిహ్నంగా 1906 లో జపాన్‌వారు టోక్యో నగరంలో కేవలం దేవదారుతనెంతో ఒక పెద్ద ద్వారం నిర్మించారు. దేవదారు తనె అమరత్వానికి చిహ్నమని జపానువారి విశ్వాసం.

[3] పదిడాలర్లు బహుమతి:

తనవద్ద పని నేర్చుకుంటున్న ఒక కుర్రవాడు పారిపోయాడని, అతణ్ణి అప్పగించినవారికి పది డాలర్లు బహుమతి ఇస్తానని ఉత్తర కరోలినా రాష్ట్రంలోని (అమెరికా) రాలీ అనే ఊళ్లో ఒక దర్జీవాడు 1824 లో ఒక ప్రకటన చేశాడు. ఆ కుర్రవాడే 41 సంవత్సరాల అనంతరం అమెరికా అధ్యక్షుడైన ఆండ్రూ జాన్సన్.

[4] ఎప్పుడూ పచ్చగా ఉండేబాట:

ఇంగ్లాండులో వింటర్‌బోర్న్—క్లారెన్‌డన్‌ల మధ్య ఉన్న బాటమీద సంవత్సరాల తరబడి వస్త్రాలయందూ పచ్చని పచ్చిక ఉంటుంది. శీతాకాలంలో ఆ పరిసరప్రాంతమంతా మంచుతో కప్పబడిపోయినా, ఈ బాట ఇలాగే ఉంటుంది.

[5] పెద్దపులి చేపలపేట:

పెద్దపులి ఏటికి వెళ్లి చేపలను వేటాడటం విచిత్రంగా ఉంటుంది. అది పిల్లిలా ఒడ్డున కూర్చుని తోకను మాత్రమే నీటిలో ఉంచుతుంది.. చేప వచ్చి దాన్ని కరిచి కరవగానే పెద్దపులి గభాలున తోకను పైకి లాక్కుని విసిరివేస్తుంది. ఆ ఊపులో చేప వచ్చి ఒడ్డున పడుతుంది.

[6] పెళ్లి కూతురు దురవస్థ:

జర్మనీలోని హెస్సెన్ జిల్లా స్క్వాన్‌లో పెళ్లికూతురు [illegible] గౌను ఒకదానిమీద ఒకటిగా 12 ధరిస్తుంది.

ట్రేడ్ మార్కు ప్రకటన

(స్థాపితము: 1923)

HAJEE MAHAMMAD MUSTAFA & SONS MAIN ROAD, DINDIGUL

మద్రాస్ హైకోర్టు ఒరిజినల్ సైడ్ అపీల్

O.S. Appeal No. 41 of 1963 లో మెస్సర్స్ T. S. M. రత్నం అండ్ బ్రదర్స్, నారాయణ నాయకన్ రోడ్డు, నెం. 1, ఏడవ వీధి, పెరంబూరు, మద్రాసు-21, వారిపై చంద్ర విలాస్ తుందు పొగాకుకు సరిగా రంజిత విలాస్ తుందు పొగాకును వాడే మాదిరి డిజైను, కలర్, లేబుల్ మార్కు, పేకెట్లు, పెట్టాలు తయారుచేసి, నకలు పొగాకును ఎగుమతిదారులకు మార్కెట్టులకు పంపుచున్నారని దావా వేయబడినది. పై దావా విచారణకు వచ్చినప్పుడు రంజిత విలాస్ తుందు పొగాకు పొగాకు నకలును చంద్ర విలాస్ తుందు పొగాకునకు సరిగా వ్యాపారం చేయుచున్నారు. కనుక సరి పోల్చుటను, పెట్టాలను ఉపయోగించరాదనియు, పై తెలిపిన తేదీలో మద్రాసు హైకోర్టుచే తేదీ 6—8—63 న నిషేధ ఉత్తరువులు యివ్వబడినవి. పై ఉత్తరువులను అతిక్రమించి పై ప్రతివాది T. S. M. రత్నం అండ్ బ్రదర్స్ వారి వర్తకమందు గాని, యరరుమర్తమందు గాని, వారి ఏజెంట్లవద్దనుండి గాని పై నకలి రంజిత విలాస్ తుందు పొగాకు పాకెట్టు, పెట్టాలు, లేక చంద్ర విలాస్ తుందు పొగాకుకు సరి నకలును కాని వ్యాపారం చేయు వారు క్రిమినల్ చర్యలు చేసినవారగుదురనీ, అందువైన నష్టపరిహారమునకు బద్ధులగుదురని యిందువలన హెచ్చరిక చేయబడినది.

మీ. క. హాజీ మహమ్మద్ ముస్తఫా రవుధర్ అండ్ బ్రదర్స్.

చంద్ర విలాస్ వాసన పొగాకు & తుందు పొగాకు తయారుచేయువారు

మెయిన్ రోడ్, దిండిగల్.

బ్రాంచి: నెం. 29, బందర్ వీధి, మద్రాసు-1.

ఓరియంట్ ఆల్‌పర్వస్ పంకా

ఫ్యాన్ మీద ఓరియంట్ పంకావారి, సీలింగ్ పంకాలాగ గోడకు బ్రాకెట్ పంకావారి లేక పీఠ్ పర్యాయ్ లేదులా వాడుకోవచ్చును.

ధర రూ. 77/- ఎక్కువలు మంచం పైనక పన్నులు అదనం

ఓరియంట్

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా-11

డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్సు, నెం. 26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు-1. ఫోన్: 23615 & 23444. తంతి: ORDIST; హిందూస్థాన్ టీడ్సు లిమిటెడ్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-9. ఫోన్: 70272. తంతి: DEALHIND.

ACOSTO

అకాస్టో శబ్దవ్యాప్తి క్రమంగా చేసే అట్ట

* రేలైనది. చ. అ. కి పౌను మాత్రమే.
* నిప్పు అంటుకొనదు. మద్రాసు ఫైర్ సర్వీసెస్ డైరెక్టరుచే సర్టిఫికేటు గలదు.
* స్వాభావికమైన రలపరంగు గలది—ప్రతి అలంకరణకు తగినట్లుండును.
* శబ్దగుణములకు నష్టంలేకుండా రంగులు వేయవచ్చును.

పెద్ద గోడలకు అందగా వేయుటకు, శబ్దవ్యాప్తి క్రమంగా చేయుటలోను, మిక్కిలి అనుకూలమైనదని ప్రఖ్యాతి కాంచినది. ఇండియాలోని ప్రముఖ థియేటర్లలోను, పోస్టుఆఫీసులను వాడబడు మన్నికని, భారాలార్థ అనుకూలము తీర్చుటకు అందరికీ తెలిసిన అకాస్టో . . . మీపిత గిన అట్ట

డిస్ట్రిబ్యూటర్లు:

సుందర్ దాస్ ట్రేడింగ్ & మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, ఖిద్జీ మాన్షన్స్, 150-ఏ, హాల్ రోడ్, మద్రాసు-2 ఫోన్: 84070.

గ్రంథసమీక్ష

బాటసారి

నవ్య కావ్యము. రచయిత: శ్రీ అజ్జాడా నిశట్ట నారాయణదాసు. ప్రకాశకులు: సూర్యనారాయణరావు, పండిత నారాయణదాస్ హౌస్, విజయనగరము—2. వెల: ఒక రూపాయి. *

ఈ కావ్యం 20 వ శతాబ్ది ప్రారంభంలో ముద్రితమయిన కావ్యము. దీని ఆంగ్ల పీఠికలో శ్రీ నారాయణదాసుగా రిది చాల కాలంక్రితం కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్ర ప్రముఖులు అయిన శ్రీ హరిసర్వోత్తమరావు ఆనంద చార్యులుగారికి అంకితం నిస్తున్నట్టు పేర్కొనుచున్నారు. ఈ పీఠిక 1933 లో వ్రాసినది. కాని, అప్పటికే శ్రీ ఆనందాచార్యులు గారు దివంగతులయినారు. ఇందువేత ఈ కావ్యం అంతముముందే వెలువడినట్టు తీహించుకొనవలసి ఉన్నది. దీని కింకొక కారణం కూడా ఉన్నది. బాటసారి నారాయణదాసు గారు ఇంచుమించుగా 24 వ నాట రచించిన ఖండ కావ్యము.

ఇది చాలా అపూర్వమయిన ఖండకృతి. దీనిలో శ్రీ దాసుగారు సాంప్రదాయికమయిన ప్రబంధ లక్షణాదులేవి పాటించలేదు. ఇంతేకాదు. ఇంచుమించుగా అర్థశతాబ్దికి ముందు వెలువడిన ఈ కావ్యంలో కొత్త పోకడ మేలి కలయిక గోచరిస్తున్నది.

ఈ చిన్న కావ్యంలో గాథ చాలా అపూర్వమయింది. ఒక బాటసారి భార్య పుత్రులతో కలసి నీడమీద ప్రయాణం చేస్తూంటాడు. గాలి తాకిడికిల్ల ఆ ఓడ ఒక కొండలో ఢీకొని భగ్నమయినది. దానితో బాటసారికి భార్య పుత్రులతో వియోగం కలిగింది. ఏడాగో లాగ ప్రాణాలతో బయటపడి కొండనుగుట గుట్టలమ్మటపడి ఒక మహానీలు భవనం చేరుకొంటాడు. అక్కడ ఉన్న ఒక రాజతనికి అన్న వస్త్రాలిచ్చి ఆదరిస్తాడు. ఆపైన ఆ రాజు ఆతనిని వెంట బెట్టుకొనివెళ్లి ఒక ఓడ రేవులో స్వర్ణం మీద లక్షరాలు చెక్కిన ఓరా ఫలకం చూపిస్తాడు. దానివల్ల బాటసారికి తన పత్నీ పుత్రుల క్షేమ వార్త తెలుస్తుంది. ఆ తరువాత ఆ రాజు తన అన్న కుమారునితోటాటు ఆ బాటసారిని వేరొక పట్టణానికి పంపిస్తాడు. అక్కడ ఆతనికి భార్యా పుత్రులు కనిపిస్తారు. అన్న కుమారునికి కూడా వలచిన సుందరి లభిస్తుంది. ఆ తరవాత ఆ బాటసారి భార్యా పుత్రులతోను, నూతన రాజ కుమార దంపతులతోను కలిసి ఆ రాజు రాజధానికి, మరలివచ్చి ఆయన ఆశ్రయంలో సుఖంగా కాలక్షేపం చేస్తూంటాడు. దానితో కావ్యం ముగిసి పోతుంది.

ఈ కావ్యం చదువుతూంటే దీనిలో ఏదో నిగూఢమయిన అంతరార్థ ముస్నట్టు ఎక్కడ స్ఫురించదు. కావ్యం ఏదో ఒక విచిత్రమయిన కథలాగ సాగిపోతుంది.

శ్రీ దాసుగారే దీనికొక నిగూఢార్థం ప్రత్యేక పీఠికలో పొందుపరిచారు. బాటసారి జీవుడు. భార్యాపుత్రులు విద్యా వివేకాలు. మహా సముద్రం సంసారము. ఆ పట్టణం రాజు రాణి జ్ఞాన వైరాగ్యాలు. బాటసారికి తిరిగి సతీ పుత్రులతో సమాగమానికి కైవల్య ప్రాప్తి.

శ్రీ దాసుగారి ఖండ కావ్య రచనలో ఒక వైచిత్రి గోచరిస్తుంది. కావ్యం చదువుతూ ఉంటే ఏంతో లోతుగా ఆలోచిస్తే కాని దీనిలో ఎక్కడ ఏదో నిగూఢమయిన అర్థ ముస్నట్టు స్ఫురించదు. సామాన్య గాథలాగే సాగిపోతుంది. శ్రీ దాసుగారికి పీఠిక వరకే తిండనప్పుడే దీనిలో ఎన్నెన్నో విశేషార్థాలు గోచరిస్తాయి.

కేవలం కవిత్వ దృష్టిలో పరిశీలించినా ఇది ఎంతయినా ఎన్నదగిన ఖండకృతి. శ్రీ దాసుగారి ఖండ కావ్యంలో అంతట ఎక్కువగా అచ్చ తెనుగు పదాలే వాడుకున్నారు. చాలా వరకు అచ్చ తెనుగు పదాలు విన సొంపుగా ఉండవు. కాని బాటసారి తేట తెనుగు శైలి, ప్రకృతి వర్ణనము మొదలయినవి చాలా మనోజ్ఞంగా సాగిపోతాయి.

'తొలి తెల్లకొండవలెనున్న మొగిళులు
గొప్పలై నీలి రంగుల దనర్చె.
దూది పింజెలలాగు దొడ్డ మబ్బులనేకి,
కరువలి పరువులగా నొసర్చె.
వెండి చబుకు ద్రిప్పివేసిన యట్టుల
మెరుముతోడుత పెద్ద యురుము పుట్టె.
నేం గమ్మని తాని నెగిడించు చందంద
వలుదలై కెక్కచిన్కులు మొదలిడె.
మింటికీ నంతటికీ దరుచు మీర వాన
యుడుగుటను తీగెల బిగించి యూరవ పడి
పిణి వాయించు నెరజాణ గాన మాడ్కి
నందముల గుప్పి గాలి పాడుగ దాడగా'

ఇటువంటి పద్యాలే చిన్న కావ్యంలో నంచి ఎన్నయినా ఉదాహరించవచ్చును.

శ్రీ దాసుగా రీ కావ్యనికి వ్రాసిన ఆంగ్ల పీఠికలో ఆ కాలంలో వాడుకలో ఉన్న కృతకమయిన అలంకారిక శైలి విడిచి పెట్టి తా మీ కొత్త పద్ధతి అనుసరిస్తున్నానని వ్రాశారు. అంతేకాదు. ఆయన అన్ని విధాల పూర కృత్యులయినారు.

అధునిక కవితా పరిణతిలో కట్టుబంచి వారి ముసలమ్మ మరణము, బాటసారి మొదలయిన కొన్ని ఖండ కృతులు ముఖ్యంగా పేర్కొనవలసి ఉన్నది.

నారాయణదాస అముద్రిత గ్రంథ ప్రచరణ సంఘం వా రిటువంటి నుంచి కావ్యం తిరిగి ప్రచురించినందు కెంతయినా అభినందనీయులు.

అయితే ఈ కావ్యం రచించిన సరియైన సరికాలము, ప్రథమ ప్రచురణ కాలము మొదలయిన వివరాలతోటాటు దానుగారి సంగ్రహ జీవిత చరిత్ర పీఠికలో ఇచ్చియుంటే సారస్వత పరిశోధకుల కెంతయినా ఉపయోగ పడిడుండును. మున్ముందయినా సంపాదకు లిటువంటి విషయాలలో తగినంత జాగరూకత వహించగలరని ఆశిస్తున్నాను.

* మరిక: నారాయణదాస్ గ్రంథాలన్నిటికి పై చిరునామాకే వ్రాయాలి.

—శాస్త్రి.

శివనిపల్లి నల్లచిరుత

ఆంగ్లమూలం: శ్రీ కెన్నెత్ ఆండర్సన్. అనువాదం: శ్రీ ఎన్. సి. వెంకటేశ్వర్లు. ప్రకాశకులు: దక్షిణ భాషా పుస్తక సంస్థ సహకారంతో సాహితీ కేంద్రం, తెనాలి. వెల: రు. 2.

శ్రీ కెన్నెత్ ఆండర్సన్ ఆంగ్లంలో రచించిన "ది బ్లాక్ పాంథర్ ఆఫ్ శివనిపల్లి" అనే గ్రంథంలోని మొదటి నాలుగు ప్రకరణాలకు ఇది తెలుగు అనువాదం.

వన్యమృగాల అలవాట్లను, వాటిని వేటాడే పద్ధతులను తెల్పే ప్రామాణికమైన పుస్తకాలు తెలుగులో అంతగా లేవంటే అతిశయోక్తి కాదు. ఈ పుస్తకం ద్వారా ఆ లోటును కొంతవరకూ తీర్చవచ్చునని ప్రకాశకులు ఆశించారని భావించవచ్చు. శ్రీ ఆండర్సన్ అరితేరిన వేటకాడు. మొదటి మూడు ప్రకరణాలలో ఆయన పులుల, చిరుతపులుల స్వభావాలలో కల తారతమ్యాలు, వాటి అలవాట్లు, అవి నరమాంస భక్షణకు అలవాటు పడటానికి దారితీసే కారణాలు వివరించటంతో పాటు, మగడి ప్రాంతంలోనూ, శివనిపల్లి ప్రాంతంలోనూ తాము వధించిన రెండు చిరుతల ఉదంతాలను కూడా తెల్పారు. నాలుగైదు ప్రకరణాలలో విష సర్పాలను గూర్చి, తదితర అడవి జంతువులను గూర్చి వ్రాశారు. నరమాంసం రుచి మరిగిన పులులు, చిరుతలు ఎంత ప్రమాదకరమైనవో, వాటిని వేటాడటానికి ఎంత నేర్పు, జాగ్రత్త అవసరమో రచయిత పేర్కొన్న రెండు ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి.

విషయం ఆసక్తి కలిగించేదే అయినప్పటికీ, అనువాదం కొన్నిచోట్ల పరి పక్వంగా ఉండటంవల్ల ఉత్కంఠత దెబ్బ తిన్నదని చెప్పవలసి వస్తోంది. "చిరుతపులిని సహజముగా వేటాడుట చాలా కష్టతరమైనదువంటి, మరియు భయంకరమైన వివరములలో నొకటి (3 వ పుట). పిడ్డైనా విజయచిహ్నముగా బహుమతి పొందిన పులి తోలును, ఏ గడకో, లేక అతిథులు వచ్చు గదియందో అలంకరించుకొనుటకన్న, నైపుణ్యముగా తీసిన చక్కని ఫోటో ఎన్నియో రెట్లు శ్లాఘించదగిన గొప్ప విశేష కార్యము (26 వ పుట) తూర్పు దేశస్థులలోనున్న వింత యుదాసీనత వలన ఈ విషయమును గూర్చి ఎవరునూ బాధపడుటగాని ఆలోచించుటగాని చేయలేదు. (50 వ పుట) నేను అతను భయపడునని తలచిన, నేను అతనినిఁపార్థముచేసుకొనుచున్నే (113 వ పుట) ద్వేషమైన హామీపుట వరిసరములలో నుండెనని తెలుసుకుని, అది జుననుండి అతనుట మొదలిడగనె, అది అప్పుడు ఎదుర్కొనుటకు ఆయత్తమగుచున్నదని అభిప్రాయపడితిని (141 వ పుట) వంటి వాక్యాలు ఇందుకు మచ్చుతునకలు. భయాంటి వాక్యాలు పుస్తకంనిండా కొల్లలుగా ఉన్నాయి. అనువాదం మరికొంత స్వేచ్ఛగా ఉండవలసిందని సూచించటం మినహా, వీటిని గూర్చి ప్రత్యేకించి వ్యాఖ్యానించవలసిన పనిలేదు. ముద్రణ, గెటప్ మొత్తంమీద సంతృప్తికరంగానే ఉన్నాయి.

* * *

నేరాలు-నిరోధం; పరిశోధన

(మూలం: శ్రీ ఎన్. కృష్ణస్వామి. అనువాదం: శ్రీ బద్దెపూడి రాధాకృష్ణమూర్తి. ప్రకాశకులు: దక్షిణ భారత పుస్తక సంస్థ సహకారంతో శివాజీ ప్రెస్, సికింద్రాబాదు, వెల: రు. 1—25.)

నేర పరిశోధన నానాటికీ జటిలమైన సమస్యగా పరిణమిస్తోంది. ఈనాడు నేరస్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవటమేకాక, జరుగుతున్న నేరాలు కూడా చిత్రాతిచిత్రంగా ఉంటున్నాయి. ముక్కుపచ్చలారని పిల్లలు, స్త్రీలు సైతం నేరస్థులుగా తయారవటం నిజంగా విచారకరమైన సంగతి. ఇందుకు ఆర్థిక, సాంఘిక పరిస్థితులే ప్రధాన కారణమైనప్పటికీ, ప్రయాణ సదుపాయాలు వార్తా ప్రసార సౌకర్యాలు అభివృద్ధి చెందటం కూడా కొంతవరకూ కారణమని చెప్పక తప్పదు. ఈ పరిస్థితులలో పోలీసులు ఎంతో చాకచక్యం, నేర్పు, చురుకుదనం ప్రదర్శించి పని చెయ్యకపోతే నేర పరిశోధన, నిరోధం, అసాధ్యమై పోతాయి.

శ్రీ కృష్ణస్వామి మద్రాసు రాష్ట్రంలో ఉన్నత పోలీసు శాఖాధికారిగా నేర పరిశోధనలో విశేషానుభవం సంపాదించినవారు. తమ దీర్ఘ కాల అనుభవాన్ని పురస్కరించుకొని వారు ఈ చిన్న పుస్తకం వ్రాశారు. నేరస్థుల అలవాట్లు, వారు వేసే చిత్ర విచిత్రమైన వేషాలు తెల్పి, నేర పరిశోధనలో శాస్త్ర విజ్ఞానాన్ని, వివిధ వార్తా ప్రసార సదుపాయాలను కుక్కలను పోలీసులు ఎలా వినియోగించుకుంటున్నారో వారు వివరించారు. శ్రీ రాధాకృష్ణమూర్తి అనువాదం సాఫీగా, హాయిగా ఉంది. పుస్తకంలో కొన్ని ఆకర్షణీయమైన బొమ్మలు కూడా ఉన్నాయి. ముద్రణ, బైండింగ్ అందంగా ఉన్నాయి. అక్షర పరిశోధక సౌకర్యంలో అభిరుచి ఉన్నవారేకాక, ప్రతివారు తప్పక చదువతగిన పుస్తకం.

—ఎస్. వి. ఆర్.

* * *

శ్రీ తిరుపతి వేంకటకవుల జీవిత చరిత్రము

(రచయిత్రి: శ్రీ ఈరంకి బాలాత్రిపుర సుందరమ్మ, 53 పుటలు, వెల: రూ 1, ప్రతులకు: రచయిత్రి, బుర్రింకం కడియం పోస్టు, తూ. గో. జిల్లా.)

తెనుగునాట ఇంటింటా తెలిసిందే తిరుపతి వేంకటకవుల పేరు. వారిరువ్వ ప్రతిభ్యుల మని సగర్వంగా చెప్పుకుని ఉన్నత పదవు లలంకరించిన మహామహులున్నారు. వారి శతావధానాలు విన్నవారున్నారు. వారి గ్రంథాలు చదవి ఆనందించిన వారున్నారు.

అయితే— తిరుపతి వేంకట కవుల కవిత ఎంత రసవంతమో, వారి జీవిత చరిత్ర కూడా అంత రసవంతమె నదని తెలిసిన వారు కొద్దిమంది. ఈ లోపం తీర్చి ఆ ఈ పురుషులను విశాలాంధ్రకు మరింత చేరువ చేదామని శ్రీ సుందరమ్మగారు ఈ బుర్రకథను రచించారు. సందర్భోచితంగా ఆ కవిరాజులు ఆశువుగా చెప్పినవి, గ్రంథస్థమయినవి కొన్నికొన్ని పద్యాలు మధ్య మధ్య పొదగటం వల్ల ఈ బుర్రకథకు మరింత సొంపు చేకూరింది. ఈ కథ చదివినా విన్నా పూర్వపు మధుర స్మృతులెన్నో మనసులో మెదులుతాయి.

మద్రాసు విజయవాడ్డెన్సులో మద్రాసు ఫిలిప్పీన్సు సంఘంవారు గవర్నర్ శ్రీ పేఠీ అధ్యక్షతను జరిగినసభలో శ్రీమతి భానుమతి 1962 లో ఉత్తమ తమిళనటిగా ఎన్నికై బహుమతి స్వీకరించారు.

వారఫలాలు

1963 సెప్టెంబరు 22 వ తేదీ మొదలు 28 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి, శుక్రులూ 23 మధ్యాహ్నం 3 గం. 29 ని. ం వరకు వక్ర బుధుడూ (కన్య) తరువాత బుధుడు (సింహం) కుజుడు (తుల), వక్ర గురువు (మీనం), వక్ర శని (మకరం), చంద్రుడు (తుల, వృశ్చికం, ధనుస్సు, మకరాల్లో.)

గ్రహరాశ్యంతర యోగములు

22 రవి—శుక్ర (కాంత్యంశ సామ్యం) 24 బుధ, కుజ (కేంద్రార్థం), 25 కుజ, శుక్ర (ద్విర్ద్వాదశం) 26 శుక్రోదయం.

వ్యాపారభవిష్యం

వాయిదా వ్యాపారములలో ముఖ్య గ్రహవేధలు అస్థిరంగా ధరలను ఉంచుతవి. ప్రత్తి మార్చి వాయిదా 25 వరకూ ఖరు వైపులా తిరుగుతూ, 26 నుండి స్థైతి చూస్తుంది. వెండి, బంగారాలలో 25, నుండి తేజీ లక్షణాలు అగుపడుతవి. నూనెలూ నూనె గింజలూ కొంత తగ్గుముఖంలోనే ఉంటవి. ఆహార విత్తనములు మందంలో ఉంటవి.

వ్రతదినములు

25 సరస్వతీ పూజ. దేవీ త్రిరాత్ర వ్రతం. 26. మహాష్టమీ—ఈ దినము సమస్తవ్యవహారములలో దుర్గ (శక్తి) పూజ చేయువారు చిరకాలము ఐశ్వర్యములు కలిగి సుఖింతురు.

తారాబలం-జన్మఫలం

1963 సెప్టెంబరు 22 వ తేదీ ఆదివారం. శ్రీ అష్టమి శుక్ల చవితి. ఉ. 9—50 ని. వరకు. విశాఖపూర్వా. ఈనా దుర్భవించిన శిశువు విద్యా బుద్ధులలో మేటియై మనోరంజకుడగును, సంఘజీవి అవుతాడు. స్త్రీ శిశువు వలికి దగిన పత్నియవుతుంది. ఉన్నత స్థాయికి చెందిన డాక్టర్లూ, లాయర్లూ, ఇంజినీర్లూ ఈ కోవకు చెందినవారు.

23 వ తేదీ. సోమవారం. పంచమి. మధ్యాహ్నం 12 గం. 23 ని. లు. విశాఖ ఉద. 6 గం. 35 ని. ల వరకు. ఈరోజు 10 మొదలు 12 గంటలలోపుగా పుట్టినవారు క్రూర స్వభావం కలవారు. మాటలలో సంఘాన్ని సృష్టించగల ప్రజ్ఞానిధులు. ఆవేశం—పశ్చాత్తాపం, అనే రెండు స్వభావాలకూ లోనవుతూ ఉంటారు. అన్ని సుఖ సౌఖ్యాలనూ వర్జించిన లోపకారులు ఈనా దుర్భవించవచ్చు.

24 వ తేదీ. మంగళవారం. షష్ఠి. మధ్యాహ్నం 2 గం. 54 ని. లు అనూరాధ. ఉదయం 9 గం. 39 ని. లు వరకు. ఈనాడు 10—12 గంటల మధ్య పుట్టిన స్త్రీ శిశువు బలవంతులైన పుత్రులకు తల్లి అవుతుంది. అందం ఆకర్షణ అన్నీ వున్నా పెట్టినట్టంట అధికారం చలాయించడమనే స్వభావంవల్ల స్వంత బిడ్డలకు కూడా దూరం అవుతుంది. పురుషులు యుక్తి, సామర్థ్యం కలవారు అవుతారు.

25 వ తేదీ. బుధవారం. సప్తమి. సాయం. 5 గం. 10 ని. లు. జ్యేష్ఠ మధ్యాహ్నం 12 గం. 30 ని. లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డ రాజ్యాంగంలో ముఖ్యస్థానం ఆక్రమించ కలుగుతాడు. ప్రథమంలో సామాన్య కుటుంబంలో ఉన్నాబలానారోగ్యాలు తప్పుకొని స్వశక్తితో వృద్ధికి వస్తాడు. మధ్యాహ్నం పుట్టిన స్త్రీ శిశువు అత్తగారికి ముద్దు ముచ్చటలు కలిగించే కోడ లౌతుంది. భర్త రాజ్యాంగంలో ఉద్యోగి.

26 వ తేదీ. గురువారం. అష్టమి. సా. 6 గం. 58 ని. లు మూల మధ్యాహ్నం 2 గం. 46 ని. లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డకు యాత్రంనా, దేశం చూడడం అన్నా అత్యంత ప్రీతి. ఏకాంతంగా కూర్చుని తన అనుభవాలను దేశంలో వెదజల్లడానికి తగిన సొరత్వాన్ని కూడా సంతరిస్తారు. మధ్యాహ్నం 10—11 నడ్డల మధ్య పుట్టినవారు ప్రజాదరణను పొందుదురు.

27 వ తేదీ. శుక్రవారం. నవమి. రాత్రి 8 గం. 4 ని. లు. పూ. షాఢ సాయం. 4 గం 44 ని. లు వరకు. గుండ్రని ముఖం, చక్కని పెదవులూ నిగనిగలాడే శరీరపు రంగు కలిగి ప్రేమ—కీర్తి—సూటిగా మాట్లాడే సత్స్వభావం కలిగి ఉంటారు. కాని వీరిలో వీరు తక్కువ. అంతేకాదు. ఇతరులలో లోపాలనే ఎక్కువగా గమనిస్తూ ఉంటారు.

28 వ తేదీ. శనివారం. దశమి. రాత్రి 8 గం. 21 ని. లు ఉ. షాఢ. సాయం. 5 గం. 45 ని. లు వరకు. పొడుగు పాట్టి కాకుండ సామాన్యమైన ఎత్తుకలిగి ఉంటారు. వలువటి చెక్కిళ్ళూ, అందమైన పెదవులూ పృథు స్వభావం కలిగి, తల్లి దండ్రులకూ, భగుగు పొరుగుకూ ఆనందాన్ని కలిగించెదరు. వీరికి అనుకొన్నది అయిరితవలె. పెద్దవారై నీతి, నిజాయితీ కలిగి నాయకులలో ప్రముఖులౌతారు.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈవారంలో రవి 23 మధ్యాహ్నం వరకు బుధుడూ అనుకూలురు. ముఖ్య గ్రహ చలనం శ్రమాధిక్యతనే చూపుతుంది. శారీరకంగా మానసికంగా తాపం హెచ్చుగా ఉంటుంది. శ్రమలో, ఉద్యోగ వృత్తులు జరుపుతారు. వ్యవహార తొందరలు మరికొంత తీవ్రంగా మారవచ్చు. కండ్లు మంటలుగా ఉండడం దూరంలోవున్న ఆప్తులను గురించిన ఆందోళన కలుగుతుంది. 23, 24, 25 మధ్యాహ్నం వరకు ఆర్థిక కుటుంబ తొందరలూ, తర్వాత సాయంత్రంవరకు బద్ధకం ఎక్కువగా ఉండవచ్చు. 28 శుభవార్త, ఉత్సాహం.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులూ 23 సాయంత్రం నుండి బుధుడూ అనుకూలురు. ముఖ్య గ్రహ చలనం మాస గ్రహములూ, శుభాధిక్యతను చూపుతవి. ఉద్యోగ వృత్తుల్లో ఉత్సాహం, ప్రోత్సాహం కలుగుతుంది. కోర్టు, కచేరీ వ్యవహార విషయాలు అదుపులో ఉంటవి. ప్రతికక్షులపై రాజీ మార్గాలు కుదురుతవి. వ్యాపారంలో పెట్టుబడులవల్ల ప్రథమంలో సందేహాలు ఏర్పడినా చివరకు ప్రోత్సాహకరంగా ఉంటవి. నూతన యత్నానికి—ప్రయాణం, పెట్టుబడులూ 22 ఉత్తమమైనది. 23, 24 అనుకూలమైనవి.

మిథునం (మృగశిర, 3 4, పాదాలు ఆరుద్ర, పునర్వసు, 1,2,3, పాదాలు) (శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడూ 23 మధ్యాహ్నం వరకు, బుధుడూ అనుకూలురు. ముఖ్య గ్రహ చలనం శ్రమాధిక్యతనే చూపుతుంది. భార్యా బిడ్డలలో వివాదములూ, బంధువులలో మనస్పర్థలూ, శుభ కార్యములకు ఆటంకము, ఉద్యోగమున చిక్కులూ మొదలైనవి ఏర్పడుదు. స్థాన చలనమునకై ప్రయత్నాలు జరుపుతారు. 25 మధ్యాహ్నం వరకూ పరిస్థితులు కొంత సుముఖంగా ఉంటవి. వారాంతంలో అత్యంత జాగ్రత్త అవసరం.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో రవి, గురు, శుక్రులు అనుకూలురు. గురు శుభ వీక్షణం కొంత రక్షణను కలిపించినా పరిస్థితులు విశ్రాంతి నివ్వవు. దూరపు కొండలు నునుపు అనేది అర్థం చేసుకోలేకపోతారు. అక్కర కుపయోగించని ప్రయత్నాలు జరుపుతారు. ధైర్యాన గ్రహాంతవల్ల మిత్రుల సహాయంతో అతి ఇబ్బందులలో నుండి బయటపడ కలుగుతారు. 25, 26, 27 ల్లో చేయు ప్రయత్నాలు సముఖంగా ఉంటవి.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో కుజ, శని, శుక్రులు అనుకూలురు. మాసాధిపతుల శుభ స్థితి మరికొంత సహాయాన్ని చూపుతుంది. వ్యవహార రంగంలో అల్పుల ప్రవేశంవల్ల రాజీ కానున్న తగాదాలు ఆఖరు క్షణంలో ఆగుతవి. జ్ఞాతి సంబంధమైన వ్యవహారాలు మరికొంత జటిలం అవుతవి. ఉద్యోగ వృత్తుల్లో శ్రద్ధ చూపుతారు. ఈ రాశి వ్యాపారస్తులు ప్రస్తుతం పెట్టుబడులు మానడం మంచిది. అన్ని ప్రయత్నాలకూ 28 అనుకూలమైనది.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈవారంలో గురు, శుక్రులు అనుకూలురు. శనిరాశి వారిలో చాలమందికి ప్రయాణ తొందరలు ఎక్కువగా ఉంటవి. వాతావరణ పరిస్థితులు ఆరోగ్యాన్ని సరిగా ఉంచవు. అల్పులతో చికాకు కలుగుతుంది కుటుంబంలో తండ్రికి ఆరోగ్యం సరిగా ఉండదు. ఆర్థిక స్థితి కొంత మెరుగుగా ఉన్నా, మానసికంగా, శారీరకంగా విశ్రాంతి ఉండదు. 23, 24, 25 మధ్యాహ్నం వరకూ చేయు ప్రయత్నాలు కొంత సుగుణంగా ఉంటవి.

తుల (చిత్త 3,4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3, పాదాలు)

ఈవారంలో శుక్రుడూ 23 సాయంత్రం నుండి బుధుడూ అనుకూలుడు. మాస గ్రహసంచారాంతర్గత మీకు కొంత రక్షణ నిస్తుంది. భోగభాగ్యాలకూ— శుభ పుణ్యాలకు ప్రాముఖ్యం ఇస్తారు. బంధువులు రావడం పేరుతో ఖర్చులు వృథాగా జరువవలసి వస్తుంది. రాహుకేతు ప్రయాణాలు, పెట్టుబడులూ ఎక్కువగా చేస్తారు. సంఘ పరిస్థితులు విశ్రాంతి నీయవు. 25 మధ్యాహ్నం 26, 27 ల్లో చేయు ప్రయత్నాలు నిర్విఘ్నంగా సమాప్తం అవుతవి. 28 అంగట్టు, ఆరోగ్య భంగం.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో రవి, బుధ, గురు, శుక్ర, శనులు అనుకూలురు. అన్ని విధుల యోగకాలం. స్వరాజ్యాధిపతి చలనం మిత్రరూపం. లోనూ, బంధువుల రూపంలోనూ కొన్ని ఆటంకాలను కలిగించవచ్చు. వ్యాపార వృత్తుల్లో ఉత్సాహం, పెట్టుబడుల రక్షణార్థ ఆరోగ్యవృద్ధి, సంఘాదరణ వేదాంత విజ్ఞాన విషయములయందు శ్రద్ధ మొదలైన శుభ ఫలితములు కలుగును. వారాంతంలో ఈ రాశివారు ప్రయత్నించి సాధించలేని దేమీ ఉండదు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో రవి, కుజలూ 23 మధ్యాహ్నం వరకు బుధుడూ అనుకూలుడు. పరిస్థితులు మిశ్రమ ఫలితాన్నే చూపుతవి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో చెప్పుకోదగిన మార్పు లేమీ ఉండవు. ఉద్యోగ వృత్తుల్లో 23 నుండి మరికొంత శ్రద్ధ చూపందే ఫలితం సరిగా ఉండదు. 22 కార్యసిద్ధి సంతోషము. 23, 24 అల్పులతో వివాదము, ద్రవ్య నష్టమూ, అసంతృప్తి. 25, 26, 27 ల్లో వివాదములూ, మిత్రులతో ఆనందం, 28 కుటుంబ కలహం, ఆర్థిక చింత.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో కుజ, శుక్రులూ 23 సాయంత్రంనుండి బుధుడూ అనుకూలురు. పరిస్థితులు 23 వరకు యథాతథంగా ఉంటవి. 24 నుండి అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. కుటుంబము సుఖ సంతోషములూ, బిడ్డల కొరకై చేయు శుభ కార్యములలో అనుకూలత—బంధు మిత్రులవల్ల సౌఖ్యమూ కలుగుతుంది. ముఖ్య ప్రయత్నాలకు 25 26, 27 ఎక్కువ అనుకూలమైనవి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3. పాదాలు.)

ఈ వారంలో గురు, శుక్రులూ 23 మధ్యాహ్నం వరకు బుధుడూ అనుకూలురు. మాస గ్రహ సంచారం శుభాధిక్యతనే చూపుతుంది. ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటవి. ఉద్యోగ వృత్తుల్లో శ్రద్ధ చూపుతారు. వస్తు వాహనాదులు సంపాదించవలెననే తలంపులు కలుగుతవి. ఈ రాశి పై వ

శ్రీ శారదామతల్లి మూర్తి.

శృంగేరి

శ్రీ శృంగేరి పేరువినేవరికి శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల పీఠము, ఏలర్ పీఠ స్థాపకులు జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు— ఈ మధ్యనే యావదాంధ్ర దేశంలో విజయ వయాత్రచేసి, ఆంధ్ర మహాజనులలో నిగూఢమైన ఆస్తిక భావ తరంగాలను ఉత్తేజిత గావించిన ప్రస్తుత శృంగేరి పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీమదభినవ విద్యా తీర్థ స్వాములవారు ఘట్టున మళ్ళీ మరణకు వస్తారు. శృంగేరి దివ్య మహాక్షేత్రమును దర్శించ గోరే యాత్రికులు మైసూరులోని శివమొగ్గ, తరికెర, బీరూరు, కరూరు స్టేషన్లలో దిగాలి. అక్కడ నుంచి శృంగేరి వేదేవరకు విటారైన కొండలు, అందమైన లోయలు, ఎత్తైన వనము, అరటి మున్నగు పండ్లచెట్టు, పచ్చని వృక్ష సంపద యాత్రికులకు నేత్ర పర్వంగా ఉంటుంది. కర్నూలు నుంచి శ్రీశైలం వెళ్లే యాత్రికులకు కొండలు, కోనలు, వాగులు, వంకలు, ఎల్లా మనిపిస్తూ ఉంటాయో, కరూరులో దిగి శృంగేరి వెళ్లే యాత్రికులకు కొంచె మెంచుమించు అవే దృశ్యాలు, అదే అనుభూతి కలుగుతుంది. శృంగేరిలో శ్రీ శారదా పీఠమున జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలు మహా వైభవోపేతంగా ఉంటాయి. అందున జగద్గురు స్వాములవారి చాతుర్మాస్య దీక్ష ఇక్కడే ఉన్నది గనుక మరీ విశేషంగా ఈ ఉత్సవాలు జరుపుతున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవ పండిత సదస్సులు ముగిసాయో లేదో శరన్నవరాత్రి ఉత్సవాలు, అందుకుంటున్నాయి.

శ్రీశైలం: శృంగేరి

'శ్రీశైలంలో ఉంటే శృంగేరిలో ఉన్నట్లే ఉంది—' ఈ మాటలు చెప్పినది శృంగేరి శ్రీ శారదా చంద్రమౌళీశ్వర స్వామి పీఠాధిపతులు జగద్గురు శ్రీమ దభినవ విద్యా తీర్థ స్వాములవారు— శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించినప్పుడు, దాదాపు పందమైళ్ల కొండ గుండా, కారడవుల్లోంచి పోతేనే గాని ఇక్కడ శ్రీ శైల భ్రమరాంబగాని, అక్కడ శృంగేరి శ్రీ శారదామహాతల్లిగాని ప్రత్యక్షముగారు. శ్రీశైల పర్వత పంక్తులకు (శ్రీ కృష్ణ దేవరాయలు శ్రీ మహాక్షేత్రమున కటోపహారముగా విరాజిల్లుతూ ఉంటే, శృంగేరి శ్రీలకు అదే దుహిత తుంగ వక్షోపహారంగా ప్రకాశిస్తోంది. శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులకు దివ్య నివాస స్థలమైతే, శృంగేరి శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల నిత్య నివాస స్థానము అపర శంకరావతారమైన ద్వాదశ వర్షము శ్రీ మహాక్షేత్రమున తపస్సుచేసి, శ్రీ శారదాదేవిని ప్రతిష్ఠించి అద్వితీయ విద్యను జిజ్ఞాసువులకు కరతలా మలకం చేసిన ఆది శంకరుల శ్రీ క్షేత్రమునే. ఆ ఆది శంకరులే పాటలేశ్వరములో తపస్సుచేసి శ్రీ శైల మున శ్రీ భ్రమరాంబ ఆలయమందు శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు.

శ్రీశైలోద్ధరణ

శ్రీశైలంలోనే శివానంద లహరి గానం చేశారు. శృంగేరి పీఠంపై అధిష్ఠించిన ప్రస్తుత జగద్గురువులు శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ మదభినవ విద్యాతీర్థ స్వాములవారు శ్రీ లమండలానికి చెందిన కైవల్యం వారవటం మరొక విశేషం. నాడు ఉడుపి, పూరీ, ద్వారక, శృంగేరి క్షేత్రాల్లో నాలుగు వేదాలకు పీఠాలను స్థాపించిన శ్రీ శంకరులు శ్రీశైల క్షేత్రాన్ని ఉద్ధరించారు. నేటి జగద్గురువులు అను సంప్రదాయములో శ్రీశైల మహాక్షేత్ర జీర్ణోద్ధరణకు శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల పాద పద్మముల వద్ద అంగరంగ వైభవంగా ప్రారంభించిన శ్రీశైల జీర్ణోద్ధరణ నిధికి, "శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల ప్రసాదము, మంత్రాక్షతలతో అనుగ్రహించి చెయ్యడం వారి ఆశీర్వచనంవల్ల అయత్నం సఫలం గావడం పరమవరము కలిగే మరియొక దివ్య అనుభూతి!

శృంగేరి ప్రశస్తి

ఋష్య శృంగుడు తపస్సుచేసిన స్థల మగుటచేత దీనికి శృంగేరి అని పేరు వచ్చింది. శ్రీ రామావతారానికి కారకమైన పుత్రకామేష్టి యాగమును ఋష్య శృంగుని అధ్వర్యాన దశరథుడు చేశాడు. ఆ ఋష్య శృంగుని తండ్రి విభాండకుడు ఐక్యమందిన లింగము శృంగేరి పురిమధ్యగా ఉన్న కొండపైన ఉన్నది. ఋష్యశృంగుడు తపస్సు చేసిన, ఆరాధించి ఐక్యమందిన లింగము శృంగేరికి అరుమైళ్ల దూరమున ఉన్న గుట్టపై ఉన్నది. ఋష్య శృంగుడు లింగైక్యము పొందినాడని తెలిపేటందుకు గుర్తుగా ఈ నాటికీ లింగంపై భాగంలో కొమ్మువంటి బొడిపి కంటికి కనిపిస్తూ ఉంటుంది.

వానలు — వానలు

ఏడాదికి ఆరు మాసాలుపైగా శృంగేరిలో ఎప్పుడూ వానలు పడుతూనే ఉంటాయి. ఒకవేళ వానలు లేక ప్రజలు బాధపడుతూ ఉంటే ఈ మూర్తికి విశేష పూజ, అర్చనలు చేసిన వరుణదేవుడు ప్రత్యక్ష మగుట అనుభవైక సిద్ధము. శృంగేరికి నాల్గువైపుల ఉన్న భైరవుడు, దుర్గ, ఆంజనేయులు, కాళి మున్నగు ప్రసిద్ధమైన దేవాలయములు దర్శనీయములు.

శ్రీశారదాదేవి ప్రతిష్ఠ

ఆది శంకరులు తమ జన్మస్థానమగు కాలడి నుంచి తపశ్చర్యకై శృంగేరికి దయచేశారు. సరస్వతీదేవి అవతారమైన ఉభయ భారతిని జయించి పదుర్గ మంత్రముతో కట్టివేశారు. కట్టివేసి— ఆమెను తమ వెంట రమ్మన్నారు. సరేనన్నది. అయితే వెనక్కు తిరిగి చూడరాదుసుమా! అని అజ్ఞాపించినది. కొంత దూరము అదే విధంగా పోయారు. ఇంటలో ఆమె కాలి అందెల చప్పుడు వినిపించలేదు. పరాకున స్వామి వెనుతిరిగి చూశారు. 'నేను చూడవద్దు' అంటే చూశావు గనుక ఇక ఇక్కడే ఉండిపోతాను అన్నది తల్లి. అక్కడే నిలిచిపోయింది ఆ వాగీశ్వరి. ఆమె కళను అక్కడే ఆకర్షణ చేసి, శ్రీ చక్రరూపంగా శిలయందు ప్రతిష్ఠించారు. చండీపురములో ఆమె ప్రతిబింబాన్ని ఏర్పరిచారు. చక్రాని ఆలయాన్ని కట్టించారు.

కప్పకు పడగపట్టిన సర్పం!

అంటేగాదు. అక్కడ క్షేత్ర విశేషం ఇంకొకటి ఉన్నది. వారు అక్కడ ఉన్నప్పుడే ఒక కప్ప తుంగాతీరంలో ప్రసవ వేదన పడుచుండగా ఒక విషసర్పముపచ్చి దానికి నడుగడుగూ ఉండటం శ్రీ స్వామివారు చూశారు. నిజముగా ఇదే శాంతికి నిలయము అని నిశ్చయించుకున్నారు. ఈ సంఘటన జరిగినదోట ఒక లింగాన్ని ప్రతిష్ఠించారు. శ్రీ శారదాపీఠాన్ని నెలకొల్పారు.

విచిత్ర మత్స్యాలు

తుంగా పావను, గంగాస్నానము అనే సామెత ప్రసిద్ధిగా ఏర్పడినది. ఆ తుంగ నదిలో ఆనవాళ్లు అనిపించిన నక్షత్ర క్షేత్రంలో బయలుదేరి, దాదాపు 20 మైళ్ల దూరం ప్రవహించి శృంగేరి క్షేత్రానికి వస్తుంది. అక్కడి ఆ నదిలో కనిపించే మత్స్యములు సుమ్యులంత పెద్దవిగా ఉంటాయి. యాత్రికులు ఏమన్నా వేస్తారా — అమాంతం మింగుదాం— అని ఆ వడ్డునే తిరుగుతూ ఉంటాయి. ఇన్ని మరమరాలో, పళ్లో, కాయలో ఇంత అన్నమో వేసేసరికి అమాంతం మింగేస్తాయి. ఏమన్నా వేస్తే దానికోసం పరస్పరం ఘర్షణ పడతాయి. యాత్రికులు తుంగలో అడుగు పెట్టడానికి ఈ చేపలను చూసి హడలిపోతారు. తీరా - నీళ్లల్లో అడుగు పెట్టేసరికి అని ప్రక్కకి చల్లగా జారుకుంటాయి. నిజంగా వాటిని చూసినప్పుడు నాడు వేదములను ఎత్తుకపోయి, సముద్రగర్భంలో దాగిన సోమసురుని ద్రుంచి వేదరక్షకుడైన ఆ మహా విష్ణు మత్స్యావతార గాథ గుర్తుకు వస్తుంది.

వేదోద్ధరణ

ఆ యుగంలో శ్రీ మహావిష్ణువు మత్స్యావతారాన్ని దాల్చి వేదాలను ఉద్ధరిస్తే, ఈ యుగంలో, శ్రీ శంకరుడు శంకరాచార్య అవతారముతో వేదములను వైదిక ధర్మాన్ని వైదిక మతాన్ని ఉద్ధరించారు. శారదా పీఠాన్ని స్థాపించి సకల కళలకు నిలయంగా దాన్ని తీర్చిదిద్దారు. సద్విద్యా సంజీవని లా నేడు శృంగేరిలో ఉన్న వేద పాఠశాలలో వందమందికిపైగా వేద, శాస్త్ర విద్యార్థులు చదువుకుంటూఉండటం చూడ ముచ్చటౌతుంది.

శారదామాత ఆలయం

శృంగేరిలో వెలసిన ప్రధాన దైవమము శారదామాతయేగదా! శారదాదేవి దుర్గ, లక్ష్మి, సరస్వతులకును, బ్రహ్మ, విష్ణు మహేశ్వరులకును అభిన్నమైన కేవల శుద్ధ బ్రహ్మతేజ స్వరూపమే. సర్వదేవతా స్వరూపిణిగాను, శుద్ధ బ్రహ్మదర్శముగానూ, ఆచార్యులవారు ఆమెను కీర్తించియున్నారు.

ఆ దేవతా మూర్తిని కంటితో చూసిన వెడుగువానికి పోతనగారి 'శారద నీరదేందు' పద్యం తటాలున నోటికి వస్తుంది. 'యాకుందేందు తుషారహార ధవళా' ఇత్యాది శ్లోకాన్లోని భావం అక్షరం ఆ మూర్తిలో గోచరిస్తుంది. ప్రతి శుక్రవారము ఆలయం చుట్టూ ఉన్న నడవలో అమ్మవారికి జరిపే రథోత్సవము, నిత్యము జరిపే పూజాదికము లు కన్నులార చూడవలసినదే కాని వర్ణించవలసినదేదు.



శ్రీ విద్యాశంకర భారతి ఆలయం దృశ్యం.

శ్రీ విద్యాశంకర భారతి ఆలయం

శ్రీ శారదాదేవి ఆలయం తరువాత దానికి సమీపముననే తుంగాతీరాన ఉన్న శ్రీ శ్రీ విద్యాశంకర భారతి ఆలయం శిల్పకళా సమన్వితము. జ్యోతిశ్శాస్త్ర నిలయము. శ్రీ శృంగేరి పీఠానికి శ్రీ విద్యాశంకర భారతి స్వాములవారు పదవ ఆచార్యులు. ఏలయ నగర సామ్రాజ్య స్థాపకులు మూలాలకుర్తివారు శ్రీ విద్యారణ్యులు వీరి శిష్యులు. మహా యోగి శ్రీ గరిష్ఠులు. విద్యారణ్యులు ఆదేశ యోగమున సమాధి నిష్ఠులై కట్టిన ఆలయంలో ఇప్పటికీ యోగనిష్ఠులై ఉన్నట్లే విశ్వసింపబడుతోంది. శృంగేరి మఠ నిర్వహణకై నరసన వెంబడి వస్తున్న తుంగా తీరానవున్న మఠం భవనాలు.

శిష్య పరంపర 'విద్యాశంకరం' అనేవారి ముద్రనే వారి శ్రీ ముఖాలలో ఈ నాటికీ వాడుతున్నారు. వారి బిరుదావళిలో విద్యాశంకర పాదసద్మ రాధకులని బిరుదు ఉన్నది ఇప్పటికీ రాత్రిసేళలందు దేవతా గణములు వచ్చి, ధూప, దీప, అర్చన, నైవేద్యాదులతో పూజిస్తారని, ఘంటానాదం గూడా వినిపిస్తుంటాయని చెబుతారు.

ఆలయ అపూర్వశోభ

ఈ ఆలయాన్ని యంత్రాకారంగా నిర్మించారు. విద్యాశంకర భారతి ఆజ్ఞానుసారం నిర్మాణం జరిపించిన శ్రీ భారతీ కృష్ణ తీర్థులు శ్రీ విద్యారణ్యుల మంత్ర శాస్త్ర ప్రావీణ్యములపూర్వమైనది. ఆలయ ప్రాకారాలపై దశావతారాది చిత్రములు, పురాణ గాథలు యోగానవాదులు, యక్ష గంధర్వ కిన్నెర కింపురుషాది మూర్తులు, చిత్ర విచిత్రములైన పశు, పక్షిమృగాదులు చెక్కబడినవి. ముఖమండపంలో మూడు ద్వారములున్నవి. పన్నెండు రాసులకు పన్నెండు స్తంభములు చెక్కారు. మేష— వృషభ ఇత్యాది—, సూర్యుడు ఏరాశిలో ఉంటే ఆ రాశి స్తంభముపై ఈ నాటికీ సూర్యకాంతి పడుతూ ఉండటం ఈ ఆలయ నిర్మాణంలోని ప్రత్యేక విశేషం. వెలుపలి గోడపై ఒక వైపున సూర్యబింబము, మరొకవైపున చంద్ర బింబము ఉన్నవి. అంటే చిత్రమేమంటే — సూర్య కిరణాలు చంద్ర బింబం మీద పడవు. చంద్రకిరణాలు సూర్యబింబంపై పడవు. విజయనగర రాజధానిని నిర్మించిన శిల్ప జక్కణ్ణయ్య ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చెబుతారు. శ్రీ విద్యాశంకర భారతి శిష్యులే శ్రీ భారతీ కృష్ణ తీర్థులు, విద్యారణ్యులు. ఇద్దరు ఏక శిలా మూర్తులకు చెందిన అన్నదమ్ములు. తమ్ముడు శ్రీ భారతీకృష్ణ తీర్థులు ముందు ఆశ్రమాన్ని స్వీకరించారు. తర్వాత అన్న స్వీకరించారు.

కైలాసంనుంచి వచ్చిన లింగాలు

ఆదిశంకరులు కైలాసం నుంచి తెచ్చిన అయిదు చంద్రమౌళీశ్వరుల స్ఫటికలింగాలలో శృంగేరి అదిగా నాల్గు పీఠాల్లోను నాల్గునూ, అయిదవ దానిని చిదంబరంలోను ప్రతిష్ఠించారు. పూరీ జగన్నాథం లోని శంకర మఠం ఋగ్వేదానికి ముఖ్యం. శృంగేరి యజుర్వేదానికి ప్రధానం.

ద్వారక సామవేదానికి, సామవేదానికి, బదరి అథర్వణ వేదానికి ముఖ్యం. శృంగేరిలో సురేశ్వరులను, పూరీలో హస్తామలకాచార్యులను, ద్వారకలో పద్మపాదులను, బదరిలో తోటకాచార్యులను అధిపతులుగా ఆదిశంకరులు, నియమించి యావద్భారతంలోను అద్వైత మత, విద్యావ్యాప్తి చేసి విజయ యాత్ర చేశారు.

శృంగేరిలో శ్రీ ఆదిశంకరులు, సురేశ్వరులు, విద్యారణ్యులు, మున్నగు ఆ చార్య పురుషుల ఆలయాలు శ్రీ శారదాదేవి ఆలయం చుట్టుపట్లనే ఉన్నవి. శ్రీ శారదా పీఠాధిపతుల నివాసానికి తుంగానది దక్షిణ తీరాన సచ్చిదానంద విలాసము, ఉత్తర తీరమున చంద్రమౌళీశ్వర నివాసం అని చక్కగా ఆశ్రమాలను నిర్మించారు. దక్షిణ తీరాన ఉన్న దానికి నరసింహావనం అని పేరుపెట్టారు. ఇందులో నెమళ్లు, లేళ్లు, జింకలు, గోశాల, ఉన్నవి. అందులోనే ఇప్పటి పీఠాధిపతుల ఆశ్రమము, వారి గురువులు శ్రీ చంద్రశేఖర భారతి, పరమ గురువుల శ్రీ నరసింహాభారతి సమాధులు నిర్మాణమైనవి. ఈ మధ్యనే ఇప్పటి ఆచార్యులు నిర్మాణం చేయించిన అలయాలకు కుంభాభిషేకం జగత్ప్రసిద్ధంగా జరిగినది. దానికి ఆంధ్ర దేశమునుంచి తతాధికంగా పండిత ప్రకాండులు వెళ్లారు. ఘనంగా సత్కారాలు పొంది వచ్చారు. పండితులను ఆదరించే దృష్టి ఇక మళాలకే మిగిలింది.

వెండి బంగారు కొండలు

శృంగేరి క్షేత్రం నలుమూలల కనిపించే గిరిశృంగాలు, కమ్మని పానీయమిచ్చే తుంగా తరంగిణి, నిర్మలాకాశము. అరుణోదయము వేళలందు శ్వేతమేఘ మాలికలచే ఆవరింపబడిన గిరిశృంగాలపై, సూర్య కిరణాలు ప్రసరించి, అవి పైన స్వర్ణము, క్రింద రజతము పూతపూసిన వెండి పసిడి కొండలా అన్నట్లు. కన్నుల పండువుగా ఉంటుంది. మనశ్శాంతి కావాలంటే శృంగేరికి ప్రతి భారతీయుడు పోలుతీరవలసిందే. ఆచార్య పురుషుల, శారదాదేవి పీఠాన్ని దర్శించి రావలసిందే. శృంగేరి యాత్ర ఇహ పర తారకము.

విజ్ఞాన విశేషాలు

ఆరోగ్య వంతుల శరీరంలో విషజీవ ప్లీహ కణాలను చికిత్సకు లొంగని పుట్టకురుపు వ్యాధిలో బాధపడుతున్న వారి శరీరంలో ప్రవేశపెడితే అవి వారికి చెప్పలేనంత ఉపశమనాన్ని కల్గిస్తాయని ఇద్దరు బ్రిటిష్ పుట్టకురుపు వ్యాధి శస్త్ర వైద్యులు డా. ఎం. ఎస్. ఏ. ఉడ్ రఫ్ డా. బెర్నాడ్ నోలన్ 'లాన్సెట్'లో వ్రాశారు. వీ రిరువురు ఎడింబరో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు.

వారు వ్యాధి ముదిరిన ఎనిమిది మందిపై ఈ ప్రయోగాన్ని జరిపారు. రోగుల వ్యాధి లక్షణాలలో కొన్ని మార్పులు కన్పించాయని ఒక స్త్రీ రోగికి వెన్నెముకలో ఉంటూ వచ్చిన బాధ తొలగిందని వారు వ్రాశారు.

సహారాలో నీళ్ళు

నీటినుండి ఖనిజాలను తొలగించి త్రాగే నీటిని తయారుచేసే యంత్రాన్ని స్పానిష్ సహారాలో నెలకొల్పారు. ఇది రోజుకు 37,800 లీటర్ల త్రాగే నీటిని తయారు చేస్తుంది. దీనిని నెలకొల్పటానికైన వ్యయం 35,000 డాలర్లకు పైగా ఉన్నది. బయానిప్ ఇన్ కార్పరేటర్ కంపెనీ వారు దీనిని నెలకొల్పారు. స్థానిక జనాభా, గనుల త్రవ్వకం కంపెనీలు ఐస్‌క్రీం తయారుచేసేవారు మున్నగు వారికి ఈ నీటిని సరఫరా చేస్తున్నారు. సువాసన కల మంచి నీటిని తయారు చేయాలని కూడా యాజమాన్యవర్గం ఆలోచిస్తున్నది.

పిల్లలకు తొందరగా నేర్పటానికి వీలైన 43 అక్షరాల ప్రయోగాత్మక అక్షర క్రమాన్ని అమెరికా, కెనడా, ఉపాధ్యాయులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో ఇటీవల యేల్ హేవన్‌లోని యేల్ విశ్వవిద్యాలయంలో పరుసగా సదస్సులు జరుపబడ్డాయి.

ఈ అక్షరక్రమాన్ని అప్పుడే బ్రిటన్‌లో ప్రవేశపెట్టారు. బ్రిటనుకు చెందిన శ్రీ జేమ్స్ విట్‌మన్ దీనిని కనిపెట్టారు. వీరి తాతగారు షార్టుహాండ్ రచనా విధానాన్ని కనిపెట్టారు.

దీనిని ప్రాథమిక బోధనా అక్షర క్రమం అని పిలుస్తున్నారు. ఇందులో 'క్యు', 'ఎక్స్' అక్షరాలు తప్ప ప్రామాణిక అక్షర క్రమంలో ఉండే అక్షరాలన్నీ ఉన్నాయి. ఇవి గాక మరో 19 అక్షరాలు ఉన్నాయి.

ఇంగ్లీషు భాషలో వచ్చే ప్రతి ధ్వనిని పలకటానికి ఈ కొత్త అక్షరాలను సృష్టించారు. ఇప్పుడు ఇంగ్లీషు పదాల ఉచ్చారణలో దరిదాపు 2000 వేర్వేరు ధ్వనులను ఉపయోగించవలసి యున్నది. ఇవి పిల్లలను తికమక పెడతాయి. ఈ లోపాన్ని తొలగించటానికిగాను ఈ పరిశోధన చేశారు.

మలేసియా

(పేజీ తరువాయి)

కొనడానికి కొత్త దృక్పథంతో వ్యవహరించాలన్న ఒడంబడిక ఉన్నప్పటికీ ఆచరణలో అలా జరగలేదు. సమితి తరఫున శ్రీ లారెన్సు మిచెల్‌మార్ అనే ఆయన ఆధ్వర్యాన వచ్చిన ప్రతినిధివర్గం, శమధ్యను సారవాక్, సాబ్‌హాలలో జరిగిన ఎన్నికల వివరాలను మాత్రమే పరిశీలన చేసింది. హడావిడిగా రెండు వారాలలోనే ఈ తతంగాన్ని పూర్తి చేసింది.

మలేసియా ఫెడరేషన్ జాతీయ భాష మలే అయినప్పటికి, దీని జనాభాలో మలయావారు నూటికి 40 మంది మాత్రమే. చైనావారు నూటికి 43 మంది ఉన్నారు కొత్త ప్రభుత్వం అధికార భాషగా వచ్చే పదేళ్ల వరకు ఇంగ్లీషు ఉంటుందని తెలుసుకున్నప్పుడు బ్రిటిష్‌వారి పలుకుబడి ఎంతగా ఉండగలదో వూహించవచ్చు. అంతేకాదు. ఈ రాజ్యంలోని బ్రిటిష్ వారి ప్రయోజనాలు, అందులోను సింగపూర్ నౌకా కేంద్రం అజమాయిషుతో సహా ముప్ఫయ్ సంవత్సరాలవరకు యథాతథంగా కొనసాగడానికి హామీ కూడా ఉంది.

అదినుంచి భారతదేశం మలేసియా భావనను సమర్థిస్తూ వచ్చింది. ఆసియాలో మిగిలిన వలస ప్రాంతాలమీద బ్రిటిష్ ఆధిపత్యం ఇప్పటికైనా తొలగిపోతుందన్న భావనే ఈ సమర్థనకు కారణం.

అసలు మలేసియా అవతరణకు అడ్డంకులు రావడానికి బ్రిటన్ బాధ్యత కూడా కొంత వుంది. సార్వభౌమాధికారాలను వలస దేశాల ప్రజలకు ఇచ్చి వేస్తున్నామని చెబుతూనే, సైనిక, ఆర్థిక వనరులమీద పరోక్షాధికారాలు చెలాయించడానికి బ్రిటన్‌చేసే తెరచాటు ప్రయత్నాల ఫలితమే ఈ అవరోధాలని చెప్పవలసివుంది. విదేశాల తెరచాటు వ్యవహారాలు ఉన్నంతవరకు కొత్తగా స్వాతంత్ర్యంపొందే ప్రాంతాలు బానిసిస్థాలు ఏవో కొన్ని తప్పవు. వాని సమస్యలు అవి స్వయంగా పరిష్కరించుకోవలసిందే. ఈ ప్రాంతాలలో సయోధ్య అనేది వెలగదు.

(ఇ. పి. ఎ.)



శ్రీ చంద్రశేఖర భారతి, శ్రీ నృసింహభారతి ఆలయం.

బెంగాల్ కెమికల్స్ వారి
సువాసన బ్రాహ్మీహెర్ ఆయిల్

సుస్నిగ్ధమైన సుగంధముగల యీ ఆయుర్వేద కేశతైలం, మెదడును చల్లదనమును, హాయినిచ్చు

బెంగాల్ కెమికల్ కలకత్తా బాంబే కాన్పూరు

అనాసిన్ తలనొప్పికి

చాలా మంచిది

అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును

అనాసిన్ మరక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది. దీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి వొళ్ల నొప్పులను పూర్తిగాను, అతిశీఘ్రంగానునివారించును.

అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

2 బిళ్లలు
13 న.పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.
T. 30 TBL

వాళ్లకేమి కావాలో తెలిసిన జనులు వాళ్ళు కొనేముందు ఈ గుర్తు కొరకు చూచుదురు!

బిసిన్

నయలాన్ జార్జెట్ చీరలు,
టెరిలీన్ షర్టింగులు

బిసిన్

శిల్క్ మిల్స్ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
12 దాదర్ రోడ్, బొంబాయి-14

రాహత్ గ్రూప్ ఎంటర్ ప్రైజ్



సింగపూర్‌లోని టాంజోంగ్ రటాంగ్ బాలికాపాఠశాల.

ఆయుధ విసర్జనపై అగ్రస్థాయి సమావేశం

సమితిలో సోవియెట్ సూచన: రష్యా రాజీధోరణికి పాశ్చాత్యుల హర్షం

సమితి కార్యాలయం, సెప్టెంబరు 20:

సంపూర్ణ నిరాయుధీకరణాన్ని సాధించే మార్గాలు అన్వేషించేందుకు 1964 మొదటి 6 మాసాలకాలంలో జనీవాలో అగ్రస్థాయి సమావేశం జరగాలనీ, ప్రస్తుతం నిరాయుధీకరణపై సమాలోచనలు సాగిస్తున్న 18 దేశాలూ ఆ సమావేశంలో పాల్గొనాలనీ సోవియట్ యూనియన్ నిన్న సమితి సర్వప్రతినిధి సభలో సూచించింది.

ప్రపంచం అంతటా విస్తారంగా అణ్వాయుధప్రమాదరహితమండలాలను ఏర్పరచాలనికూడా రష్యాప్రతినిధి శ్రీ ఆండ్రీ గ్రోమికో సూచించారు.

శ్రీ గ్రోమికోచేసిన ప్రసంగం మిక్కిలి రాజీధోరణిలోవున్నదనీ, సమితి ప్రస్తుత సమావేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదనే ఆశలను రేకెత్తించిందనీ అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ దరిమిలా సు వ్యాఖ్యానించారు.

శ్రీ గ్రోమికో శాంతికి అత్యధికప్రాధాన్యం ఇవ్వటాన్ని అందరూ హర్షిస్తారని బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ అన్నారు.

సోవియట్ ప్రతినిధి ప్రసంగంలో వెనుకటి ప్రచ్ఛన్నయుద్ధాభయాలు లేకపోవటం చాలమంది పరిశీలకులు గమనించారు.

నిరాయుధీకరణ సమాలోచనలో రష్యాకు భాగస్వాములైన దేశాలు కొత్త ప్రతిపాదనలను సమాధానానికి రావాలే కోరికతో పరిశీలిస్తాయని తాము ఆశిస్తున్నామని శ్రీ గ్రోమికో అన్నారు.

68 నిమిషాలసేపుచేసిన దీర్ఘప్రసంగంలో శ్రీ గ్రోమికో చైనాగురించి ఒకేఒక మాట అన్నారు. అదేమిటంటే ఆదేశానికి ప్రాతినిధ్యం వహించగలిగింది సెకింక్ ప్రభుత్వం మాత్రమేనని, కనుక సమితిని దానికి స్థానం ఇవ్వాలని.

తూర్పు పశ్చిమ జర్మనీలను చేర్చేరు రాజ్యాలుగా గుర్తించటం ద్వారా జర్మనీ సమస్యను పరిష్కరించుకోవటం మంచిదని ఆయన ధ్వనించారు.

జెనీవాలో అగ్రస్థాయి సమావేశం గురించి శ్రీ గ్రోమికో ఇట్లా అన్నారు: సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణం గురించీ, అంతర్జాతీయ ఉద్రిక్తతలను మరింత తగ్గించగల ఇతర మార్గాలను గురించీ కూడా ఆ సమావేశం చర్చించాలి.

సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణం మూడుదశలూ పూర్తి అయేదాకా అమెరికా రష్యాలు తమ తమ ప్రాంతాలలో ఖండాంతర వేధులైన రాకెట్లనూ, రాకెట్ వ్యతిరేక రాకెట్లనూ, విమాన వ్యతిరేక రాకెట్లనూ పరిమితమైన వంశ్యాలో అట్టే పెట్టుకోవటానికి రష్యా ఇప్పుడు సుముఖంగా వున్నది. (ఇదివరకు పీటిని రెండవ దశవరకూ మాత్రమే వుంచుకోవచ్చునని రష్యా సూచించి వున్నది.) ఇప్పుడు ఈ కొత్త ఏర్పాటుకు మేము ఒప్పుకోవటంవల్ల పాశ్చాత్య దేశాలలోని అనుమానిసీశాల గ్రహాన్తులకు ధైర్యం కలిగించేసమస్య తీరిపోగలదని ఆశిస్తున్నాము.

శ్రీ గ్రోమికో ప్రసంగం ముగించి తమ స్థానానికి వెడుతూంటే సభ్యులు యావన్మందీ-అల్సేరియా ప్రతినిధులు తప్ప-దాదాపు 20 సెకండ్లసేపు హర్షధ్వానాలు చేశారు.

బ్రెజిల్ విదేశాంగమంత్రి సెనార్ కాస్త్రో సర్వప్రతినిధిసభలో అగ్రరాజ్యాలు 'అర్థశ్యంగా' పిలాను వినియోగిస్తూ, సమితి ఆశయ ప్రణాళిక పటిష్ఠంగా అమలు జరగకుండా అడ్డుపడుతున్నవని విమర్శించారు. ఇందువల్ల నిరాయుధీకరణం, అభివృద్ధివలన విధాన నిర్మూలనవంటి ప్రధానమైన సమస్యలపై చర్చలు నిష్ఫలమైపోవటం, అరిత్యా అవేదేశాలు నిరుత్సాహం నిస్పృహచెందటం జరుగుతున్నదనీ, అది చాలా ప్రమాదకరమనీ ఆయన అన్నారు.

కెనడా ప్రతినిధి లెస్టర్ పియర్సన్ సమితి ప్రపంచ సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర వహించాలంటే ముందు తనింటిని చక్కబెట్టుకోవాలన్నారు. అణ్వాయుధ పాటవ పరీక్షల పరిమిత నిషేధపు ఒప్పందంతో మెరుగైన వాతావరణంలో ఈ సమస్యలలో కొన్నిటి పరిష్కారానికి మనస్ఫూర్తిగా పూనుకొనటం సాధ్యమన్నారు.

అవరిష్కృతమైన ప్రపంచ ప్రధాన సమస్యలలో ఈ దిగువ వాటికూడా ఆయన పేర్కొన్నారు. బెర్లిన్ లోనూ, ఆగ్నేయ ఆసియాలోనూ, పశ్చిమ జర్మనీ, ఆల్బేనియా, లావోస్, పీత్నాంలోనూ, ఆఫ్రికాలో కొన్నిచోట్లా, చైనా భారత సరిహద్దులే. కారిబియన్ సముద్రంలోనూ, ఇతరత్రానూ తరచు ఉద్రిక్తతలు ఉత్పన్నమవుతూ వుండటం అయితే, శాంతియుత పరిష్కారం కోరేవారు ఇప్పుడు మరింత ఎక్కువగా పుట్టడనీ, ఈ అవకాశం చెయిజారిపోకముందే దాని వల్ల పూర్తి ఫలితం పొందాలనీ ఆయనఅన్నారు.

కేరళలో అవిశ్వాస తీర్మానం ఓటమి

త్రివేంద్రం, సెప్టెంబర్ 20. కేరళ కాంగ్రెస్ మంత్రి వర్గంపై కమ్యూనిస్టు కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభ 65-45 ఓట్లతో తిరస్కరించింది.

ప్రజాసోషలిస్టులూ, రిపబ్లికన్ సోషలిస్టుపార్టీ సభ్యుడూ, కమ్యూనిస్టుమద్దతుగల స్వతంత్ర సభ్యుడు వి. ఎల్. కృష్ణ అయ్యరూ కమ్యూనిస్టులతోపాటు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశారు.

ముస్లింలీగువారు తటస్థంగా వుండిపోయారు.

కేరళ శాసనసభలో మొత్తం సభ్యులు 127 మంది.అందులో కాంగ్రెస్‌వారు (సభాపతికాక) 66 గురు. కమ్యూనిస్టులు 36 గురు. ప్రజాసోషలిస్టులు 16 గురు. ముస్లింలీగువారు 11 మంది రి. సో. పార్టీ 1. స్వతంత్రులు ఇద్దరు. కాంగ్రెస్‌వారు ఒకరూ కమ్యూనిస్టు ఒకరూ, స్వతంత్రులు ఒకరూ, ప్రజాసోషలిస్టులు ఇద్దరూ, ముస్లింలీగువారు ముగ్గురూ పోటీకూలేదు

ఒరిస్సా శాసన కాంగ్రెస్ నాయకత్వానికి పోటీ

మంత్రి ప్రధాన్ నిర్ణయం

భువనేశ్వర్, సెప్టెంబరు 20: రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్‌నాయకత్వానికి పోటీచేసేందుకు నిశ్చయించుకున్నట్టు ఒరిస్సామంత్రి శ్రీ పద్మమోహన్ ప్రధాన్ నేడిచట ప్రకటించారు.

'నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని ఆశిస్తున్నానుకాని అటువంటి వాతావరణం కనబడనందున నేను పోటీచేయక తప్పలేదు' అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శాసన కాంగ్రెస్‌వర్గం కొత్త నాయకుని ఎన్నుకోవటానికి సెప్టెంబరు 23 న లేదీన సమావేశమవుతున్నది.

ఉపముఖ్యమంత్రి శ్రీ వీరేన్ మిత్రా కొత్త నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగలరని విశ్వసిస్తున్నామని శ్రీ పట్నాయక్ గత వారంలో అన్నారు.

శ్రీ ప్రధాన్ ప్రకటనను చూసి తాము ఆశ్చర్యపోయామనీ, బాధపడ్డామనీ శ్రీ పట్నాయక్ నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఈ ప్రకటన కామరాజ్ పథకాన్ని ఆమోదిస్తూ అఖిలభారత కాంగ్రెస్‌సంఘం చేసిన తీర్మానానికి విరుద్ధమనికూడా వారన్నారు.

ఆడంబర వ్యతిరేక ఉద్యమం

కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 20: "నిరాడంబరతనము. పొదుపు, ఉదాత్తమైన ఆలోచన" ఉండాలనే మా అందరి విశ్వాసముకూడా అని ఆడంబర వ్యతిరేక ఉద్యమంగూర్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

అయితే, ఈ సందర్భములో మంత్రుల భవనాలప్రసక్తి వచ్చినప్పుడు పరిపాలనకు సంబంధించిన కార్యనిర్వహణకు తగినంత సదుపాయాలు వుండవలసిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

శ్రీ సంజీవయ్య ఇరాక్ ఉద్యమ సమయంలో ఢిల్లీనుండి వచ్చినప్పుడు సమావాశ్రయంలో వారికి ప్రవేశ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు, శ్రీ జె. చొక్కారావు, శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, సీనియర్ రంగారెడ్డి, పల్లారి బసవరాజు, మేయరు శ్రీ బద్రీలాల్ గుప్తా, శ్రీ అన్నం విశ్వనాథరావు, శ్రీ రామమూర్తి నాయుడు, శ్రీ నిదర్తి వెంకట సుబ్బయ్య, నల్గొండజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సరదార్ పోతారి, వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులు, శాసనసభ్యులు, ఇతర కాంగ్రెసు వాదులు స్వాగతము చెప్పారు.

'లేక్‌వ్యూ' అతిథి గృహంలో కాంగ్రెసు వాదులు, ఇతరులు అనేకమంది కాంగ్రెసు అధ్యక్షునిని కలుసుకున్నారు.

కృష్ణాజిల్లాకు కీ. శే. అల్లూరి సత్యనారాయణరాజు లక్ష్మిని మజ్జన వుత్సవము లో పాల్గొనటకుగాను ఇవాళ్రాత్రి బయలుదేరి శ్రీ సంజీవయ్య విజయవాడ వెడతారు. 22 న లేదీన తిరిగివస్తారు.

చైనాలో భారతీయుల అగచాట్లు

లోక్‌సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: చైనాలో ఇంకావున్న 27 గురు భారతీయులు నానా అగచాట్లకు గురియవుతున్నారని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పుకొచ్చారు

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హేంబారు వారు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ భారతీయులలో చాలామంది ఫ్రంట్లో వుంటున్నారని, వారు తమ ఆస్తిపాస్తులను అమ్ముకోలేక, నిల్వడబ్బు పగైరాలను భారతకు తరలించుకోలేక, అవస్థపడుతూ చైనా విడిచి రాలేనిస్థితిలో వున్నారని, పైగా కొందరు చైనా స్త్రీలను వివాహంచేసుకుని వున్నందున అక్కడ వాళ్ళని వదిలిరాలేకున్నారని చెప్పారు. చైనానుంచి వెళ్ళిపోవడానికి అనుమతి పత్రాలు అభించడమే దుర్లభమన్నారు.

"భారత కాన్సులేట్ ఘూసివేయబడినందున ప్రస్తుతం వీరి వ్యవహారాలను పెకింగ్‌లోని మన రాయబారి కార్యాలయమే చూస్తోంది. వీలయిన సహాయం అందజేస్తున్నది. వారిని బాగానే చూస్తున్నామని చైనా అధికారులు అంటున్నారు. భారతీయుల ఆస్తుల జప్తు, ఆహారవైద్య సదుపాయాల నిరాకరణ గురించిన ఫిర్యాదులేమీ మన రాయబారికి చేరలేదు."

"చైనాలో వ్యక్తి వ్యాపారంలేదు. అంతా ప్రభుత్వమే కొనాలి. కనుక భారతీయులు తమ పాలు, పెరుగు, వ్యాపారంలో చిక్కులు పడుతున్నారు. పశువులనుకూడా కంట్రోలు రేటుకే లమ్ముకోవలసివస్తున్నది. రాబడి తగ్గిపోతున్నది. బ్యాంక్ ఆఫ్ చైనాను భారత్‌లో మూసివేయించడంతో అసలు చైనా, భారతీయులు డబ్బు పంపుచే వీలుకూడాపోయింది. చైనాలోవున్న పరిస్థితులమూలంగా విదేశీయులైన ఇతరులుకూడా బాధపడుతున్నారు మన వారికి ప్రత్యేకంగా ఇబ్బందులు కలిగించబడుతున్న సంగతి నాకు తెలియదు."

శ్రీకాకుళంజిల్లాలో విరివిగా ఆయకట్టు అభివృద్ధి కృషి

తాసిల్దార్లకు కొత్త ఆదేశాలు: ఇరిగేషన్ సమావేశంలో జిల్లా కలెక్టరు వివరణ

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, సెప్టెంబరు 19: శ్రీకాకుళంజిల్లా ఇరిగేషన్ అభివృద్ధి బోర్డుసమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు అధ్యక్షతవహిస్తూ జిల్లాలో ఆయకట్టు అంటటినీ సాగుకిందకు తీసుకురావలసిన అవసరాన్ని వివరించారు. అవసరమైన సందర్భాలలో పాలాను సాగుకుయోగ్యంగా చేయడానికి అవ్వలు ఇవ్వగలరని, రైతులకు బుల్‌డోజర్లు సమకూర్చగలరని సూచించారు. ఆయకట్టు అభివృద్ధిజరగని ప్రాంతాలను సందర్శించి, వెంటనే నివేదికలు పంపాలని తాసిల్దార్లను కోరమన్నారు.

పాలకొండ, పాలకొండ, పార్వతీపురంతాలూకాలకు ఉపయోగపడుతున్న నారాయణపురం కాల్వక్రింద 8944 ఎకరాల ఆయకట్టు వుందనీ, అయినా ఇప్పటికీ ఇంకా 1879 ఎకరాలు సాగులోకి రాలేదన్నారు. సీతానగరం ఆనకట్టుకింద 4001 ఎకరాలలోను 2814 ఎకరాలు, వేగావతి కింద 5154 ఎకరాలలోను 2137 ఎకరాలు ఇంకా సాగులోకి రావలసి వుందన్నారు. అందువల్లనే ఆయకట్టు పూర్తి అభివృద్ధికి తగిన శ్రద్ధ చూపాలని ఆయాప్రాంతాల తాసిల్దార్లకు, ఇంజనీర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆగస్టు 24 వ లేదీన పైడిగం ప్రాజెక్టునుంచి నీటిని సోంపేటతాలూకాలోని 14 చెరువులకు నీరు వదిలారని వీటికింద 2400 ఎకరాలు సాగుకావలసివుందన్నారు. పాలకొండ తాలూకాలో ఎడురాంపురగెడ్డకు, పాలకొండ తాలూకాలో రాళ్ళగడ్డకు ఆనకట్టల నిర్మాణం, పార్వతీపురంతాలూకాలో వంశధారనదికి వున్న కదుము కాల్వ క్రింద కాల్వలపెంపు త్వరలో ప్రారంభము కాగలవన్నారు.

శ్రీకాకుళంజిల్లా ప్రజారోగ్య కేంద్రాలలోని మెడికల్ ఆఫీసర్లు సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ముళీధరరావు అధ్యక్షత వహిస్తూ ప్రజారోగ్యశాఖవారి వాహనాల రక్షణకు అనువుగా గ్రామాలకు రహదార్ల అభివృద్ధి అవసరమన్నారు. ఇందుకు పంచాయతీసమితులు శ్రద్ధచూపాలని కోరారు.

సిరిమావో

కొలంబో, సెప్టెంబరు 19: రష్యాప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని సీలంప్రధాని శ్రీమతి సిరిమావో వచ్చే నెలలో సోవియట్ రష్యాలో పర్యటించగలరని తెలుస్తున్నది. ఈ యాత్ర నిజమైతే సీలంప్రధానులుగావున్నవారు రష్యాకుపోవడం యిదే ప్రథమం అవుతుంది.

ఈ సందర్భంలో శ్రీమతి సిరిమావో బక్స్ ఆరబ్‌టబిల్స్‌లోగూడా పర్యటించవచ్చు.

హైదరాబాద్, సెప్టెంబర్ 20: శ్రీయుతులు వి.టి.వి. రామానుజస్వామి, బి. ఎస్. లక్ష్మణాచార్యులు, పండిట్ ప్రద్యుమ్నాచార్యులు, మొయినుద్దీన్, అహమ్మద్ ఇజారీ, డాక్టరు పరాంకుశదాసులను తెలంగాణాజిల్లాల నుండి దేశీయవైద్యమండలి సభ్యులుగా ప్రభుత్వము నియమించింది.

పార్లమెంటుకు సమర్పణ ముంచిదికాదు

కైరాన్‌పై పార్టీ నివేదిక: రాజ్యసభ అధ్యక్షుని తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ఐదు సంవత్సరాల క్రితం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ మీద వచ్చిన ఆరోపణలు విచారించి, కాంగ్రెసు ఉపసంఘం "ప్రచురించిన పత్రాన్ని" సభవారి ముందు ఉంచవలసిందిగా ప్రధానమంత్రికి సూచించజాలమని ఈ వేళ రాజ్యసభలో సభాపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ తెలియజేశారు.

అంతకుముందు ప్రధాని శ్రీ నెహ్రూ మాట్లాడుతూ నతిపక్ష సభ్యులు కోరినట్లుగా ఆ పత్రాన్ని సభవారిముందు ఉంచడానికి తమకెట్టి అభ్యంతరం లేదని తెల్పారు. అయితే వార్తాపత్రికలో ఇదివరకే ప్రచురితమైన ఒక పత్రాన్ని సభవారిముందు ఉంచవలసిందిగా ప్రధానమంత్రికి సూచించటం "చెడు సంప్రదాయం" నెంకొల్పినట్లు కాగలదని సభాపతి అన్నారు. అంతేకాక, తాము సభ నిబంధనల ప్రకారం వ్యవహరించదలచామనీ, ఆ నిబంధనల్లోకింద ఇలాంటిపత్రాన్ని సభవారిముందు ఉంచే వీలులేదనికూడా ఆయన తెల్పారు.

ప్రధానమంత్రి నిన్న కొన్నిప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నసందర్భంలో "ఆప్రచురణ" ఒకటి చేశారంటూ పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ చేసిన ఆరోపణపై 45 నిముషాలపాటు ఉద్రిక్తపూరితమైన తర్కానవగింది. చర్చ అంతలో సభాపతి తమ తీర్పు ప్రకటించారు.

శ్రీ చంద్రశేఖర్ కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఉపసంఘం 1958 లో సమర్పించిన నివేదికలోని కొన్నిభాగాలు చదువుతూ, శ్రీ నెహ్రూ అన్నట్లుగా ఆ ఉపసంఘం శ్రీ కైరాన్‌మీద వచ్చిన ఆరోపణలను కొట్టిపారెయ్యలేదని వాదించారు.

ఆమీదట శ్రీ నెహ్రూ మాట్లాడుతూ, గౌరవసభ్యుని ప్రసంగం విన్నతరువాతకూడా తమ "పొరపాటు ఏమిటో" తెలుసుకోలేకపోయామన్నారు. "నేను తప్పుడు ప్రకటన ఏమైనా చేసివుంటే సంతోషంగా సభవారి క్షమాపణ కోరుకుంటాను. అయితే నేనుచెప్పిన పొరపాటు ఏమిటో మాత్రం తెలియలేదు. అది నాకు అంతుబట్టలేదు" అని ఆయన అన్నారు.

శ్రీ కైరాన్‌మీద "ప్రాథమికమైన బాధ్యత" ఉన్నదని ఆ ఉపసంఘం భావిస్తే "ఈ ఆరోపణలో చెప్పుకోతగ్గ అంశాలేవీ లేవని మొత్తంమీద ఆ సంఘం నిర్ణయించిం"దని నిన్న శ్రీ నెహ్రూ చెప్పారని శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు.

సభ చేటిఉపయోగం సమాధానం కాగానే, మంత్రి ప్రకటనను సవాలుచేయడానికి తనకు గల హక్కును శ్రీ చంద్రశేఖర్ వినియోగించుకోవాలనుకు సభాపతి అనుమతించారు.

1958 లో పార్లమెంటరీబోర్డు తమ గృహంలో సమావేశమై చర్చించిన నివేదికలోని అంశాలు ఏమిటో శ్రీ నెహ్రూకుతెలుసు వని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెసు ఉపసంఘం చేసిన దర్యాప్తుపై 1958 జూన్‌మాసంలో ప్రధానమంత్రి వివిధ లేఖరులు గోష్ఠిలో చేసిన కొన్నివ్యాఖ్యలను కూడా ఆయన ఉటంకించారు. అలాంటప్పుడు ఆ పత్రం "రహస్యమైనది"నీ, అది తమ అధీనంలోలేదని నిన్న ప్రధానమంత్రి ఎలా చెప్పారు? అని ఆయన ప్రశ్నించారు.

ఆ పత్రం ఇదివరకే పత్రికలలో ప్రచురితమైనదన్న నివయం నిన్న తమకు గుర్తులేకపోయినందుకు శ్రీ నెహ్రూ సభవారిని క్షమాపణ వేడుకున్నారు. ఐదు సంవత్సరాల అనంతరం విన్నర్థాతి అఖిలభారతకాంగ్రెసుసంఘం కార్యాలయంనుంచి ఆ పత్రాన్ని తెప్పించి చదివామనీ, నివేదిక నిర్మాణాలగూర్చి నిన్న తాము చెప్పిన మాటలలో పొరపాటు ఏమిటో ఇప్పటికీ అంతుబట్టటంలేదనీ అన్నారు.

శ్రీ కైరాన్‌మీద వచ్చిన ఆరోపణలను ఉపసంఘం కొట్టివేయలేదనీ, ఆయన కుటుంబ వభ్యుల అక్రమచర్యలకు "సెక్కుసందర్భాలలో" ఆయనపై ప్రోద్బలకారియైన బాధ్యత ఉన్నట్లు భావించిందనీ శ్రీ చంద్రశేఖర్ తెల్పారు.

సభాపతి: ఒహుశా ఆ సంఘం అనీతికి ఆస్కారంలేదని భావించి ఉండవచ్చు.

శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నిన్నఇచ్చిన సమాధానంలో ఆ పత్రం ఉనికిని గుర్తించారు కాబట్టి, దానిని సభవారి ముందు ఉంచి తీరాలన్నారు.

శ్రీ బి. డి. ఖోబ్రగడే ప్రసంగిస్తూ, ఉపమంత్రిగాని(శ్రీ కైరాన్ వ్యవహారంలోనున్న వచ్చిన మొదటిప్రశ్నకు సమాధానం చెప్పినవారు), ప్రధానమంత్రిగాని ఉపసంఘ నివేదికను చదువకపోతే శ్రీ కైరాన్‌మీద వచ్చిన ఆరోపణలలో ఏమాత్రం నిజంలేదని సమాధానం చెప్పఉండేవారు కాదన్నారు, అందువల్ల ఆ పత్రం శ్రీ నెహ్రూచెప్పినదానికి భిన్నంగా ప్రభుత్వం అధీనంలోనే ఉండిఉండాలనీ, దానిని సభవారిముందు ఉంచాలనీ తెల్పారు,

శ్రీ అబ్దుల్ మనీ ప్రసంగిస్తూ నిన్న ప్రభుత్వం తరఫున ఇవ్వబడిన సమాధానాలు పొరపాటన్నారు.

శ్రీయుతులు జి. మురహరి (ఇండిపెండెంట్), ప్యారేలాల్‌కురీల్‌కూడా నివేదికను సభవారిముందు ఉంచవని వాదించారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ బి. కె. పి. సిన్హా మాట్లాడుతూ "అధీనం", "ప్రోద్బలకారియైన బాధ్యత" అన్న పదముదాయాలు న్యాయశాస్త్రానికి సంబంధించినవనీ, ఒక పత్రాన్ని చదవటం, దానిని అధీనంలో ఉంచుకొనటం విభిన్నమైన విషయాలనీ చెప్పారు. ఇక పోతే "ప్రోద్బలకారియైన బాధ్యత" కు సంబంధించినంతవరకూ శ్రీ చంద్రశేఖర్ నినిపించిన భాగాలలో ఆపదాల ప్రయోగం ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ రెండు కారణాలవల్ల నిన్న ప్రధానమంత్రి ఇచ్చిన సమాధానం సరియైనదేనికూడా చెప్పారు.

శ్రీ ప్యారేలాల్‌కురీల్ శ్రీ సిన్హాను రెండు తరపులు అడ్డగించినమీదట "అది కేవలం అక్షరతనం", "పార్లమెంటరీ సంప్రదాయానికు పూర్తిగా విరుద్ధం." అని సభాపతి ఆయనను మందలించారు. శ్రీ కురీల్‌ను కూర్చోవలసిందని కూడా ఆయన ఉద్బోధించారు.

అంతకుపూర్వం చర్చ సందర్భంలో శ్రీ చంద్రశేఖర్, కాంగ్రెసు సభ్యుడు దివాన్ చమన్‌లాల్ (పంజాబు) ఘర్షణపడ్డారు. కాంగ్రెసు ఉపసంఘం నివేదికలోని కొన్ని అంశాలను చదివి సభవారిని తప్పుదారిని మళ్ళించాలని శ్రీ చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నట్లు దివాన్ చమన్‌లాల్ ఆరోపించారు. అందుకు శ్రీచంద్రశేఖర్ జవాబిస్తూ, నివేదిక సంపూర్ణంగా చదవడంలేదు తాము సిద్ధంగావున్నామనీ, అలాకాకుండా దివాన్ చమన్‌లాల్ ప్రేరేపణపై ఒకానొకవ్యక్తికి అక్రమలాభం చేసిపెట్టిన ఉదాహరణకూడా చూపించగలనని అన్నారు.

సభాధ్యక్షుడు: అందుకు నేను అనుమతించను.

అతరువాత శ్రీ చమన్‌లాల్ ఒక్కపరటన చేస్తూ, పూర్వాపరాలు తెలియకుండా శ్రీ చంద్రశేఖర్ ఆవేశంతో తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారనీ, నివేదికలోని పేరా సరిగ్గా చదువలేదనీ అన్నారు. "నాసిపార్టుపై ఒక బూటుకవు సంఘానికి అక్షింతలు అన్నగా ఇచ్చారన్న ఆరోపణ అబద్ధం" అని శ్రీ చమన్‌లాల్ స్పష్టంచేశారు. "బూటుకవుసంఘం అని ఆయన అన్న సంఘం ఉత్పత్తి ప్రారంభించి ఆక్షరూపాయలు లాభం సంపాదించింది. రాష్ట్రశ్రేయస్సును, పరిశ్రమను దృష్టిలోఉంచుకునే నేను ఆ పనిచేశాను" అని కూడా ఆయన తెల్పారు.

సీఫా రక్షణలో ప్రధాని, రాజీ రక్షణమంత్రి చూపిన వైఖరి

భావి చరిత్రకారులు క్షమించరు: సైనికేతర నాయకుల పాత్ర: సీఫా నివేదిక చర్చలో సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: నిరుడు చైనా దాడిసమయంలోను, అంతకుమునుపు సీఫా రక్షణ విషయమై వ్యవహరించిన తీరుకు ప్రధాన మంత్రిని, అప్పటి రక్షణ మంత్రిని, భవిష్యత్ చరిత్రకారు లెవరూ మన్నించరనియు, పి స్వతంత్ర సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి నేడు లోక్ సభలో సీఫా నివేదికపై చర్చ ప్రారంభిస్తూ చెప్పారు.

కాశ్మీర్, హైదరాబాద్, గోవాలలో మాత్రమేగాక ప్రపంచ సమస్యాంగ్రమాలలో పెక్కురంగాలలో ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రశంసలందుకున్న భారతసైన్యం పేరు ప్రతిష్ఠలు దెబ్బతినడానికి ఈ అగ్రనాయకులు దేశరక్షణపట్ల చూపిన అవగాహనరాహిత్యమే కారణమని విమర్శించారు.

చైనాదాడికి తట్టుకోలేనిస్థితిలో దేశాన్ని వుంచినందుకు శ్రీ కృష్ణమేనన్‌పై ఆరోపణలు చేస్తుండగా ప్రతిపక్షసభ్యులు 'సిగ్గు-సిగ్గు' అని కేకలువేశారు. ప్రధానమంత్రి (పరిషత్సభాగాల నుదహరిస్తూ, అని మందేక ఉత్తరసరిహద్దుల రక్షణపరిస్థితి గురించి అసత్యస్వరూపాన్ని చూపుతున్నవన్నారు. సీఫా నివేదిక చూశాక తాము ఏదునిర్ణయాలు చేశామన్నారు అని:

(1) చైనాతో యుద్ధానికిసిద్ధప్రభుత్వం సిద్ధంగాలేదు. (2) మనసైనికులు ఊబిగానంలో తృప్తిపడ్డారేగాని యదార్థాలను గమనించలేదు. (3) యుద్ధరంగంలో వున్న సైనికాధికారులకు స్వేచ్ఛ నివ్వలేదు. (4) సమర్థులు, అనుభవజ్ఞులు అయిన సైనికాధికారులు తప్పించబడి అశక్తులకు స్థానం కల్పించబడింది. (5) చేరం చైనాదాడినిత్రిప్పికొట్టగలగడానికిసిద్ధంగావున్నదనేదీ ప్రజలకు చెప్పలేదు. (6) చివరలో సీఫారక్షణకు చేసినది ప్రజాభిప్రాయం దేశంలోను బయటాకూడా బలంగా వుండడంవల్లనే. (7) సీఫాలో సక్షాటకు నిందించవలసింది ప్రభుత్వాన్నేగాని సైన్యాన్నికాదు.

అసలు చైనా కుమనవట్ల సదుద్దేశాలులేవని, బహుశః దాడికూడా చేయవచ్చునని కీ. శే. రఘువీర, కీ. శే. టాండన్, శ్రీయుతులు లోహియా, ఆచార్య కృపలానీ, కలియచ్చ ప్రభృతులు పెక్కుమార్లు హెచ్చరించివున్నారని, పీటిసంగతి పదిలేసినా రోడ్లు, విమానాశ్రయాలను, చైనా నిర్మిస్తుండగా ప్రభుత్వం ఎందుకు ఈ ప్రమాదాన్ని ఊహించలేదని ప్రశ్నించారు. 9 మంది భారత సైనికులను చంపినా కూడా సిద్ధపడకపోవడం ఆశ్చర్యకరమన్నారు. మాజీ రక్షణమంత్రికి-చైనా విదేశమంత్రికి మధ్య జెనీవాలో జరిగిన సమావేశంలో ఏమనుకున్నారోగాని ఆ రక్షణమంత్రి కాస్త ఊగిసలాడారని, చైనాతో పోరుకు ఇష్టపడలేదు మాత్రంలేటతెల్లమవుతోందన్నారు. 'తగిన నిధులులేక రక్షణ సామగ్రి లోపంజరిగిందని శ్రీ మీనన్ వాదించాడు. కాని ఆ మధ్య ఒక ప్రశ్నకు ఇవ్వబడిన సమాధానంలో చైనా దాడిముందు చదేళ్ళలో రక్షణశాఖ తమకు కేటాయించబడిన దానిలో రు. 132 కోట్లు వాడుకోలేకపోయిందని తెలుపబడింది.''

"సీఫా రక్షణలో సైనికేతరులు కాని వారిప్రాధాన్యగురించి దర్యాప్తుచేసేందుకు ఒక సంఘం నియమించాలి" అని సూచించారు.

చర్చ రేపు కొనసాగుతుంది.

భారత సిగరెట్లపై రష్యన్ల మోజు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 మాస్కాలో భారత వస్త్రప్రదర్శనలో ప్రదర్శించిన భారత సిగరెట్లు, దుస్తులకు సర్వాయని నేడు లోక్‌సభలో విదేశ వ్యాపారమంత్రి శ్రీ మనూభాయ్‌షా వెల్లడిచేశారు.

భారత సిగరెట్లలో అన్ని కంపెనీలవి వారికి నచ్చాయని ప్రాథమికంగా రష్యా 270 లక్షల భారత సిగరెట్లను సరఫరా చేయవలసిందిగా ఆర్డరిచ్చిందనీ వారు ఒకరిప్రశ్నకు సమాధానంగా వెల్లడిచేశారు.

ఉపాధ్యాయ నియోజకవర్గాలు

రద్దుచేయాలని ఎన్నికల కమీషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: శాసన పరిషత్తులలో ఉపాధ్యాయ నియోజకవర్గాలు రద్దుచేయవలెనని ఎన్నికలకమీషన్ సిఫార్సు చేసినట్లు న్యాయశాఖ ఉపమంత్రి బి. మిశ్రా నేడు లోక్ సభలో తెలిపారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంకూడా ఈ నిధి మైన సిఫారసు చేసింది, ఏదో ఒక నిర్ణయం చేయటానికి ముందు మిగిలా రాష్ట్రాల అభిప్రాయంకూడా తెలుసుకోవాలనీ మంత్రి తెలిపారు.

శూలహారిణి

పరిణామ శూలకు లేక కడుపు నొప్పికు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము. పైత్యవ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నప్పటికీ, ఎంత పోడ ఉ

RAILWAY SERVICE COMMISSION, BOMBAY

Employment Notice No 4/63 (4

Applications are invited for the following posts

FOR CENTRAL RAILWAY

CATEGORY No 25 — CHIEF DESIGN ASSISTANT (Electrical) One temporary post likely to continue for an indefinite period / authorized Scale of Pay Rs 450-25-575 AGE: Between 20 and 30 years on 14-10-1963. Relaxation in upper age limit will be considered in the case of those possessing vast experience and otherwise suitable MINIMUM QUALIFICATIONS (a) Should possess at least Second Class Degree in Electrical Engineering of a Statutory University or equivalent recognized qualifications thereof (b) Should have at least one year's practical experience after graduation, preferably in the Drawing Office of a reputable firm or Government office. Candidates with lower qualifications will also be accepted provided they are otherwise suitable. PERIOD OF PROBATION 12 Months.

CATEGORY No. 26 — HEAD DRAFTSMEN 'A' (For Electrical Department): Three temporary posts likely to be continued for an indefinite period anywhere on the Railway. SCALE OF STIPEND Rs. 335/- P. M. during 12 Months' training anywhere on the Railway, on successful completion of which candidates will be posted to the posts of Head Draftsmen 'A' in an authorized scale of pay Rs. 335-15-485 on probation for a period of 12 months. AGE: Between 20 and 30 years on 14-10-1963. Relaxation of age-limit will be considerd in the case of those Government and Railway employees possessing vast experience. MINIMUM QUALIFICATIONS (a) Should possess at least Second Class Degree in Electrical Engineering of a Statutory University or equivalent recognized qualifications thereof. (b) Should have at least one year's practical experience after graduation, preferably in Drawing Office. DUTIES: (i) Should be liable to prepare detailed design and lay out drawings and specification of all electrical equipments such as Transmission Lines, H.T. and L.T. Switch Gears Sub Station Equipments etc. Also required to prepare detailed drawings of Mechanical and Electrical parts of all electrical equipments in common use on the Railway.

NOTE: (a) Qualifications relaxable at the Commission's discretion in case of reserved community candidates otherwise well qualified in the case of technical categories.

(b) .....

(c) The caadidates who are selected for a post for which training is given before appointment shall also—

(i) If selected for appointment against a working post on completion of his/her training will have to serve the Railway Administration for a minimum period of five years, if required by the Administration and

(ii) the trainee will not be allowed to withdraw from training except for any reasons which are beyond his/her control.

In case the trainee fails to serve the administration for a minimum period of 5 years as stated above, or wishes to withdraw from training for any reasons which are not beyond his/her control or tries to withdraw by wilfully absenting himself/herself or adopting any other unfair tactics, he/she will be liable to refund the whole cost of his/her training as well as any other moneys paid to him/her during the period of training by way of stipend/pay etc., the cost of training being understood to be 12½% of the pay and allowances (excluding travelling and running allowances) drawn by the trainee.

(d) The candidates who have appeared at an examination, the passing of which would render him eligible for the technical post advertised for, may also be considered eligible at the discretion of the Chairman, Railway Service Commission. Applications of such candidates will be accepted provisionally, subject to their furnishing the proof of having passed the final examination by the time they are required to appear for an interview.

2. Candidates should affix on page three of their application forms, adjacent to the candidate's signature under the head "Declaration to be completed by the applicant," a copy of their recent passport size photograph duly signed by the candidates. Applications not accompanied by the candidate's latest photograph, duly signed by the candidate, will be rejected.

3. Candidates should not affix any postal stamp on the printed card incorporated in the application form, but instead of that they should attach along with their applications self addressed postal envelope (of 15 nP. value) which will be used by the Commission for advising them of their result. They should also send along with their application an additional self-addressed, but un--stamped, envelope which will be used by the Commission for sending call-letters to them.

4. In addition to basic pay, Dearness, House and Compensatory Allowances, free medical attendance and passes are admissible according to rules.

5. The upper age—limits indicated above are relaxable in the following cases. (a) by five years in the case of Scheduled Castes/Scheduled Tribes (b) Upto 40 years in the case of Displaced persons from Pakistan and unliberated areas of Jammu and Kashmir provided they produce a certificate from a Magistrate or a Gazetted Officer to that effect (c) in the case of War Service Candidates upto the extent of War Service, rendered and also subsequent military service in continuation of War Service, (d) Relaxation of upper age limit permissible in the case of Railway employees may be ascertained by them from their respective offices unless otherwise specified, (e) by 3 years in case of repatriates from Ceylon who are Indian Citizens, if accompained by a Certificate to that effect from the High Commission of India in Ceylon, and (f) by 5 years in respect of candidates of the former French settlements in India educated through French medium, and (g) by 3 years in the case of the residents of the former Portuguese territories of Goa, Diu Daman in India. Candidates entitled to any of these or other relaxations in age MUST indicate their claim to that effect aginst 'AGE' in the first page of the Application Form.

6. Candidates who wish to apply for more than one category MUST submit separate applications, complete in all respects for each catogory.

7. Persons already in Government Service, permanent or temporary, must apply through proper channel. If they anticipate unavoidable delay in their applications submitted through proper channel, reaching the Commission, before the closing date they may submit their applications on the prescribed form to the Commission direct before the closing date, simultaneously bringing this fact to the notice of their employers. Their applications will be considered provisionally by the Commission, subject to the condition that they will be admitted to the written test/interview only on the production of a 'No objection' certificate from their employers.

8. Applications should be submitted on the prescribed application form of any Railway Service Commission, which can be obtained in person on payment of RUPEE TWO (0.50 nP. in the case of bonafide displaced persons from Pakistan and the unliberated areas of Jammu and Kashmir and also in the case of candidates belonging to Scheduled Castes and Scheduled Tribes but not other backward classes) from the Station Masters of important Railway Stations. Candidates applying on old ONE RUPEE (or Re. 00.25 np value forms as the case may be) shall have to remit Rupee one (or Twenty five naye Paise extra as the case may be) along with their application forms by Moder in favour of the Secretary Railway Service Commission, Bombay attaching postal receipt to their appiication forms. Application forms are NOT sold in the Commission's office at Bombay and, therefore, candidates should NOT address this Commission for supply of forms In supersession of the instruction printed at item No. 4 of the prescribed application form, copies of all certificates should be attested by the authority who is authorized to sign the 'Identity Certificate' as appearing under the headline 'Identity Certificate' or by Senior Subordinates of the Railway Depattment, who have also now been authorized to sign the 'Identity Certificate.' Applications accompained by the attested copies of certificates showing age, qualifications, experience etc. should reach the Secretary, Railway Service Commission, Churchgate, Bombay, on or before 14.10.1963 by 5-30 P.M. In the case of persons residing in Andaman and Nicobar Islands, however, their applications may reach the Commission before 5-30 P.M. on 29-10-1963. Any form of canvassing will disqualify a candidate.

CALCUTTA ELECTRIC LAMP WORKS LTD., CALCUTTA-1.



ముప్పైలక్షలకుపైగా ఖర్చుచేసి నిర్మించిన ప్రధాన భవనం

ఉస్మానియా విశ్వవిద్యాలయం

[శ్రీ వాసిరాజు ప్రకాశం]

అందదండాలను వెదజల్లే ఆంధ్ర రాజధాని భాగ్యనిని ఇనుమడింపచేస్తూ, విదేశీయులను సైతం ఆకర్షిస్తూ, రకరకాల విద్యా వ్యాప్తి కార్యక్రమాలను ఎప్పటి కప్పుడు రూపొందించుకుంటూ, మహోన్నతమైన సేవ చేస్తున్న ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆదినుంచీ నేటివరకూ తెలంగాణా ప్రజల అభ్యున్నతికి వెలుగు బాటలు వేస్తున్న దనటంలో అతిశయోక్తి లేదు.

నైజాం నవాబు ప్రపంచంలోని ధనికులందరిలో అగ్రగణ్యులని పేరు. కాని, వారి అధీనంలో బహుకాలం వున్న తెలంగాణా విధి వైపరీత్యంవల్ల నైతేనేమి, పరిస్థితుల ప్రాబల్యంవల్ల నైతేనేమి వివిధ రంగాలలో ముందంజ వేయలేకపోయింది.

కాని, ఇప్పటి నవాబ్ సర్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన పూర్వీకులు చేసిన తప్పును సరిగా గమనించి కాబోలు విద్యారంగాన్ని ప్రకాశవంతంగా చేయటానికి చాలా కృషి చేశారు.

ప్రో-ఛాన్సలర్ ప్రిన్స్ ముకరంజా బహదూర్



వైస్-ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి

కొన్ని దశాబ్దాలక్రితం (ఉస్మానియా విశ్వ విద్యాలయం ఏర్పడక పూర్వం విద్య పట్ల ఆసక్తివున్న యువకులు ఎన్నో సాధక బాధకాలకు గురి కావలసి వస్తుండేది. ఉన్నత విద్యల నభ్యసించటం ప్రాణ సంకటంగా ఉండేది. ఆ రోజుల్లో, తెలంగాణాలో ప్రత్యేకమైన విశ్వ విద్యాలయం లేనందున విద్యార్థులు మద్రాసు అలీఘర్‌లాంటి విశ్వ విద్యాలయాలకు పోతుండేవారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించాలన్న భావం తొలిసారిగా ప్రముఖ రాజనీతిజ్ఞులు కీ. శే. సర్ అక్బర్ హైదరికి కలిగింది. క్రమేణా, వారి భావనకు నిజాం ప్రభుత్వం రూపకల్పన చేసింది. అంతేకాదు బహుముఖంగా తమ ప్రజ్ఞను నిరూపించుకొన్న హైదరి ఆ తరువాత ప్రధానమంత్రి అయారు.

హైదరి నవాబు చేసిన సూచన ప్రతి ఒక్కరినీ ఆకర్షించింది. అందుకు ఎదురు చెప్పిన వా రెవరూ లేరట. వెంటనే హైదరాబాదు నగరంలో ఒక కొత్త విద్యాలయం వెలసిల్లింది.

1917 లో 'ఉస్మానియా'ను స్థాపించారు. కొంతకాలం హైదరాబాదు నగరంలోని అందమైన భవనాల్లో దీనిని నడిపారు. మొదట సొంత భవనం లేదు. 1934 లో ప్రస్తుత విశ్వ విద్యాలయంవున్న ప్రదేశంలో వున్న కొన్ని తాత్కాలిక భవనాలకు తరలించారు.

1939 నాటికి ప్రస్తుతంవున్న భవనం ఏర్పడింది. దాదాపు ముప్పై లక్షల రూపాయలకుపైగా ఖర్చు చేయడం జరిగింది పర్షియా—భారతదేశ కళా సంప్రదాయాల సమ్మేళనమే ఈ భవనం. దీనికి నవాబే స్వయంగా ప్రారంభోత్సవం జరిపారు. క్రమేణా పైన్సు తరగతులకు ప్రత్యేకమైన భవనాలు ఏర్పడ్డాయి. ఇవన్నీ కలిపి విశ్వ విద్యాలయాన్ని మిరుమిట్లు గొలిపే కాంతితో ప్రకాశింపచేస్తూ, అసంఖ్యాకులైన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దుతున్నాయి.

దీని స్థాపకులు 'ఉస్మాన్' అలీఖాన్ పేరును సూచిస్తూ, ఉస్మానియా విశ్వ విద్యాలయమనే దీనికి నామకరణం చేశారు.

భారతీయ భాషలో—అందులోను ఉర్దూలో విద్యా బోధన చేయటం కూడా ఒక సాహసమే. ఆంగ్ల ప్రభువుల ఆధీనంలోవున్న భారత దేశంలో ఎక్కడ చూసినా తెల్లవారు, దొరతనం ఆంగ్లమూలప్ప మరేమీ కానవచ్చేవి కావు. ఒకవైపు ఆంగ్లేయుల ఆధిపత్యానికి తలఒగ్గి, వేరొకవైపు ఫ్రాంచీయ భాషయైన ఉర్దూకు ఈ నూతన సంస్థలో అగ్రతాంబూలం ఇచ్చారు.

ఉర్దూభాషలో పాఠ్యగ్రంథాలను వెలువరించటం, విద్యార్థులకు తగిన విద్యాసహాయాలను కల్పించటం ఒక సమస్యగా పరిణమించింది. కాని, ఇతర భాషలనుంచి ఉర్దూలోకి గ్రంథాలను తర్జుమా చేసే నిమిత్తం ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పటం, కొంతవరకు సమస్యను పరిష్కరించింది.

ఉర్దూ భాష అధికార భాషగాఉన్నా, ప్రపంచమంతటా చలామణీ అవుతున్న 'ఆంగ్లం' కూడ విద్యార్థులు విధిగా చదవాలని శాసించటం, నవాబు హృదయ వైశాల్యానికి నిదర్శనం. అంతేకాదు; తెలుగు, మరాఠీ కన్నడం భాషలకు ఇక్కడ అవకాశాన్ని కల్పించటం జరిగింది. అందువల్లనే ఇది స్వదేశీ విద్యాపీఠంగా ప్రఖ్యాతి చెందింది.

నిజాం నవాబు కృషి జరుపడం అయిందనటానికి మరొక ముఖ్య నిదర్శనం—ఇండియాలోని అప్పటి విశ్వవిద్యాలయాల్లో—'ఉస్మానియా' డిగ్రీలను గుర్తించారు. దీనికితోడు ఆక్స్‌ఫర్డ్, షెఫీల్డు, మాంచెస్టరు విశ్వ విద్యాలయాలు కూడా ఈ డిగ్రీలను ఆమోదిస్తుండేవి. ఇంతవరకూ ఒక ఘట్టం—

పరరాజుల దాస్య బంధనంనుంచి భారత మాత విముక్తి పొందడంలో ఉస్మానియా విశ్వ విద్యాలయం కూడా స్వతంత్రమైనది; ఉర్దూ స్థానాన్ని ఆంగ్లం ఆక్రమించుకొన్నది.

"సమర్థులు, ప్రతిభావంతులు అయిన ఉపాధ్యక్షులు, రిజిస్ట్రార్ల పరిపాలనా నిర్వహణంలో విశ్వ విద్యాలయం కొత్తదనాన్ని సంతరించుకొంటూ, నానాటికీ సుగంధ పుష్పాలు—అరుదుగా ఆవిష్కరిస్తూ వెలుగుతున్నది.

ఇదివరకు ఆరు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన గ్రంథాలయ భవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇటీవలనే ప్రారంభోత్సవం చేశారు. విశాలమైన పుస్తకాలయాలు చదువుకు సౌకర్యాలు, రెఫరెన్సు పుస్తకాన్ని గ్రంథాలు ఇక్కడ ఉన్నాయి.

రిజిస్ట్రార్ శ్రీ టి. సి. ఆర్. హాల్ ప్రముఖులు. విశాలదృక్పథం గలవారు. ఉత్తమమైన క్రమశిక్షణకు విద్యా విధానాలు నేర్పే స్థిక గన్న మద్రాసు క్రైస్తవ కళాశాలలో వారు విద్యాభ్యాసంచేసి, అనంతరం హరిదుంబల్ (బెయినింగు కళాశాల ప్రిన్సిపాల్ (పజాశాఖ డిప్యూటీ కార్యదర్శి మొదలైన పదవులు ప్రశంసనీయంగా నిర్వహించి ఇక్కడ రిజిస్ట్రారు పదవికి వచ్చారు. అధికార బాధ్యతలను నిర్వహించడంలోనూ వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది.

ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి జగమెరిగినవారు. మద్రాసు, లండన్లలో విశ్వ విద్యాలయాల్లో విద్యాభ్యాసం ముగించినవారే నుంచీ శ్రీ రెడ్డిగారు విద్యారంగంలోనే ఉన్నారు. అసంఖ్యాకమైన 'కమిటీ'లకు అధ్యక్ష పదవులను అలంకరించారు. బాధ్యతాయుతమైన పలుహోదాలు నిర్వహించటంలోనే వారికి సభ్యత్వపు బాధ్యత అప్పగించబడింది. మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యాశాఖ డైరెక్టరు పదవిని నిర్వహించారు. కొంతకాలం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ఉండి, తమ ప్రతిభ నిరూపించుకొన్నారు. 1959 ఏప్రిల్ నెలలో 'ఉస్మానియా' ఉపాధ్యక్ష పదవిని స్వీకరించారు.

ముక్కు పచ్చలారని దశలోనే తల్లి 'తాత తండ్రులు' స్థాపించిన విశ్వ విద్యాలయం యొక్క బాధ్యతలను చేపట్టే అవకాశం లభ్యమైన ప్రిన్స్ ముకరంజా స్వయంగా కళాకారులు. వారు, తమ జీవితాన్ని కళల సముద్ధరణకే అంకితంచేస్తూ, విద్యారంగంలో కొత్త సంప్రదాయాలను ప్రవేశపెట్టి, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించటానికి నిశ్చయించేసికొన్నారు. వీరు ప్రో. ఛాన్సలర్. ఇరవై తొమ్మిదిమంది ఆచార్య పుంగవులు వేర్వేరు శాఖల అధిపత్యం వహిస్తూ, విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి తోడ్పడుతున్నారు. 146 మంది రీడర్లు, 531 మంది ఉపన్యాసకులు ఇక్కడ పని చేస్తున్నారు.

గత విద్య సంవత్సరంలో విశ్వవిద్యాలయంలోని కళాశాలలో 4,122 విద్యార్థులు విద్యాభ్యాసం చేశారు. యూనివర్శిటీ యాజమాన్యం వహించిన ఇతర కళాశాలలో 7898. ఇదే యూనివర్శిటీకే అనుబంధితాలై ఉన్న కళాశాలల్లో 11,961 మంది విద్యాభ్యాసం చేశారు. మొత్తం 23,981 లో 4375 మంది బాలికలు కావటం, స్త్రీ విద్యపట్ల గల 'మక్కువ'కు ప్రత్యక్ష నిదర్శనం. ఇక వీరుగాక, సీట్లు దొరకనందున నిరాశానిస్పృహలతో వెళ్ళినవారి విషయం లెక్కలేదు. వెళ్ళిన 63—64 లో విశ్వ విద్యాలయం కళాశాలకు సంబైరెండు లక్షల రూపాయలకుపైగా వ్యయం చేయటానికి నిశ్చయించారు.

సాంస్కృతిక కార్యక్రమాలకోసం నిర్మిస్తున్న టాగోర్ ఆడిటోరియం' అతి త్వరలో ప్రారంభం కానున్నది. విశ్వ విద్యాలయాన్ని బహుముఖంగా విస్తరించటానికి ఏర్పాట్లు మరెన్నో జరుగుతున్నాయి.

ఎనిమిది నుంచి విద్యార్థులకు 'పసరి' సమాధానాన్ని కల్పిస్తున్న పదు 'హాస్టళ్ళు' విశ్వవిద్యాలయానికి పెద్ద ఆకర్షణ.

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన—దాని నిర్వహణదక్షులతో మరుపురాని ఘట్టాలు. తెలంగాణాలో నవచైతన్యాన్ని కలిగించి పేరుకొంది విద్యార్థులను జ్ఞానవంతుడ పెడుతున్న 'ఉస్మానియా' తెలుగు సీమలో ఒక ఉజ్జ్వల కాంతి కిరీటం.

—ఫోటోలు : 'మహేశ్వర్'



ఉస్మానియా విశ్వవిద్యాలయ ముఖద్వారం

రెజిస్ట్రారు శ్రీ టి. సి. ఆర్. హాల్

ఆహ్వానము

ఆంధ్రపత్రికలో మహాభారతాన్ని వచనరూపంలో ప్రచురించడానికి అయిదు సంవత్సరాలు పట్టింది. అసంఖ్యాకులు ఏ ఒక్క వారముకూడా వదలక ఈ మహాకథను చదివారు. వారికి ఆ కథలోని వివిధ విషయాలను గురించీ, ముఖ్యంగా వివిధ వ్యక్తులను గురించి ప్రత్యేకమైన అభిప్రాయాలు ఏర్పడివుంటాయి. ఈ క్రింద తెలిపినవాటిపైన మీ అభిప్రాయాలను వ్యాసరూపంలో తెలియజేయ వలసినదిగా ఆహ్వానిస్తున్నాము. ఈ వ్యాసాలు సహేతుకంగాను, సమగ్రంగాను వుండవలెను. భారత కథను వాస్తవ జీవిత కథగాను, ఆ కథలోని వ్యక్తులను సాధారణ వ్యక్తులుగాకూడా మాత్రమే భావించి (మానవాతీతులుగా కాకుండా) వారి ప్రవర్తనా స్వభావములను విపులీకరించే వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము.

వ్యాసాంశములు :

(1) యుధిష్ఠర - ధృతరాష్ట్రుల స్వభావములలో పోలిక.

(2) కృష్ణార్జునులలో ఎవరు ఎలాంటివారు ?

(3) భారత కథలో ద్రౌపది ప్రాధాన్యము, ఆమె స్వభావము.

(4) భారతంలో [ఇతర పురాణాలు, ఉపాఖ్యానాలలోనివారు కాకుండా] నాకు బాగా ఇష్టమైన వ్యక్తి - ఏమీ ఇష్టంలేని వ్యక్తి.

నిబంధనలు :

(1) వ్యాస పరిమితి ఆదివారము ఆంధ్రపత్రిక సౌరన్వత్సరాను బంధములో అరు కాలాలకు తగ్గకుండా, ఎనిమిది కాలాలకు మించకుండా వుండాలి.

(2) ఇది పోటీకాదు. అయినా ఈ ఆహ్వానాన్ని పురస్కరించుకొని పంపిన వ్యాసాలలో అంగీకరింపబడి, ప్రచురణ అయ్యే ప్రతి ఒక్క వ్యాసానికి 100 రూ॥ లు పారితోషికము ఇవ్వబడును.

(3) వ్యాసము కాపీరైట్ ఆంధ్రపత్రికది.

(4) వ్రాతప్రతి మా కార్యాలయానికి అక్టోబరు 15 వ తేదీలోపల చేరాలి.

(5) విడివిడి అక్షరాలలో కాగితానికి ఒకేవైపు పున వ్రాయాలి.

(6) అంగీకరించని వ్యాసాలు తిరిగి పంపగోరేవారు తగిన తపాలాబిళ్ళలు వ్రాతప్రతితోపాటు పంపాలి.

(7) చిరునామా కవరుమీద "భారతంపైన వ్యాసం" అని కూడా వ్రాయాలి.

—సంపాదకుడు]

ముస్లిం న్యాయశాస్త్రం

(5 వ పేజీ తరువాయి)

సభ్య సమావేశము. ఈ సమావేశంలో ఉపన్యాసాలిచ్చి, మొదటి, రెండు వర్గాలలో తీసుకోబడిన నిర్ణయాలు తెలియజేయబడేవి. మొదటి రెండు వర్గాల మధ్య ఏ సమస్యపైనైనా అభిప్రాయ భేదముండినట్లయితే ఈ సమావేశములో తెలియజేయబడెది. నిర్ణయాల అభిప్రాయ భేదాంశాన్ని గూర్చి చర్చించి, స్వంత నిర్ణయానికి వచ్చేట్లు ప్రోత్సహించబడేవారు.

తన శిష్యులలో ఇద్దరు ఏదేని న్యాయశాస్త్రాంశముపై తన అభిప్రాయంతో ఏకగ్రీవంగా విభేదిస్తే, వాళ్ల అభిప్రాయమునే తీర్పుగా తీసుకోవాలని శ్రీ హనీఫా చెప్పి ఉన్నారు. తమ వర్గమువారు చేసిన నిర్ణయాలు ఖురాన్ కుగాని, లేక ప్రవక్త యొక్క ప్రవచనాల్లో దేనికైనాకాని వ్యతిరేకంగాను, వాటితో అస్పష్టంగాను ఉంటే వాటిని వదలుకోవాలని కూడా శ్రీ హనీఫా చెప్పి ఉన్నారు.

ఇమామ్ అబూ హనీఫా ఆయన వర్గీయులు చేసిన నిర్ణయాలను న్యాయశాస్త్ర నిబంధనావళిగా సంచిత పరచబడినవి. ఈ నిబంధనావళిని 'ఫిక్' అంటారు. ఇది క్రమంగా కొన్ని సూత్రాలు రూపొందటానికి దారి తీసింది. ఈ సూత్రాలు న్యాయశాస్త్ర అవతరణలో ఇతోధిక కృషికి ప్రాదిపదికగా అయ్యాయి. ఈ సూత్రాలను 'యుసులల్ ఫిక్' అంటారు. శ్రీ హనీఫా 30 ఏండ్లు కృషి చేశారు. ఆయన మరణానంతరము, ఆయన కృషిని ఇమామ్ మహమ్మద్ చేపట్టి (హనీఫా శిష్యుడు) కొనసాగించారు. ఈవిధంగా ఇస్లామ్ న్యాయశాస్త్రానికి ఇమామ్ ఫిక్ ఇస్లామ్ న్యాయశాస్త్రము, శ్రీ హనీఫా చాలావరకు ఖురాన్‌పైనే ఆధారపడ్డారు. "ఇమామ్ 17 సంప్రదాయాలను మాత్రమే వివరించారు. ముస్లిం న్యాయశాస్త్రాన్ని రూపొందించేందుకు, న్యాయ శాస్త్రాంశాల క్రోడీకరణకు 'ఖియాస్'నే ఎక్కువ అనుసరించారు" అని ప్రసిద్ధ చరిత్రకారుడు శ్రీ ఇబన్ ఖాల్దన్ పేర్కొన్నారు. ఈ విధంగా 'ఖియాస్' ఇస్లామ్ న్యాయ శాస్త్రానికి 4 వ ఆధార మైనది. ప్రధానశాస్త్రకారము ఇస్లామ్ న్యాయ శాస్త్రానికి ప్రధాన నాలుగు ఆధారము లయ్యాయి. (1) పవిత్ర ఖురాన్, (2) ప్రవక్త ప్రవచనాలు, హదీత్, (3) ఇజ్మా—పండితుల ఏకాభిప్రాయము, (4) ఖియాస్—సాధ్యమైన సాదృశ్యతాంశాలు.

న్యాయశాస్త్రాన్ని రూపొందించడానికి ఖురాన్‌కు సంబంధించినంతవరకు ఖియాస్‌ను గూర్చిన కొన్ని నిబంధనలను ఇమామ్ అబూ హనీఫా రూపొందించారు. న్యాయ శాస్త్రానికి సంబంధించిన ఏ అంశము అటు ఖురాన్‌లో ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని సూచించబడటము 'నాస్' అనబడుతుంది. 'నాస్' ఖురాన్‌లో ఒక పద్యము. ఖురాన్ పద్యాలను, వాస్తవిక విలువలు, అజరామర విలువలు కలవని, వీటిని బోధించే ఉపమానాత్మకములని రెండు విధాలుగా విభజించారు.

హనీఫా క్రోడీకరించిన న్యాయశాస్త్రము ప్రధానంగా మూడు విభాగాలుగా విభజింపబడినది. మొదటి విభాగము మతము, ఆచార విధులకు సంబంధించినది. దీనిని 'ఇబాదత్' అంటారు. రెండవ విభాగము సగము మత నిబంధనలు, సాంఘిక నిబంధనలకు—పెళ్ళి, విడాకులు వగైరాకు సంబంధించినది. మూడవ విభాగము క్రయవిక్రయాలు, కొళ్ళుక లంటాక్టులు, తనఖా లకు సంబంధించినది. దీనిని 'మువామలాత్' అంటారు.

ఇస్లామిక్ న్యాయశాస్త్రానికి సంబంధించిన రెండవ ప్రస్తావము (జుర్నల్ ఆఫ్ థాట్) ఇమామ్ మాలిక్ బిన్ అనాస్ స్థాపించారు. ఈయన సయ్యద్ బిన్ ముసయ్యబ్ శిష్యుడు. ఈయన తన న్యాయశాస్త్రానికి ప్రవక్త యొక్క, ఆయన అనుచరుల సంప్రదాయాలను, ప్రవచనాలను ఆధారం చేసుకున్నారు.

ఇస్లామ్ న్యాయ శాస్త్రానికి సంబంధించిన మూడవ ప్రస్తావమును ఇమామ్ షఫీ నెలకొల్పారు. ఆయన అసలు పేరు మహమ్మద్ బిన్ ఇద్రిస్. ప్రవక్తకు సంబంధించిన మక్కా కుటుంబానికి చెందినవారు. ఇమామ్ మాలిక్ శిష్యుడు. ఆ తరువాత ఇమామ్ అబూ హనీఫా శిష్యుడైన మహమ్మద్ అల్‌షేబానీ శిష్యుడైనాడు.

ఈయన శిష్యుడు ఇమామ్ అహమ్మద్ బిన్ హంబల్ ముస్లిం న్యాయశాస్త్రానికి సంబంధించిన 4 వ ప్రస్తావనకు కారకులైనారు. ఈయన అసలుపేరు అబూ అబ్దుల్లా. అహ్మద్ బిన్ అంబల్. ఈయన న్యాయవేత్తకంటే మిక్కిలి సంప్రదాయ పరాయణుడు.

ఈనాలుగు ప్రస్తావములు సున్నీ న్యాయశాస్త్ర ప్రస్తావము లనబడేవి. అనగా ప్రవక్త యొక్క ఆయన అనుచరుల యొక్క ఆచారాలు (సున్నా), హదీత్‌లను అనుసరించే ప్రజల న్యాయ శాస్త్రము అనబడేవి.



పదమూడు లక్షల రూపాయలతో ఇటీవలే నిర్మించిన ఈ గ్రంథాలయ భవనానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపారు.

రమణి పిక్చర్సువారి "దొంగనోట్లు"లో ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి.

చందమామ ఫిలిమ్స్

చందమామ ఫిలిమ్స్‌వారి జమున చిత్రానికి వీనస్ స్టూడియోస్‌లో సెప్టెంబరు 15 ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ చిత్రానికి తాత్కాలికంగా "1972" అని పేరు పెట్టారు.

కుమారి జమున క్లాప్ కొట్టగా, శ్రీ ఎన్. టి. రామారావు స్విచ్ ఆన్ చేశారు. సి. ఇ. డి క్వార్టర్సుకు సంబంధించిన దృశ్యం ఆలోజన మాట్ చేయబడింది. నవయుగ అధినేత శ్రీ చంద్రశేఖరరావు, శ్రీ వేదాంతం రాఘవయ్యలను నిర్మాత శ్రీ డి. ఎల్. దర్శకుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం పూలమాలలకృతులు గావించారు. ఈ చిత్రానికి కథ: శ్రీ కె. వి. లోవే బండనేయనున్నారు.

ఎల్. ఆచార్య, మాటలు: ఆత్రేయ, కెమెరా: ఎం. ఏ. రహీమాన్ కె. ఎస్. ప్రసాద్ సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, నటీనటులు: ఎన్. టి. రామారావు, కాంతారావు, గుమ్మడి, రమణారెడ్డి, రాజనాల, సి. ఎస్. ఆర్, సత్యనారాయణ, ధూళిపాళ, పేకేటి, జమున, సూర్యకాంతం, రాజశ్రీ, శారద, జయంతి.

ఆలోజనే మలొక దృశ్యం, మరునాడు ఇంకొక దృశ్యం షూట్ చేశారు.

కిలర్ ఫిలిం

క్రిస్టిని కిలర్ ఫిలిం షూటింగ్‌పట్ల 9 మే డేట్ ప్రజలు దగు నిరసన తెలిపారు. ఒక రిక్షావతాన్ని వీరు ప్రదర్శనకి త్వర పడుతున్నారు.

'సర్వసాక్షి'

మహాభారతంలోని విరాటపర్వ గాథను 'సర్వసాక్షి' పేరుతో తెర కెక్కించిన గౌరవం రాజ్యం పిక్చర్సువారికి దక్కింది. ఈ చిత్రంలో (అర్జునుడు) బృహన్నలగా ఎన్. టి. రామారావు, (ద్రౌపది) సైరంధ్రిగా సావిత్రి. కీచకుడుగా ఎస్. వి. రంగారావు, ఉత్తర కుమారుడుగా రేలంగి, సుదేష్ణగా సంధ్య ఉత్తరగా అందాల నాట్యతార ఎల్. విజయలక్ష్మి నటించారు. అనేకమంది కొత్త నటులను వెండితెరకు పరిచయం చేసిన ఖ్యాతి రాజ్యం పిక్చర్స్ వారికి లభించింది. ముఖ్యంగా ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ శ్రీ దండమూడి రాజగోపాల్ (ఆంధ్ర సెర్కస్‌లెస్) భీముడుగాను, లాల బార్యనారాయణ ఛాంపియన్‌గాను, రామరాజు భీష్ముడుగాను యీ చిత్రంద్వారా వలనివిధ పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ప్రభాకరరెడ్డి కర్ణుడుగాను, ధూళిపాళ దుర్యోధనుడుగాను, శోభన్‌బాబు అభిమన్యుడుగాను, కాంతారావు కృష్ణుడుగాను మిక్కిలినేని ధర్మరాజుగాను నటించారు. వీరు గాక ఇంకా ముక్కామల, అల్లు రామలింగయ్య, బొడ్డపాటి, రామకోటి, బాలకృష్ణ, నూతన నటుడు సైల్వాన్ కాంతారావు (నెల్లూరు), వంగర, సీతారామ్, పద్మిని ప్రియదర్శిని, సూర్యకాంతం (గెస్టు ఆర్టిస్టు) మున్నగువారు నటిస్తున్నారు.

చాలాకాలం క్రిందట వెండి తెరపై నటించి తెలుగురుగులున్న శ్రీమతి కాంచన మాలను మరల ఈ చిత్రంలో గెస్టు ఆర్టిస్టుగా చూడగలుగుతారు. నిర్మాత శ్రీమతి లక్ష్మీరాజ్యం కూడా యీ చిత్రంలో నటించారు. బ్రహ్మాండమైన సెట్టింగులతో భారీ ఎత్తున మన ఇతిహాస గాథల స్థాయికి అనుగుణంగా యీ చిత్రము నిర్మించబడింది. 'దశకుశ' చిత్రమునకు కళా దర్శకత్వము వహించిన టి. వి. ఎస్. శర్మ కళాఖండాలను మరల ఈ చిత్రంలో చూడగలుగుతారు. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించిన యీ చిత్రం అక్టోబరులో విడుదల కాబోతుంది.

'గురువును మించిన శిష్యుడు'లో రాజశ్రీ.

1962 ఉత్తమ నటుడు

తేరీ గ్రాంట్

అమెరికన్ సినిమా థియేటర్ల యజమానులు 1962 ఉత్తమ నటుడుగా కేరీ గ్రాంటును ఎన్నుకున్నారు. అవార్డును పుచ్చుకున్న వరవ నటుడు తానయే.

త్యాగమూర్తులు

ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, ఎం. ఆర్. రాధ, వాసంతి నటించిన త్యాగమూర్తులుచిత్రం త్వరలో విడుదల కానున్నది. రవన అసిసెట్టి.

మూఢనమ్మకాలు

పద్మాపూరావారి 'మూఢనమ్మకాలు' చిత్రం త్వరలో గౌరవిద్వారా విడుదల కాగలదు. బి. సరోజాదేవి ఇందులో నటిస్తున్నది. నిర్మాత: ఎం. ఎస్. శ్రీరాం.

మహాకవి జేత్రయ్య

ప్రసుత్తం అమరశిల్పి జక్కన్న నిర్మిస్తున్న శ్రీ బి. ఎస్. రంగా భారీఎత్తున గొప్ప తారాగణంతో 'మహాకవి క్షేత్రయ్య' చిత్ర నిర్మాణం సంకల్పించారు.

డాక్టరు చక్రవర్తి

అన్నపూర్ణావారి 'డాక్టర్ చక్రవర్తి' ఈ నెలలో సెట్స్‌మీదికెక్కుతున్నదని వార్త. శ్రీమతి కోడూరి కౌసల్యాదేవి రచించిన 'చక్రధ్రువణం' నవల 'ఈ చిత్రానికి' మూలం.

పాట కచ్చేరి

మద్రాసు, సెప్టెంబరు 19: పుష్పగిరి శంకరాచార్యులు విడిచేసిన జగద్గురు శృంగేరి మఠము (9, వెంకటనారాయణ రోడ్డు, త్యాగరాయ నగర్) లో 22 వ తేదీసాయంత్రం 6 మొదలు 9 గంటలవరకు శ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావుగారు పాటలేం చేస్తారు.

చిత్రసమీక్ష

బిన్ బాదల్ బర్సాత్

నమ్మలేని నిజాలు కొన్ని ఉంటూ ఉండవచ్చు. అది వారివారి విశ్వాసాలను, మనస్తత్వాలనుబట్టి ఉంటుంది. ఈ రోజుల్లో దైవ సాక్షాత్కారం జరిగిందంటే నమ్మేవారు ఎందరు లేరు? అలాగే ఏ మూలనో అడవిలో కూర్చుని మంత్రాలు చదివి బాడిదచల్లరూ ఉంటె బస్తీలో బంగళాలో కూర్చున్న బుల్లి జమిందారుగారు మెస్మరైజ అయిపోయి తనను తెలియకుండానే కారు నడుపుకుంటూ అడవిలోకి వెళ్ళి మంత్రాలమారిగాడి కూతుర్ని పెళ్ళి చేసుకునేందుకు సిద్ధపడడం జరిగిందంటే ఎందుకు నమ్మకూడదు? శాపాలు, వాటిని ఉపసంహరించడాలు, వాటిని ధిక్కరించి విజయం సాధించడం వగైరా సంభవమేనని ఎందుకు విశ్వసించరాదు? వచ్చు.....వచ్చు.....

నీలంఘాట్ జమిందారు ఏనాడో ఏ జన్మలోనో ఒక అడవిలో సంచరించే మంత్రగాళ్లు—కోడువాళ్ళ ముఠాలో ఒక సర్దారు కుటుంబాన్ని దగా చేశాట్ట. అందుకని జమిందార్ల కుటుంబంపై ఆ "నాటా సర్దార్" శాపం ఇచ్చాడు. ఆ కుటుంబంలోని మగబిడ్డ లెవరయినా ఏ తరంలోనయినా సరే పెళ్ళి చేసుకుంటే ఏడాదిలోగా ఆతని భార్య ఆత్మహత్య చేసుకుంటుందని! అయినా మన కథానాయకుడు ప్రభాత్‌కుమార్ అలా బెదిరిపోయే రకంకాదు సుమీ! యాక్సిడెంటల్‌గా కథానాయకి సంధ్యను కలుసుకుని ప్రేమించి పెళ్ళి చేసుకుంటాడు. శాప ప్రభావంతో నానా అవస్థలు పడతాడు. 'ఇవాళనుంచి ఏడు రోజులలోగా రాత్రి 8 గంటలవేళ నీ చేతులతో నీ భార్యను చంపివేస్తావు' అని సర్దారు వారసుడు చెప్పగానే నిజమే ననుకుని అంత పనీ చేయబోతాడు. అయినా నిజమయిన ప్రేమకు తిరుగులేదు. ఆ దంపతులు ఏడాది పాటు ఒకరి కొకరు దూరంగా ఉంటూ, శాపాన్ని ధిక్కరిస్తారు. శాపం ఉపసంహరించుకోబడుతుంది. కోయపిల్ల తన సర్దారును చంపివేస్తుంది. ఆ సర్దారు హెచ్చరికను వినలేదు. సంధ్యను పాడవబోయి తానే పాము కాటుకు బలియవుతుంది.

కథ ఆసక్తితో నడిచింది. రాత్రివేళ పరుగులతోకాని, ఆందోళన ఘల్లు ఘల్లు శబ్దం బిన్‌సాల్‌బాద్ చిత్రాన్ని గుర్తుకు తెచ్చింది. అక్కడక్కడ ప్రేక్షకులను పాడల గొట్టివేసే సన్నివేశాలున్నాయి. ఉండవలసినచోట మంచి సస్పెన్సు ఉన్నది. విశ్వజిత్ నటన ప్రతిభావంతంగా ఉన్నది. ఆశాపరేఖ్ ఆకర్షించింది. నిమీస్వల్యాలు ఆనందించవచ్చు. ఫోటోగ్రఫీ విశిష్టత.

— డి. టి. ఎం.

'శారద'

తమిళంలో విజయవంతమయిన ఈచిత్రాన్ని తెలుగులో వీనస్‌పిక్చర్సువారు నిర్మించనున్నారు. సావిత్రి, అక్కినేని ప్రధానపాత్రలు ధరిస్తారు.

tik-20 టిక్-20 నల్లులను చంపును

గయగి డయజినన్

ఒక టాటా-సైసన్ ఉత్పత్తి

ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతగాంచిన "దేవిపిల్లు" వాడండి

"దేవి పిల్లు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధితో కూడిన, లేక అగితయినసమస్యకు దేవిపిల్లు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, క్షేమముగాను పనిచేయును.
2 పరిశుభ్రతను ఉల్లంఘించనవి ఎట్టిహాని కలిగించవు.

SEENU & CO., MADRAS-21 DEVI AGENCIES, MADRAS-21

స్టాకిస్టులు: మెసర్స్ భరణీధర్ & కంపెనీ, ముద్దనూరువారి వీధి, గాంధీనగర్, విజయవాడ-3

రేటు కంట్రాక్టుమీద వరుసగ ఆరవ సంవత్సరము

రైతులకు, పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా

శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోండి

(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)

మీరు ఖరీదు పూర్తిగానాని, 75% గాని చెల్లిస్తున్నారు. కాబట్టి మిక్కిలి శ్రేష్ఠమైన వాటినే ఎన్నుకోడానికి తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.

మీరే నిర్ణయించండి

గత అనుభవాన్నిబట్టి, స్ప్రేరు భాగాలు త్వరగాను, రూఢిగాను నస్సయిలు కావడం, సర్విస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే నస్సయి కావడం మొదలైన అంశాలు దృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకొనండి.

MARUT FASIL GATOR MARUTI Foot Sprayer ASPEE Power Sprayer ASPEE Power Duster

'మారుత్' 'ఫసిల్' 'గేటార్' 'మారుతి' 'ఆస్పీ' నాప్‌శాక్ డస్టర్ రాకింగ్ ఫుట్ పవర్ స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ అండ్ డస్టర్

గత సంవత్సరంవలెనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చి వున్నారు. మీరు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకొనండి. ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి.

తయారుచేసినవారు:

అమెరికన్ స్ప్రింగ్ అండ్ ప్రెస్సింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

ఆంధ్రలో విజయులు:

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నెం. 31, రాజమండ్రి. ఫోన్: 9.

పి. బి. నెం. 303. విజయవాడ-2. ఫోన్: 598.

Suvarna

ముఖ్య ప్రకటన

స్త్రీశపథం, విప్లవస్త్రీ, స్త్రీజీవితం, దశావతారములు

లోగడ, అనగా 31-8-1963 వరకు ఆంధ్రలో పరమేశ్వరీ ఫిలిమ్స్ (ప్ర) లిమిటెడ్, విజయవాడ వారి ద్వారా డిస్ట్రిబ్యూషన్ కాబడిన మాపై తెలుగు చిత్రాలు ది 1-9-1963 నుండి ప్రీమియర్ ఫిలిమ్స్ (ప్ర) లిమిటెడ్, విజయవాడ వారిద్వారా డిస్ట్రిబ్యూషన్ కాబడుతున్నవని తెలియపరుచుటకు ఎంతో సంతసించుచున్నాము. మా చిత్రాలను ప్రదర్శించ కుతూహలపడి కూడా కొన్ని కారణాంతరాల వల్ల తటస్థపడనందున యికపై మా డిస్ట్రిబ్యూటర్స్ అయిన ప్రీమియర్ ఫిలిమ్స్ విజయవాడ వారిని కాంటాక్టు చేయవలసిందిగా మా శ్రేయోభిలాషులు, మిత్రులు అయిన ఆంధ్రా ఎగ్జిబిటర్లను యావన్మందిని కోరుచున్నాము.

త్వరలోనే అన్ని ముఖ్యకేంద్రాలలో విప్లవస్త్రీ, స్త్రీజీవితాలు విడుదల

ఇట్లు
విశ్వేశ్వరరావు
నిర్మాత, విశ్వశాంతి పిక్చర్స్
మద్రాసు-17.

B. R. P.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor. S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad 42703.